పెండింగ్ పనులను వెంటనే చేపట్టండి



- ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

నవతెలంగాణ-అంబర్‌పేట

అంబర్‌పేట నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను వెంటనే చేపట్టాలని ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ ఇంజినీరింగ్ అధికారులకు సూచించారు. బుధవారం గోల్నాకలోని క్యాంపు కార్యాలయంలో జీహెచ్ఎంసీ ఇంజినీరింగ్ అధికారులతో ఎమ్మెల్యే ప్రత్యేకంగా సమా వేశమయ్యారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న పనులు, కొత్తగా చేపట్టాల్సిన పనులు, మధ్యంతరంగా ఆగిపోయిన పనుల విషయమై చర్చించారు. కొత్తగా బాధ్యతలు తీసుకున్న ఏఈలను అభినందించారు. ఈ కార్యక్రమంలో డీఈలు ప్రశాంతి, సంజయ్, ఏఈలు పృథ్వీ, పవన్, శ్రీకాంత్, వర్క్ ఇన్స్పెక్టర్లు నరేందర్, రవి, మనోహర్, రాము, దుర్గా తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

1

హైదరాబాద్

గురువారం | అక్టోబర్ 31, 2024 | www.navatelangana.com

విజిలెన్స్ అవేర్‌నెస్ వీక్ -2024 ముగ్గు ఆకర్షణ

నవతెలంగాణ-సుల్తాన్ బజార్



విజిలెన్స్ అవేర్‌నెస్ వీక్ -2024ను ఈనెల 28న ప్రారంభమై నవంబర్ 3 వరకు విజిలెన్స్ అవేర్‌నెస్ వీక్ కొనసాగనుంది. బుధవారం కోఠిలోని డైరెక్టర్ ఆఫ్ హెల్త్ కార్యాలయం ముందు విజిలెన్స్ వీక్ -2024 ముగ్గు డైరెక్టర్ ఆఫ్ హెల్త్ ఉద్యోగులందరినీ ఆకర్షించింది. ఉద్యోగులు ఏకకాలంలో సమగ్రత ప్రతిజ్ఞను తీసుకున్నారు. అవినీతికి వ్యతిరేకంగా అన్ని పారదర్శక, నైతిక అవినీతి రహిత భవిష్యత్తును నిర్మించడానికి అంకితభావాన్ని పునరుద్ఘాటిస్తుంది.

వ్యాసరచన పోటీలలో హైమావతి స్కూల్ విద్యార్థుల ప్రతిభ



నవతెలంగాణ-అంబర్‌పేట

అక్టోబర్ 21 పోలీస్ అమరవీరుల దినోత్సవం పురస్కరించుకొని అంబర్‌పేట సెంట్రల్ పోలీస్ లైన్స్ సీపీఎల్ వారు నిర్వహించిన సైబర్ నేరాలను అరికట్టడంలో యువత పాత్ర అన్న అంశంపై నిర్వహించిన వకృతపు వ్యాసరచన పోటీలలో హైమావతి హై స్కూల్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభను కనబరిచి బహుమతులు గెలుపొందారని పాఠశాల ప్రిన్సిపల్ నిరంజన్ తెలిపారు. ఈ పోటీలలో 9 వ తరగతికి చెందిన పూజ్యశ్రీ ప్రథమ బహుమతి, అలీన హర్షి ద్వితీయ బహుమతి, వకృత పోటీలలో 9వ తరగతికి చెందిన మాహిసంఘం ప్రథమ బహుమతిని సాధించినట్లు ఆయన తెలిపారు. విజేతలకు కమాండెంట్ మీర్జా అలీబేగ్ బహుమతులు అందించేశారు. ఈ సందర్భంగా స్కూల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో చైర్మెన్ ఆవుల నిరంజన్, ప్రిన్సిపాల్ హైమావతి విద్యార్థులను అభినందించారు.

'దీపావళి' అందరి ఇండ్లలో కొత్త వెలుగులు నింపాలి

- బీజేపీ రాష్ట్ర సీనియర్ నాయకుడు బీరవెల్లి పవన్‌కుమార్ రెడ్డి

నవతెలంగాణ-అంబర్‌పేట



దీపావళి పర్వదినం తెలుగు ప్రజల ఇండ్లలో కొత్త వెలుగులు నింపాలని బీజేపీ రాష్ట్ర సీనియర్ నాయకుడు బీరవెల్లి పవన్ కుమార్‌రెడ్డి ఆకాంక్షించారు. పాడి పంటలతో విరాజిల్లుతో ప్రజలంతా సుఖవంతమైన జీవనం గడపాలని ఆయన కోరారు. బుధవారం బర్కత్‌పూరలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ దీపావళి అంటే వెలుగుల పండగ అని ప్రతి ఇండ్లు దీపాల వెలుగులతో విరాజిల్లాలని ఆయన ఆకాంక్షించారు. అన్ని వర్గాల ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. భారతీయ సంస్కృతి సాంప్రదాయాలలో ఆధ్యాత్మికతకు విశిష్టమైన స్థానం ఉందని దానిని కాపాడుకోవాలని ఆయన కోరారు.

వృద్ధురాలు అదృశ్యం



నవతెలంగాణ-ధూల్‌పేట్

ఓ వృద్ధురాలు అదృశ్యమైన సంఘటన మంగళ్‌హాట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మంగళ్ హాట్ అరాంఘర్ కాలనీ ప్రాంతానికి చెందిన ఇందురాణి భాయ్(65) ఇంట్లోనే ఉంటుంది. ఉదయం ఇంట్లో నుండి బయటకు వెళ్లిన ఆమె ఎంతకీ తిరిగి రాకపోవడంతో కుటుంబీకులు స్థానికంగా, బంధు మిత్రులతో వాకాబు చేశారు. ఫలితం లేకపోవడంతో స్థానిక పోలీసులకు పిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఆచూకీ తెలిసిన వారు పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

పేకాటాడుతున్న ఏడుగురు అరెస్ట్

- రూ. 48,200 నగదు, 2 ప్యాకెట్ల ప్లేయింగ్ కార్డ్‌ల స్వాధీనం



నవతెలంగాణ-ధూల్‌పేట్

గుట్టు చప్పుడు కాకుండా మూడు కార్డుల పేకాట ఆడుతున్న స్థావరం పై దాడిచేసి ఏడుగురిని మంగళ్ హాట్ పోలీసులు అరెస్ట్ చేశారు. వారి వద్ద నుండి రూ. 48,200ల నగదు, 2 ప్యాకెట్ల ప్లేయింగ్ కార్డ్‌ల స్వాధీనం చేసుకున్నారు. ఇన్‌స్పెక్టర్ మహేష్ తెలిపిన వివరాల ప్రకారం.. మంగళ్ హాట్, ధూల్ పేట్ ప్రాంతానికి చెందిన గైక్వాడ్ మహేందర్(28), పి.నర్సింగ్(29), బి.హరీష్ కుమార్(24), హెచ్.పవన్(23), ఎ.ఆకాష్(26), జె.పవన్(30), అజయ్ సింగ (30)లు గుట్టు చప్పుడు కాకుండా మంగళ్‌హాట్ రహీంపురలో మూడు కార్డుల పేకాట ఆడుతున్నారు. విశ్వసనీయ సమాచారం అందుకున్న మంగళ్‌హాట్ పోలీసులు ఆ స్థావరంపై దాడులు నిర్వహించి ఏడుగురిని అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేశారు. వారి వద్ద నుండి నగదు, కార్డులను స్వాధీనం చేసుకున్నారు. వారి పై గేమింగ్ యాక్ట్‌లో కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

నూతన కచ్చా నాలా పైప్‌లైన్ పనులు త్వరగా పూర్తి చేయాలి

- గాంధీనగర్ కార్పొరేటర్ పావని వినయ్ కుమార్



నవతెలంగాణ-ముషీరాబాద్

ముషీరాబాద్ నియోజకవర్గం గాంధీనగర్ డివిజన్ ఆర్‌టీసీ క్రాస్ రోడ్స్ శ్రీ లక్ష్మీ గణపతి దేవాలయంలో నుండి ఎస్ఆర్‌టీ ప్రధాన దారిపై మొదలై నూతన కచ్చానాల పైప్ లైన్ పనులు నత్తనడకన సాగుతున్నాయని పనులు త్వరగా పూర్తి చేయాలని గాంధీనగర్ కార్పొరేటర్ పావని వినయ్ కుమార్ అధికారుల ఆదేశించారు. స్థానికుల ఫిర్యాదు మేరకు బుధవారం బుధవారం జీహెచ్ఎంసీ ఇంజినీరింగ్, వాటర్ వర్క్స్ అధికారులతో కలిసి పనులు జరుగుతున్న ప్రాంతాలలో పర్యటించారు. అనంతరం మాట్లాడుతూ పైప్‌లైన్ నిర్మాణం పనుల్లో ఏర్పడ్డ అంతరాయానికి కారణాలను పరిశీలించారు. పలు చోట్ల పైప్ లైన్ ఏర్పాటులో భాగంగా స్థానికుల ఇళ్లకు మంచి నీటి సరఫరా లో నిలిచిపోయిందన్నారు. యథావిధిగా సరఫరా కొనసాగేలా పనులు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయ్ కుమార్, జీహెచ్ఎంసీ డిప్యూటీ ఇంజనీర్ గీత, ఏఈ, అబ్దుల్ సలామ్,వాటర్ వర్క్స్ డిప్యూటీ జనరల్ మేనేజర్ కార్తీక్ రెడ్డి మేనేజర్ కృష్ణ మోహన్, వర్క్ ఇన్‌స్పెక్టర్ మహేష్, మల్లేష్ వారి సిబ్బంది, నేతలు శ్రీకాంత్, పి.నర్సింగ్‌రావు, సత్తి రెడ్డి, శంకర్, సంజీవ్ రెడ్డి, సాయి కుమార్, జ్ఞానేశ్వర్, ఆనంద్ రావు తదితరులు పాల్గొన్నారు.

ధరల మంట

- మార్కెట్‌లో అమాంతం పెరిగిన ధరలు
- సతమతం అవుతున్న జనం
- కూరగాయల ధరల్లో నెలరోజుల్లో భారీ పెరుగుదల
- పేద, మధ్య తరగతి వర్గాలపై భారం

> "మార్కెట్‌లో కూరగాయల ధరలు మండిపోతున్నాయి. ధరలు సైతం సామాన్యులకు చుక్కలు చూపిస్తున్నాయి. రూ.500 వెచ్చిస్తే కానీ ఇంటికి సరిపడా కూరగాయలు రావడం లేదంటే అతిశయోక్తి లేదు. ఆకుకూరలు, కాయగూరలు ఏవి ముట్టుకున్నా రూ.100వరకు కిలో చొప్పున పలుకుతున్నాయి."



నవతెలంగాణ-అంబర్‌పేట

వేసవిలో మాదిరి చలికాలంలోనూ విపణిలో కూరగాయల ధరలు భగ్గుమంటున్నాయి. వినియోగదారులకు చుక్కలు చూపిస్తున్నాయి. నాణ్యమైన కూరగాయలు దొరకని పరిస్థితి నెలకొంది. గడిచిన నెలరోజుల వ్యవధిలో ధరలను పరిశీలిస్తే అసాధారణ పెరుగుదల కనిపిస్తోంది. ప్రధానంగా అక్టోబర్ 10 తర్వాత మొదలైన ధరలు రోజు రోజుకూ పెరగడం తప్ప తగ్గడం లేదు. అన్ని కూరగాయలు, ఆకుకూరల పరిస్థితి ఇదే విధంగా ఉంది. నగరాన్ని అనుకొని ఉన్న జిల్లాల్లో ఇటీవల కురిసిన వర్షాలకు పంటలు దెబ్బతినడం, చీడపీడలు ఎక్కువ కావడంతో నాణ్యతలేని సరకునే నగర మార్కెట్‌లో విక్రయిస్తున్నారు. ధరలు తగ్గాల్సిన ఈ రోజుల్లో వాటి ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. దీంతో జనాలు ఇబ్బందులు పడుతున్నారు. ప్రస్తుత రోజుల్లో పచ్చిమిర్చి ధర కిలో రూ.15 నుంచి రూ.20 వరకు మాత్రమే ఉండాలి. అలాంటిది కిలో రూ.40 నుంచి రూ.50 వరకు పెరిగి మంటపెడుతోంది. టమోట ఇదే సీజన్‌లో రూ.10కు రెండు, మూడు కిలోలు వచ్చేవి. ఇప్పుడు రూ.40 నుంచి రూ.50 లేనిదే కిలో కూడా రావటం లేదు. గతంలో కొత్తిమీర పెద్దకట్ట రూ.10కి వస్తుండగా ఇప్పుడు పది రూపాయలకు పదిఆకులు వచ్చేలా ఇస్తున్నారు. ఇలా వంకాయ, కాకరకాయ, బీరకాయ, దొండకాయ ఇలా ప్రతి కూరగాయ కొండెపై ఎక్కి కూర్చోవటంతో వినియోగదారు డికి గుండె దడ పుడుతోంది. పెరిగిన ధరలతో రూ.15-20 లేనిదే పావుకిలో కూరగాయలు రానంటున్నాయి. మార్కెట్‌లో ఎక్కువశాతం కూరగాయలు పావుకిలోకు రూ.20 నుంచి రూ.30 వరకు పలుకుతు న్నాయి. ప్రధానంగా ప్రతి కూరలో వాడే టమోట కిలో కొం దామంటే ధైర్యం రావటం లేదు. కూరలో ఒక టమోట వేసే లా ధరలు ఉం డటంతో పావుకిలోతో సర్దుకుపో తున్నారు. ఇక చిక్కుడు కాయ, బీరకాయల వంక చూసేట్లే లేదు. ఆకుకూరల ధరలు అమాంతం పెరగడంతో సామాన్యులు వీటిని కొనే సాహసం చేయటం లేదు.

అధిక ధరలు ఎందుకంటే..?

మార్కెట్‌లో కొద్ది రోజులుగా కూరగాయల ధరలు పెరగడానికి గత నెలలో తీవ్రంగా కురిసిన వర్షాలే ముఖ్య కారణం. పలుచోట్ల సాగులో ఉన్న కూరగాయల పంటలు వర్షాల కారణంగా దెబ్బతిన్నాయని, ఈ ప్రభావంతో చాలా చోట్ల నుంచి డిమాండ్ మేరకు కూరగాయలు మార్కెట్‌లోకి రావడం లేదని వ్యాపారులు చెబుతున్నారు. దీంతో గడిచిన నెల రోజుల్లో కూరగాయల ధరలు రెట్టింపయ్యాయి.

ధరల పెరుగుదల
టమోట రూ.30-రూ.50
దొండకాయ రూ.30-రూ.40
పచ్చిమిర్చి రూ.40-రూ.50
బెండకాయ రూ.30-రూ.50
వంకాయ రూ.30-రూ.60
గోబిపువ్వు రూ.50-రూ.80
కాకరకాయ రూ.30-రూ.50
చిక్కుడు రూ.60-రూ.80
క్యారెట్ రూ.50-రూ.80

అంతా నాసిరకమే..

నగరంలోని పలు మార్కెట్‌లో కొన్ని రోజులుగా విక్రయిస్తున్న కూరగాయల్ని పరిశీలిస్తే వాటి నాణ్యత తీరు స్పష్టమవుతోంది. ప్రధానంగా టమోటా, ఉల్లిగడ్డ కొనుగోలు చేయాలా? వద్దా? అన్నట్లుగా ఉంటున్నాయి. ఏ మార్కెట్ లో చూసినా నాసిరకం టమోట, గోళీలాంటి ఉల్లిగడ్డ దర్శనమిస్తున్నాయి. ఈ రెండు నిత్యం వంటింట్లో ఉపయోగించే రకాలే కావడం గమనార్హం.

ధరలను నియంత్రించాలి



నిత్యావసర, కూరగాయల ధరలపై ప్రభుత్వం దృష్టి సారించి వెంటనే తగ్గించే విధంగా ప్రభుత్వం కృషి చేయాలని కోరారు.

-గృహిణి కల్పన గోల్నాక

ధరలు నియంత్రించడంలో ప్రభుత్వాలు విఫలం

సీపీఐ(ఎం) నగర కార్యదర్శి వర్గ సభ్యులు మహేందర్



నిత్యాసర సరుకులు, కూరగాయలు ధరలు నియం త్రించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమైయ్యాని, రైతులకు మద్దతు ధర కల్పించడంలో విఫలమైంద న్నారు. దళారుల వల్ల నిత్యావసర కూరగాయల ధరలు అధికంగా పెరుగుతున్నాయని వెంటనే ప్రభుత్వాలు అరికట్టాలని సూచించారు.

సమగ్ర కుటుంబ సర్వే...

సర్కిల్ వారీగా ఎన్యుమరేటర్‌లకు ప్రత్యేక శిక్షణ



నవతెలంగాణ-సిటీబ్యూరో

సమగ్ర కుటుంబ సర్వేను నిర్వహించేందుకు సర్కిల్స్ వారీగా ఎన్యుమరేటర్‌లకు ప్రత్యేక శిక్షణ తరగతులు ఏర్పాటు చేశారు. నవంబర్ నెలలో జరిగే సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కార్యక్రమాన్ని సకాలంలో పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్ణయించింది. కమిషనర్ ఆదేశాల మేరకు బుధవారం సర్కిల్ వారీగా ఎనుమరేటర్లకు సర్వే ప్రొఫార్మాను ఎలాంటి మార్గదర్శకాలతో పూరించాలో మాస్టర్ ట్రైనర్లు వివరించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్లు, జోనల్ కమిషనర్లు పర్యవేక్షణ చేసి, శిక్షణను సమర్ధవంతంగా నిర్వహించారు. కుటుంబాల సర్వేలో సామాజిక, ఆర్థిక, విద్య, రాజకీయ, కుల సమాచారాన్ని సక్రమంగా సేకరించడానికి వీరు మార్గనిర్దేశం అందించారు.

జీహెచ్ఎంసీ అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా పయనించాలి

- మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి
- జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో దీపావళి ప్రత్యేక పూజలు



నవతెలంగాణ-సిటీబ్యూరో

మహాలక్ష్మి కపాకటాక్షాలతో జీహెచ్ఎంసీ అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా పయనించాలని జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అన్నారు. దీపావళిని పురస్కరించుకుని బుధవారం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలోని ఆర్థిక విభాగం ట్రెజరీలో నిర్వహించిన ప్రత్యేక పూజలో మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి పాల్గొని అత్యంత భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్, డిప్యూటీ మేయర్ నగర ప్రజలతోపాటు అధికారులు, ఉద్యోగులకు, కార్మికులకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. లక్ష్మీదేవి ఆశీస్సులు అందరిపై ఉండాలని వారు ఆకాంక్షించారు. నగర ప్రజలు సురక్షితంగా, పర్యావరణ హితంగా దీపావళి పండుగ జరుపు కోవాలని కోరారు. పూజా కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్లు శివకుమార్ నాయుడు, గీత రాధిక, నళిని పద్మావతి, యాదగిరిరావు, పంకజ, సత్యనారాయణ, అకౌంట్ ఎగ్జామినర్ వెంకటేశ్వర్ రెడ్డి, ఫైనాన్స్ అడ్వైజర్ శరత్ చంద్ర, అసిస్టెంట్ అకౌంట్ ఎగ్జామినర్ పర్వతాలు, శ్వేత చౌదరి, అడిషనల్ ఎస్పి శ్రీనివాస్, ఏసీపీ సుదర్శన్, చీఫ్ ఎంటమాలజీ డాక్టర్ రాంబాబు, ఓఎస్‌డిలు విజయ్ కృష్ణ, అనురాధ, ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

అన్ని వర్గాలకు సమాన వాటా దక్కాలి



- బ్లూ ఇండియా పార్టీ అధ్యక్షులు బొంగు ప్రసాద్ గౌడ్

నవతెలంగాణ-ముషీరాబాద్

అట్టడుగు వర్గాలకు ప్రాతినిధ్యం ఎంతో అవసరమని బీసీ, ఎస్‌సి, ఎస్‌టీ, మైనార్టీ వర్గాలకు అన్ని రంగాలలో సమాన వాటా దక్కాలని బ్లూ ఇండియా పార్టీ అధ్యక్షులు బొంగు ప్రసాద్ గౌడ్ అన్నారు. బుధవారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో బ్లూ ఇండియా పార్టీ రాష్ట్ర కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి అధ్యక్షులు బొంగు ప్రసాద్ గౌడ్ హాజరై మాట్లాడుతూ సమతా రాజ్య స్థాపన లక్ష్యంగా బ్లూ ఇండియా పార్టీ స్థాపించబడింది. బీసీ, ఎస్‌సి, ఎస్‌టీ, మైనారిటీల జనాభా దామాష ప్రకారం అధికారంలోనూ అన్ని రంగాలలో ప్రాతినిధ్యం కల్పిస్తుందని తెలిపారు. భారత రాజ్యాంగం ప్రతి ఒక్కరికీ సమానమైన విద్య వైద్యం, న్యాయం వంటి సేవలను అందించే బాధ్యత కలిగి ఉందని కానీ ప్రజా ప్రతినిధులు నిధులను కాంటాక్ట్ రూపంలో కమీషన్లు దండుకోవడానికి కేటాయిస్తున్నాయని బడ్జెట్‌ను అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల నుండి దారి మళ్లించడం పట్ల ప్రజలు అవసరమైన సేవలు పొందలేకపోతున్నారని తెలిపారు. నెట్టి వేయబడ్డ వర్గాల ప్రయోజనాల కోసం బ్లూ ఇండియా పార్టీ కృషి చేస్తుందన్నారు. ఓటు అనేది శక్తివంతమైన ఆయుధం దీని ఖరీదు లేదా ప్రలోభాలకు అమ్ముకోవడం వల్ల ప్రజల భవిష్యత్తు దెబ్బతింటుందని తమ విలువైన ఓటును సమర్ధవంతమైన నాయకునికి ఎన్నుకోవడానికి ఉపయోగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కమ్మెట భూపాల్, ఉపాధ్యక్షులు అమ్మినొద్దీన్, జాతీయ సమన్వయకర్తలు నగేష్, భూషణ్, సెంథిల్, అధికార ప్రతినిధి మధు భూంపల్లి, రాష్ట్ర కార్యదర్శులు, బానోతు లింగన్న, కొక్కీస శ్రీలత గౌడ్ యువజన నాయకులు రావణ్, విద్యార్థి నాయకులు అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ విజ్ఞప్తితో పేదలపై భారం తప్పింది



- ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్

నవతెలంగాణ-ముషీరాబాద్

ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ బోర్డుకు బీఆర్ఎస్ ఇచ్చిన విజ్ఞప్తి మేరకు కరెంటు బిల్లు పెంచే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవడంతో పేదల పైన భారం తగ్గిందని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ హర్షం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పార్టీ అధిష్టానం పిలుపు మేరకు గాంధీనగర్ డివిజన్‌లోని ఆంధ్ర కేఫ్ చౌరస్తాలో విజయోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా బాణాసంచా కాల్చి సీట్లు పంచిపెట్టారు. అనంతరం ఎమ్మెల్యే ముఠా గోపాల్ మాట్లాడుతూ కరెంటు చార్జీలు పెంచడం వల్ల పేదల పైన భారం పడుతుందని భావించిన పార్టీ అధినేతలు కేసీఆర్, కేటీఆర్‌లు ముందస్తుగా ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిటీ బోర్డుకు విన్నవించడం జరిగిందని తెలిపారు. ఈ నిర్ణయం వల్ల పేదలపై పెను భారం తగ్గిందని ఇది బీఆర్ఎస్ విజయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకులు ముఠా జై సింహా, ముషీరాబాద్ నియోజకవర్గ డివిజన్ ప్రెసిడెంట్లు రాకేష్ కుమార్, శ్రీధర్‌రెడ్డి, వల్లాల శ్యామ్ యాదవ్, శ్రీనివాస్‌రెడ్డి, శంకర్ ముదిరాజ్, కార్యదర్శులు శ్రీకాంత్, ఆకుల అరుణ్ కుమార్, సాయి కృష్ణ, ముఠా నరేష్, మీడియా ఇంచార్జ్ ముచ్చకుర్తి ప్రభాకర్, ఎర్రం శ్రీనివాస్ గుప్తా, ఆకుల శ్రీనివాస్, పున్న సత్య నారాయణ, కేశపురం అరుణ్, జాంగిర్, శ్రీధర్ చారి, ఎయిర్టెల్ రాజు, పాశం రవి, వంశీ, రవిశంకర్ గుప్తా, అబ్బు బాయ్, ఆనంద్, విట్టల్, తదితరులు పాల్గొన్నారు.

'భూదాన్ భూములు పేదలకు పంచాలి'

- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఈ.టి.నరసింహా



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

భారత కమ్యూనిస్ట్ పార్టీ భూ పోరాటాలకు జడిసి నాటి జాగీర్దార్లు, జమీందార్లు, పటేళ్లు, పట్వారీలు ప్రభుత్వానికి దానం చేసిన భూదాన్ భూములు పేదలకు పంచాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఈ.టి. నరసింహా బుధవారం ఒక ప్రకటనలో రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రంలో లక్షన్నర ఎకరాలకు పైగా భూదాన్ భూములు రికార్డుల్లో నమోదై ఉన్నాయని తెలిపారు. నాటి టీడీపీ, కాంగ్రెస్ ప్రభుత్వంలో అప్పటి భూదాన్ యజ్ఞ బోర్డు చైర్మెన్ వందల ఎకరాల భూదాన్ భూములను అన్యాకాం తం చేశారని ఆరోపించారు. గత టీఆర్ఎస్ ప్రభుత్వం అది కారం చేపట్టిన వెంటనే భూదాన్ బోర్డును రద్దు చేసిందని గుర్తు చేశారు. భూదాన్ బోర్డు రద్దు చేసి సీసీఎల్ఏలో ప్రత్యేక విభాగం ఏర్పాటు చేసి ఆ భూములను ధరణిలో నిషేధిత జాబితాలో పొందుపరిచిందన్నారు. అంత వరకు బాగానే ఉన్నా అదే బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే వందల ఎకరాల భూదాన భూములు కబ్జాకు గురయ్యాయని వాపోయా రు. ఒక్క రంగారెడ్డి జిల్లాలనే దాదాపు 780 ఎకరాలకు పైగా భూదాన్ భూములు అన్యాక్రాంతం అయ్యాయని తెలిపారు. రంగారెడ్డి జిల్లా నాగారంలోనే 170 ఎకరాల భూదాన్ భూములను అప్పటి జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్ ఇతరులకు బదలాయించినట్లు ఆరోపణలు ఉన్నాయన్నారు. ఈడీ అధికారులు అమోయ్‌కుమార్‌ను విచారణ చేయడమే నిదర్శనమ న్నారు. ప్రభుత్వం భూదాన్ భూములను కబ్జాదారుల చెర నుండి విడిపించి వాటి వివరాలను బహి ర్గతం చేయాలన్నారు. వ్యవసాయ యోగ్యమైన భూదాన్ భూములను బడుగు, బలహీన వర్గాల పేదలకు మూడు ఎకరాల చొప్పున పంచాలని కోరారు. పట్టణ ప్రాంతాలలో ఉన్న భూదాన్ భూములను పేద, మధ్య తరగతి ప్రజలకు 150 గజాల చొప్పున కేటాయించి అందులో ఇండ్లు నిర్మించుకునేందుకు రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందజేయాలన్నారు. లేని పక్షంలో భారత కమ్యూనిస్ట్ పార్టీ (సీపీఐ) ఆధ్వర్యంలో భూదాన్ భూములు పేదలకు పంచే వరకు పేదల పక్షాన పోరాడుతుందని ఆయన హెచ్చరించారు.

'ప్రత్యేక డెడికేటెడ్ కమిషన్'ను నియమించాలి

- జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, మాజీ ఎంపీ ఆర్. కృష్ణయ్య



నవతెలంగాణ-ముషీరాబాద్

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్‌ల శాతం నిర్ణయించడానికి 'ప్రత్యేక డెడికేటెడ్ కమిషన్' ను నియమించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, మాజీ ఎంపీ ఆర్. కృష్ణయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం విద్యానగర్ బీసీ భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆర్. కృష్ణయ్య మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ వర్గాలకు కల్పించాల్సిన రిజర్వేషన్ల శాతాన్ని నిర్ణయించడానికి వీలుగా సుప్రీం కోర్టు రాజ్యాంగ ధర్మాసనం డాక్టర్. కృష్ణమూర్తి కేసులో త్రిసభ్య ధర్మాసనం వికాస్ కిషన్‌రావు గవాలి కేసులో వెలువరించిన ఆదేశాలను పాటించి రాష్ట్రంలో కూడా ప్రత్యేక డెడికేటెడ్ కమిషన్‌ను నియమించాలని తెలంగాణ హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించిదని ఆయన తెలిపారు. బుధవారం ఉదయం హైకోర్టు 11వ కోర్టులో జరిగిన వాదనల అనంతరం జస్టిస్ ఎస్. నంద ఏకసభ్య ధర్మాసనం ప్రభుత్వాన్ని ఆదేశించిందన్నారు. ఇందుకు సంబంధించి జస్టిస్ ఎస్. నంద ధర్మాసనం ముందు సీనియర్ న్యాయవాది, మాజీ అడ్వకేట్ జనరల్ బీఎస్ ప్రసాద్ పిటీషనర్ పక్షాన వాదనలు వినిపించారన్నారు. అనంతరం జస్టిస్ ఎస్. నంద ఏకసభ్య ధర్మాసనం తాను ప్రజా ప్రయోజన వ్యాజ్యంలో లేవనెత్తిన అంశాలను సమర్పించిందని ఆయన వెల్లడించారు. ఇటీవల తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర బీసీ కమిషన్‌కు స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీ రిజర్వేషన్ల శాతం నిర్ణయించేందుకు గాను ప్రత్యేకంగా బాధ్యతలను అప్పగించిందన్నారు. బీసీ కమిషనే 'డెడికేటెడ్ కమిషన్' గా గుర్తింపునిచ్చిందని గుర్తు చేశారు. హైకోర్టు ఏకసభ్య ధర్మాసనం రాష్ట్ర ప్రభుత్వాన్ని 'డెడికేటెడ్ కమిషన్ ను నియమించాలని ఆదేశించడం పట్ల ఆయన హర్షం వక్తం చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా హైకోర్టు తీర్పును గౌరవించి వెంటనే నిపుణులతో కూడిన 'డెడికేటెడ్ కమిషన్' ను నియమించాలని ఆయన కోరారు. ప్రత్యేక డెడికేటెడ్ కమిషన్ నివేదికతోనే స్థానిక సంస్థలు జరపాలని ఆయన డిమాండ్ చేశారు. బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో బీసీ సంఘం నాయకులు నీల వెంకటేష్, గొరిగె మల్లేష్ యాదవ్, నందగోపాల్, సుధాకర్, వేముల రామకృష్ణ, అనంతయ్య, రాఘవేందర్, ఉదయ్ నేత, రవి, మోడి రాందేవ్ , బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

దంతాల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలి

నవతెలంగాణ-సుల్తాన్ బజార్

దంతాల పట్ల ప్రజలు జాగ్రత్తలు పాటించాలని కింగ్ కోఠి జిల్లా ఆస్పత్రి డెంటల్ సర్జన్ డాక్టర్ సుజాత అన్నారు. బుధవారం ఆస్పత్రిలో ఆమె మాట్లాడుతూ.. దంత సమస్యలతో ఇబ్బందులు పడే రోగులు పలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. చలికాలంలో ఎక్కువగా పంటి నొప్పి , చిగుళ్ల నొప్పి అనేవి కూడా ఎక్కువగా బాధిస్తూ ఉంటాయన్నారు. దంతాల నొప్పి చిగుళ్ల నొప్పి సమస్యలకు వీలైనంత వరకు వంటింటి చిట్కాలే ఉపశమనాన్ని ఇస్తాయని తెలిపారు. ఒకవేళ మరీ భరించలేనంత నొప్పి కలిగితే తప్పకుండా డాక్టర్‌ని సంప్రదించాలని సూచించారు. సాధారణంగా పంటి నొప్పి అనేది ఏదైనా చల్లటి పదార్థం తిన్న లేక ఏదైనా తీపి పదార్థం తిన్న తరువాత పంటి నొప్పి అనేది ఎక్కువగా వేధిస్తుంటుందన్నారు.

నవతెలంగాణ
2
సికింద్రాబాద్ - సనత్‌నగర్ - జూబ్లీహిల్స్
గురువారం | అక్టోబర్ 31, 2024 | www.navatelangana.com

ఓయూ 24వ రిజిస్ట్రార్‌గా ప్రో. జి.నరేష్ రెడ్డి



నవతెలంగాణ-ఓయూ

ఓయూ 24వ రిజిస్ట్రార్‌గా ఓయూ కామర్స్ కళాశాల వాణిజ్య శాఖ ప్రో. జి. నరేష్ రెడ్డిని నియమిస్తు వీసీ ప్రొ.కుమార్ బుధవారం నియామక పత్రం అందజేశారు. ప్రో.నరేష్ రెడ్డి బుధవారం సాయంత్రం తన కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఓయూ వీసీకి ఆయన కతజ్ఞతలు చెప్పారు. ఔట అధ్యక్షుడు ప్రో.మనోహర్ ఆధ్వర్యంలో నరేష్ రెడ్డి నిసత్కరించారు. పలువురు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. నరేష్ రెడ్డి ఇప్పటి వరకు టీఎస్ సెట్ సమన్వయకర్తగా పనిచేశారు. అలాగే ఆయన ఓయూ కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్మెంట్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్‌గా పని చేసి ప్రస్తుతానికి సెట్ సభ్య కార్యదర్శిగా పని చేస్తున్నారు. 2024లో రాష్ట్ర ప్రభుత్వం నుంచి రాష్ట్ర ఉత్తమ టీచర్ అవార్డ్ స్వీకరించారు.

68వ షటిల్ బ్యాడ్మింటన్‌లో సత్తా చాటిన భాగ్యరధి విద్యార్థి

నవతెలంగాణ - కుత్బుల్లాపూర్

విద్యార్థి దశ నుంచి చదువుతోపాటు క్రీడలలో రాణించి మంచి భవిష్యత్తుకు పునాదులు వేసుకోవాలని భాగీరధి కళాశాల ప్రిన్సిపల్ ఎస్ వెంకట్ రెడ్డి అన్నారు. ఇండోర్ స్టేడియంలో జిల్లాల స్థాయిలో జరిగిన షటిల్ బ్యాడ్మింటన్ పోటీల్లో భాగ్యరధి ఎం.పీ.సీ విద్యార్థి టీ .లక్ష్మి శ్వేతన్ రాష్ట్రస్థాయి పోటీకి అర్హత సాధించాడు. ఈ పోటీల్లో సత్తా చాటి రాష్ట్రస్థాయికి అర్హత సాధించిన విద్యార్థిని కళాశాల ప్రిన్సిపల్ ఎస్.వెంకట్ రెడ్డి బుధవారం అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ...విద్యార్థులకు చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలను చదువుతోపాటు క్రీడలలో ప్రోత్సహించాలని సూచించారు. క్రీడలలో పాల్గొంటే శరీరక , మానసిక ఆరోగ్యం ధృఢంగా ఉంటుందన్నారు. రోజువారి జీవితంలో క్రీడలు భాగం కావాలని సూచించారు.అలాగే తమ కళాశాల నుంచి నేషనల్ ప్లేయర్ ఈషా అనే విద్యార్థి అలాగే ప్రస్తుతం లక్ష్మీ శ్వేత శ్వేతన్ అనే ఇరువురు విద్యార్థులు బ్యాడ్మింటన్ లో రాణిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు సి.హెచ్ గోవిందరెడ్డి, కే.రామకృష్ణ ,జి.రమేష్ బాబు , జై శంకర్ గౌడ్, అధ్యాపక బృందం పాల్గొన్నారు.



పేదల వైద్య సాయానికి సిద్ధం

- ఎమ్మెల్యే పద్మారావుగౌడ్

నవతెలంగాణ-ఓయూ

సికింద్రాబాద్ నియోజకవర్గానికి చెందిన పుష్పలత (సితాఫలమండీ), రాజేశ్వరి (వారాసిగుడా), మహమ్మద్ అన్సారి (బౌద్ధనగర్)లు అనారోగ్యం బారిన పడి వైద్య సాయానికి సితాఫలమండీలోని ఎమ్మెల్యే తీగుల్ల పద్మారావు గౌడ్ క్యాంపు కార్యాలయాన్ని ఆశ్రయించారు. వెంటనే ఎమ్మెల్యే చొరవ తీసుకొని వారికి వైద్య ఖర్చుల నిమిత్తం రూ.ఐదు లక్షల మేర విలువజేసే ఎల్.ఓ.సీ. పత్రాలను ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి సమకూర్చి బుధవారం తన కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. పేద ప్రజల వైద్యానికి అధిక ప్రాధాన్యతను కల్పిస్తామని తెలిపారు. సితాఫలమండీ లోని తమ కార్యాలయం ప్రజలకు అన్ని వేళలా అందుబాటులో ఉంటుందని, సికింద్రాబాద్ నియోజకవర్గంలో పేదలకు తాము అండగా నిలుస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు పాల్గొన్నారు.



అసంఘటిత రియల్ ఎస్టేట్ కార్మికులను ఆదుకోవాలి

- రాష్ట్ర రియల్ ఎస్టేట్ ఫోరం

నవతెలంగాణ-బంజారా హిల్స్

అసంఘటిత రియల్ ఎస్టేట్ కార్మికులను వారి కుటుంబ దీనస్థితిని గమనించి ప్రభుత్వం చిత్తశుద్ధితో నిస్వార్ధంగా వారిని ఆదుకోవాలని రాష్ట్ర రియలేటర్స్ ఫోరం అధ్యక్షులు భవనం శ్రీనివాస్ రెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కొందరు చేసే తప్పిదాన్ని అందరికీ ఆపాదించవద్దని కోరారు. బుధవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రధాన కార్యదర్శి అబుల్ అరుణ్ కుమార్‌తో కలిసి ఆయన మాట్లాడారు. రియల్ ఎస్టేట్ కార్మికులను అటు ఇంటి యజమానులు, సొంతింటి కొనుగోలు చేసే వారు మోసం చేయడం వల్ల ఆర్థికపరమైన చిక్కులతో ఇబ్బంది పడుతున్నట్టు తెలిపారు. దీన్ని అరికట్టేందుకే తాము ఈ ఫోరం ఏర్పాటు చేసినట్టు చెప్పారు. వివిధ వత్తుల్లో ఉన్న వారికి వారు చేసే పనికి ముందుగానే కనీస రుసుము వసూలు చేస్తూ ప్రభుత్వానికి పన్నులు చెల్లించడం జరుగుతుందని, సీఎం రేవంత్ రెడ్డి తమ విజ్ఞప్తిని స్వీకరించాలని కోరారు. తమ ఐక్యతను ప్రభుత్వానికి తెలియజేయడానికి గురువారం(నేడు) బంజారా హిల్స్ సత్య సాయి నిగమంలో సమావేశం నిర్వహిస్తున్నట్టు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ సెక్రటరీ ఆనంద్ బరాడి, ఎగిక్యూటివ్ మెంబర్ జయంత్ రెడ్డి, మెంబర్‌షిప్ కమిటీ చైర్మెన్ శ్రీకాంత్ రాయినేని, వెంకటరమణయ్య తదితరులు పాల్గొన్నారు.



యూటర్న్ తీసుకునేటప్పుడు జాగ్రత్త వహించాలి

- నార్త్ జోన్ ట్రాఫిక్ ఏసీపీ శంకర్ రాజ్

నవతెలంగాణ-కంటోన్మెంట్

ఆర్టీసీ డ్రైవర్లు బస్సు యూటర్న్ తీసుకునే సమయంలో జాగ్రత్త వహించాలని నార్త్ జోన్ ట్రాఫిక్ ఏసీపీ శంకర్ రాజ్ సూచించారు. బుధవారం కంటోన్మెంట్ డిపోలో ఆర్టీసీ డ్రైవర్లకు సేఫ్టీ డ్రైవింగ్, ట్రాఫిక్ రూల్స్ గురించి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ.. యూటర్న్ తీసుకునే సమయంలో డ్రైవర్లు సురక్షితంగా వాహనాన్ని నడిపించాలని సూచించారు. జనసంద్రత గల ప్రదేశాలలో జాగ్రత్తగా డ్రైవింగ్ చేయాలని చెప్పారు. ప్రయాణికులు బస్సు ఎక్కేటప్పుడు, దిగేటప్పుడు చాలా జాగ్రత్తగా చూసి అందరూ ఎక్కిన తర్వాతనే బస్సు నడపాలన్నారు. కంటోన్మెంట్ టికెట్ డిపోల ఆర్టీసీ అధికారులు పాల్గొన్నారు.

తౌటోని కుంట చెరువు పునరుద్ధరణకు చర్యలు

- చెరువు పరిసరాల్లను పరిశీలించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్

నవతెలంగాణ-సిటీబ్యూరో

నానక్‌రామ్‌గూడ చౌరస్తా ఖాజాగూడలోని తౌటోని కుంటను హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ సందర్శించారు. తౌటోని కుంట చెరువు పునరుద్ధరణకు తీసుకోవాల్సిన చర్యలపై రెవెన్యూ, ఇరిగేషన్, జీహెచ్ ఎంసీ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఇందులో భాగంగా బుధవారం చెరువుకు సమీపంలోని పరిసర ప్రాంతాల నుంచి చెరువుకు నీరు చేరే మార్గాల పరిశీంచారు. ఖాళీస్థలంలో వర్షపు నీరు నిలవడంతో ఆ దగ్గరలోని 'మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీ'తోపాటు అపార్టుమెంట్ల సెల్లార్‌లలోకి నీరు వచ్చి చేరుతోందని స్థానికులు కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. యూనివర్సిటీ ఖాళీ స్థలంలో నిలుస్తున్న వరద నీరు నేరుగా తౌటోని కుంటకు చేరితే ఇబ్బంది ఉండవని, ఆవిధంగా చర్యలు తీసుకోవాలని స్థానికులు కమిషనర్ రంగనాథ్‌ను కోరారు. క్షేత్రస్థాయిలో పరిశీలించిన కమిషనర్, తౌటోని కుంట నిండితే ఆ నీరు నేరుగా భగీరధమ్మ చెరువుకు చేరేలా కాలువను ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. నివాసాల మధ్య ఉన్న చెరువుల పునరుద్ధరణపై హైడ్రా దష్టి పెట్టిందని, ముందుగా వాటి ఎఫ్‌టీఎల్ నిర్ధారించేందుకు చర్యలు తీసుకుంటున్నామని కమిషనర్‌న స్పష్టం చేశారు.



ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- అనుమానితులు కనిపిస్తే పోలీసులకు సమాచారం అందించండి
- బోయిన్‌పల్లి ఇన్‌స్పెక్టర్ నారాయణ రెడ్డి

నవతెలంగాణ-కంటోన్మెంట్

ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అనుమానితులు ఎవరైనా కనిపిస్తే పోలీసులకు సమాచారం అందించాలని బోయిన్‌పల్లి ఇన్‌స్పెక్టర్ నారాయణ రెడ్డి తెలిపారు. ఓల్డ్ బోయిన్‌పల్లిలోని దిల్షుక్ నగర్ బస్తీ బోయినపల్లి పోలీస్ స్టేషన్‌కు సుమారు 3 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. గత కొంత కాలంగా కొందరు గుర్తు తెలియని వ్యక్తులు, సంబంధం లేని వ్యక్తుల ఈ ప్రాంతంలోకి వస్తున్నారని, ఈ ప్రాంతంలో స్థిరపడాలని చూస్తున్నారని స్థానికులు అనుమానంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో స్థానికులను అప్రమత్తం చేయడానికి బోయిన్‌పల్లి ఇన్‌స్పెక్టర్ రెండు రోజులుగా ప్రత్యక్ష సమావేశాలు నిర్వహిస్తూ స్థానికులకు పలు సూచనలు సలహాలను అందిస్తూ స్థానికులను అప్రమత్తం చేస్తున్నారు. మంగళవారం రాత్రి నిర్వహించిన సమావేశం లో ఇన్‌స్పెక్టర్ మాట్లాడుతూ.. ఎవరైనా అనుమానితులు కనిపిస్తే గస్తీ పోలీసులకు సమాచారం అందించి అప్రమత్తంగా ఉండాలన్నారు. కొత్తవారు అనుమానితులుగా కనిపిస్తే ముందుగా వారి గుర్తింపు కార్డును అడిగి వివరాలు తీసుకోవాలన్నారు. ఈ ప్రాంతం లోకి ఇండ్లు అద్దె కోసం వస్తే వారి పూర్తి వివరాలు సేకరించడంతో పటు ఆధార్ కార్డును పరిశీలించాలన్నారు.



అవసరమైతే పోలీసులను సంప్రదించిన తరువాత అద్దెకు ఇవ్వాలని సూచించారు. కొత్తవారు వారు చెప్పే తప్పుడు మాటలు, వదంతులు నమ్మకూడదన్నారు. కొత్తవారి కదిలికలు గుర్తించాలని, గుర్తింపు కార్డులు లేకుండా ఎవరినీ నమ్మకూడదని హెచ్చరించారు. ఈ ప్రాంత ప్రజలు అప్రమత్తంగా, కలిసికట్టుగా ఉండాలని, మతవిద్వేషాలను రెచ్చగొట్టేవారిని ప్రోత్సహించవద్దన్నారు. అలంటి వారి వివరాలు పోలీసులకు అందించాలని అన్నారు. కార్యక్రమంలో వివిధ వర్గల ప్రజలు, ఆయా వర్గాల మాత పెద్దలు, స్థానికులు, పీస్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గున్నారు.

నగర ప్రజలకు దీపావళి పండగ శుభాకాంక్షలు:

జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబర్తి

నవతెలంగాణ-సిటీబ్యూరో

దీపావళి పండుగ సందర్భంగా జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబర్తి హైదరాబాద్ నగర ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. దీపావళి పండుగ దీపాల వెలుగులు మాత్రమే కాదని, సౌభ్రాతత్వానికి, సమానత్వానికి ప్రతీక అన్నారు. ఈ పండగ ప్రతి ఇంట్లో ఆనందం, ఆరోగ్యం, సంతోషం నింపాలని ఆయన కోరారు. చీకట్లను పారద్రోలి ఒక్కో మార్పు సాధించుకుంటూ అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. నగర ప్రజలు పండుగ వేడుకను పర్యావరణ హితంగా జరుపుకోవాలని, పటాకులు కాల్చడంలో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అందరూ తమ కుటుంబ సభ్యులతో ఆనందంగా, సురక్షితంగా దీపావళి పండుగ జరుపుకోవాలన్నారు. నగరాన్ని స్వచ్ఛంగా, ఆరోగ్యకరంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని కమిషనర్ విజ్ఞప్తి చేశారు.



నేతకాని కులస్తులను డీ గ్రూప్ లో చేర్చాలి

- నేతకాని మహార్ కుల సంఘాల జేఏసీ చైర్మెన్ ప్రొ. జాడి ముసలయ్య

నవతెలంగాణ-ఓయూ

రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ కులాల రిజర్వేషన్ వర్గీకరణను చేసే దిశగా ప్రయత్నాలు మొదలుపెట్టిన సందర్భంగా ఏకసభ్య కమిషన్ రిటైర్డ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ షమీం అత్తర్‌కు ఇటీవల సుప్రీంకోర్టు తీర్పును అనుసరిస్తూ హైదరాబాద్ కేంద్రంలోని ఎస్సీ కులాల అభివద్ధి శాఖ వారి కార్యాలయంలో బుధవారం టీఎస్ఎంపీఎస్ పక్షాన 8 పేజీలతో కూడిన సమగ్ర నివేదికను సాయిని ప్రసాద్ నేత సమర్పించారు. ఓయూ ఆర్ట్స్ కళాశాల ఎదుట ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రొ.జాడి. ముసలయ్య, మాట్లాడుతూ ఎస్సీ కులాలలో వెనుకబడిన నేతకాని సామాజిక వర్గాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఒక నిర్దిష్టమైన కులగణన చేసి 'మేమెంతో మాకంత' ప్రకారం రిజర్వేషన్ కేటాయించే దిశగా తమ జనాభా దామాషా ప్రకారం తమను ప్రత్యేకంగా గుర్తించి కేటగిరి డీ లో చేర్చి 5 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా నేతకాని జాతి పెద్దలు ముడిమడుగుల శంకర్, బండారి కనకయ్య ఆధ్వర్యంలో జేఏసీగా రూపొందించిన నివేదికను సమర్పించారు.ఈ కార్యక్రమంలో నేతకాని కులసంఘం రాష్ట్ర అధ్యక్షులు ఏస్కూరి రాజమల్లు, విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు సాయిని ప్రసాద్ నేత, కుల సంఘాల నాయకులు జవ్వాజి తిరుపతి యూత్ నాయకులు రత్నం ప్రదీప్, విద్యార్థి నాయకులు గోమాస రాజబాపు, రామాటెంకి కార్తీక్, సాయికుమార్, దుర్గం వినోద్ , పాల్గొన్నారు.

విశ్వ బ్రాహ్మణ వద్దు విశ్వకర్మగానే గుర్తించండి

- తెలంగాణ విశ్వకర్మ మను మాయ సంఘం

నవతెలంగాణ-బంజారాహిల్స్

విశ్వ బ్రాహ్మణ వద్దు విశ్వ కర్మ గానే గుర్తించాలని ప్రభుత్వాన్ని తెలంగాణ విశ్వకర్మ మను మయ సంఘం అధ్యక్షుడు సుంకోజి కష్ణమా చారి విజ్ఞప్తి చేశారు. బుధవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గౌరవ అధ్యక్షులు కుందారం గణేష్ చారి, అతిథిగా హాజరైన ఉద్యోగ సంఘాల నాయకులు గంధం రాములుతో కలసి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కష్ణమా, శ్రీరాములు చారిలు మాట్లాడారు. దేశ వ్యాప్తంగా "విశ్వ కర్మ"లుగా పిలుస్తూ తెలుగు రాష్ట్రాలలో మాత్రమే "విశ్వ బ్రాహ్మణ" పదాన్ని వాడుతున్నారని, తమను విశ్వ కర్మ గా గుర్తించాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరారు. యావత్ తెలంగాణ రాష్ట్ర విశ్వ కర్మలు తమ కులాన్ని పొందుపరిచే ప్రభుత్వ దవీకరణ పత్రాలలో తప్పకుండా కమ్మరి, వడ్రంగి, కంచారి, శిల్పి, స్వర్ణ కరులుగానే గుర్తించి తమకూ పావలా వడ్డీకి రూ. 5 వేల కోట్ల రుణం మంజూరు చేస్తే 10 సంవత్సరాలలో రూ. 10 వేల కోట్ల ఆదాయం, పలువురికి ఉపాధి అవకాశాలను కల్పిస్తాం అన్నారు. అసెంబ్లీ సమావేశాల్లో తమకు న్యాయం చేయని పక్షంలో అసెంబ్లీని ముట్టడించడానికి వెనకడబోమని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి మోడొజు శంకరా, ఎర్రవెల్లి బాలా, సుంకోజు రమేష్, గంధాల శ్రీనివాస చార్యులు పాల్గొన్నారు.



నగర ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు:

- డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి

నవతెలంగాణ-ఓయూ



నగర ప్రజలకు డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఈ పండుగ ప్రజల మధ్య ఐక్యత, సాంస్కతిక వారసత్వాన్ని పెంపొందించేందుకు దోహదపడుతుందని అభిప్రాయపడ్డారు. దీపావళి పండుగ నేపథ్యంలో డిప్యూటీ మేయర్ దంపతులు మోతే శ్రీలత శోభన్ రెడ్డి, టీటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు మోతే శోభన్ రెడ్డిలు బుధవారం చార్మినార్‌లోని భాగ్యలక్ష్మి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, రాష్ట్ర ప్రజలకు ఆయురారోగ్యాలు, శాంతి, శ్రేయస్సు కలగాలని ప్రార్థించారు. నగర అభివద్ధికి సంబంధించి ప్రస్తుత ప్రభుత్వం చేపడుతున్న కషి గురించి ప్రజలను అవగాహన కలిగించాలని, సమాజ సేవలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

ఎం.ఎన్ రాయ్ పుట్టినరోజు వేడుకలు



నవతెలంగాణ-ఓయూ

పీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి, రాష్ట్ర విద్యార్థి, నిరుద్యోగ జేఏసీ రాష్ట్ర చైర్మెన్ కోటూరి మానవతారాయ్ పుట్టినరోజు సందర్బంగా ఓయూ ఆర్ట్స్ కాలేజ్ ఎదుట బుధవారం రాష్ట్ర విద్యార్థి,నిరుద్యోగ జేఏసీ ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. జేఏసీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ మేడారపు సుధాకర్, యూత్ కాంగ్రెస్ నాయకులు మాల్యాల కార్తీక్ రెడ్డి, జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పట్ల నాగరాజు, ఓయూ జేఏసీ నాయకులు ప్రతాప్ రెడ్డి, స్టేట్ స్పోర్ట్స్ ఫెడరేషన్ అధ్యక్షులు రాజేష్, నిరుద్యోగ జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుర్గం వినోద్, గ్రేటర్ హైదరాబాద్ నిరుద్యోగ జేఏసీ కన్వీనర్ హేమంత్ చౌదరి, ఓయూ నాయకులు మల్లికార్జున్, శివ, అశోక్, మురళి, నవీన్, సాయిరాం, అరుణ్ పాల్గొన్నారు.

కానిస్టేబుళ్లను వెంటనే వీధుల్లోకి తీసుకోవాలి

- టీడీఎస్ఎఫ్ విజయ్ నాయక్ డిమాండ్

నవతెలంగాణ-ఓయూ



ప్రభుత్వ విధుల నుంచి డిస్మిస్ చేసిన పదిమంది ప్రత్యేక పోలీసులు, సస్పెండ్ చేసిన 37 మంది టీజీఎస్పీ కానిస్టేబుళ్లను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని తెలంగాణ డెమొక్రటిక్ స్టూడెంట్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు విజయ్ నాయక్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని డిమాండ్ చేశారు. బుధవారం ఆయన మాట్లాడుతూ.. పోలీసులు వారి సమస్యలను వెల్లడించేందుకే రోడ్డు ఎక్కుతున్నారని తెలిపారు. పాత పద్ధతులను వదిలేసి కొత్త పద్ధతులను రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చి వాళ్ళందరికీ న్యాయం చేయాలని కోరారు. లేని యెడల తక్షణమే స్థానిక సంస్థ ఎన్నికల్లో ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు.

ఓయూలో ముగిసిన జాతీయ సెమినార్



నవతెలంగాణ-ఓయూ

భారతీయ విజ్ఞాన వ్యవస్థ మూలాలు-వాటి పునరుద్ధరణపై ఉస్మానియా విశ్వవిద్యాలయం వేదికగా మూడు రోజుల పాటు జరిగిన జాతీయ సదస్సు బుధవారం ఘనంగా ముగిసింది. ఆధునికతరం మేధో సంపత్తి హక్కుల తరంలో భారతీయ విజ్ఞాన మూలాలను గుర్తించడం, వాటి పునరుజ్జీవం కేంద్రంగా ఈ మూడు రోజుల పాటు దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన మేధా వులు, విద్యావేత్తలు తమ అభిప్రాయాలు పంచుకున్నారు. ఓయూ విద్యా కళాశాల, ఓయూ ఈఎంఆర్సీ, పీజీఆర్ఆర్‌సీడీఈ, భారత సాంస్కతిక మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న ఇందిరా గాంధీ నేషనల్ సెంటర్ ఫర్ ది ఆర్ట్ విభాగం భారతీయ విద్యా ప్రయోజన సమిష్టి భాగస్వామ్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. అఖిల భారతీయ రాష్ట్రీయ సైశిక్ష మహాసంఘ్- ఏబీఆర్ఎస్ఎం, విద్యా భారతి ఊంచా శిక్షా సంస్థాన్-వీబీయూఎస్ఎస్ సహకారం అందించాయి. ఈ సందర్భంగా ఆధునిక సమకాలీన మేధోసంపత్తిలో ఇండియన్ నాలెడ్జ్ సిస్టమ్-ఐకేఎస్ ఆవశ్యకతపై దేశం నలుమూలల నుంచి పలువురు పరిశోధకులు, విద్యావేత్తలు, సాంస్కతిక వేత్తలు ఒకచోట చేరి తమ అభిప్రాయాలు పంచుకున్నారు.

భారత సామాజిక శాస్త్ర పరిశోధనా మండలి - దక్షిణ ప్రాంతీయ కేంద్రం -ఐసీఎస్ఎస్ఆర్-ఎస్ఆర్సీ, తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలి- టీజీసీహెచ్ఈ సమర్పించిన ఈ సమావేశం భారతీయ విజ్ఞాన వ్యవస్థ ఘనమైన వారసత్వం, దాని మూలల గురించి చర్చించడానికి చక్కని వేదికగా ఉపయోగపడిందని పలువురు వక్తలు అభిప్రాయ పడ్డారు. ముఖ్యఅతిథిగా మౌలానా అజాన్ నేషనల్ ఉర్దూ విశ్వవిద్యాలయం వీసీ ప్రొ. సయ్యద్ అయినుల్ హస్ పాల్గొన్నారు. మన అద్భుతమైన విజ్ఞాన సంపదను మరింతగా వెలుగులోకి తీసుకుని రావాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు. ఈ ముగింపు వేడుకకు అధ్యక్షత వహించిన ఓయూ పీజీఆఆసీడీఈ డైరెక్టర్ ప్రొ. జీబీ రెడ్డి మాట్లాడుతూ.. ప్రాచీన భారత మేధోసంపద కేంద్రంగా మేధోచర్చకు విశ్వవిద్యాలయం ఎల్లప్పుడూ అంకితభావంతో పనిచేస్తుందన్నారు. భారతీయ న్యాయవ్యవస్థ కూడా ప్రాచీన మేధోవిజ్ఞానం నుంచి ఎలా స్ఫూర్తి పొందిందో కూడా ఆయన వివరించారు. ముగింపు ఉపన్యాసం ఇచ్చిన ఓయూ సంస్కత అకాడమీ డైరెక్టర్ మధుసుదన్ పెన్నా భారతీయ విజ్ఞాన వ్యవస్థ లోని శాస్త్రీయ, తాత్విక చింతనల గురించి చర్చించారు. అవి భారతీయ ఆధునిక విద్యావ్యవస్థను ఎలా తీర్చిదిద్దాయో కూడా వివరించారు.

తెలంగాణ ఉన్నత విద్యా మండలి కార్యదర్శి ప్రొ. శ్రీరామ్ వెంకటేశ్ మాట్లాడుతూ.. ప్రాచీన భారతీయ విజ్ఞానికి ఆధునిక పాఠ్యాంశాల్లో కూడా చోటు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఓయూ యూజీజీ వ్యవహా రాలు, అభివద్ధి విభాగం డీన్ ప్రొ. జీ మల్లేశం మాట్లాడుతూ.. ఆధునిక పాఠ్యాంశాల్లో ప్రాచీన మేధకు సంబంధించిన అంశాలను పరిచయం చేస్తే విద్యాపరి శోధనల్లో ఎన్నో కొత్త పరిణామాల ను చూడొచ్చన్నారు. ఓయూ ఎడ్యుకేషన్ కళాశాల డీన్ ప్రొ. రాజేష్ కుమార్ కూడా ఇదే విష యాలపై తన అభిప్రా యాలు పంచుకున్నారు. ఈ సమావేశానికి సమన్వయకర్తలుగా ప్రొ రవీంద్రనాథ్, కే. మూర్తి వ్యవహించారు. మూడు రోజుల సదస్సుపై ప్రొ. టీ మణాళిని సమగ్ర నివేదికను రూపొందించారు. భారతదేశం విశ్వగురు స్థానాన్ని చేరుకోవడానికి ఇలాంటి ప్రయత్నాలు నిరంతరాయంగా సాగాలన్నారు.



అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలి

- జూబ్లీహిల్స్ కార్పొరేటర్ వెల్దండ వెంకటేష్

నవతెలంగాణ-బంజారా హిల్స్

జూబ్లీహిల్స్ డివిజన్ పరిధిలోని ఫిలింనగర్‌లో వివిధ రకాల అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలని ఖైరతాబాద్ జోనల్ కమిషనర్ అనురాగ్ జయంతిని జూబ్లీహిల్స్ కార్పొరేటర్ వెల్దండ వెంకటేష్ కోరారు. బుధవారం కమిషనర్‌ను కార్పొరేటర్ మర్యాదపూర్వకంగా కలిసి డివిజన్ పరిధిలో ఉన్న సమస్యలపై వినతి పత్రం అందజేశారు.అనంతరం చర్చలు జరిపిన ఆయన కమిషనర్‌తో డివిజన్ పరిధిలోని పద్మాలయ అంబేద్కర్ నగర్, రోడ్డు నెంబర్ 9 అంబేద్కర్ నగర్, సాయిబాబా టెంపుల్ రోడ్డు, ఫిల్మ్ నగర్ పోలీస్ స్టేషన్ వద్ద నూతన సీసీ రోడ్డులు వెయ్యాలని కోరారు. అంతేకాకుండా ప్రారంభ దశలో ఆగిన ఇతర రోడ్లను సైతం పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు. సానుకూలంగా స్పందించిన కమిషనర్ త్వరలోనే పనులను ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు.

ఉప్పల్ ఎమ్మెల్యేకు కురుమ సంఘం నేతల సన్మానం



నవతెలంగాణ ఉప్పల్

ఉప్పల్‌లో నూతనంగా ఎన్నికైన కురుమ సంఘం సభ్యులు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని గొంగడి, రుమాలు, శాలువాతో సత్కరించారు. బుధవారం కురుమ సంఘం రాష్ట్ర నాయకులు గొరిగే మల్లేష్, రేవు కృష్ణయ్య, అధ్యక్షులు చిందం వెంకటేష్ ఆధ్వర్యంలో కురుమ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బీరప్ప ఆలయంలో కల్యాణ మండపం ఏర్పాటు చెయాలని ఎమ్మెల్యేను కోరారు. దీనికి సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే కల్యాణమండపం ఏర్పాటుకు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహక అధ్యక్షులు బర్ల కృష్ణ కురుమ, ఉపాధ్యక్షులు కొంద్ర హనుమంతు కురుమ, ప్రధాన కార్యదర్శి ఎర్ర శ్రీనివాస్ కురుమ, కర్రె శ్రీనివాస్ పాల్గొన్నారు.

కార్తీకమాసంలో ఆలయాల దర్శనానికి ఆర్టీసీ అద్దె బస్సులు



నవతెలంగాణ-బోడుప్పల్

కార్తీకమాసంలో భక్తులు ఆలయాలను దర్శించుకునేందుకు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ చెంగిచెర్ల డిపో నుండి అతి తక్కువ ధరకు ఆర్టీసీ బస్సులను అద్దెకు ఇవ్వనున్నట్టు డిపో మేనేజర్ కే. కవిత తెలిపారు. బుధవారం చెంగిచెర్ల డిపోలో ఆమె మాట్లాడుతూ.. కార్తీక మాసం సందర్భంగా ఆలయాలను దర్శించుకోవడంతో పాటు వివాహాది శుభకార్యాలు అధికంగా ఉన్నందున ఆర్టీసీ చెంగిచెర్ల డిపో నుండి సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్ ప్రెస్ బస్సులు అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ బస్సులు డిపాజిట్ లేకుండా 10శాతం రాయితీతో అద్దెకు ఇవ్వనున్నట్లు చెప్పారు. చెంగిచెర్ల నుండి ఉప్పల్ చౌరస్తా, చీరాల లక్ష్మీనరసింహస్వామి ఆలయం, కీసరగుట్ట, రత్నాలయం, బద్రీనాథ్ ఆలయం, వర్గల్ సరస్వతి ఆలయం, కొమురవెల్లి మల్లన్న ఆలయం, కొండపోచమ్మ ఆలయం వెళ్లి తిరిగి డిపోకు చేరుకుంటుందని చెప్పారు. అందులో పెద్దలకు రూ. 500, పిల్లలకు రూ. 300 ఉంటుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగపరచుకోవాలని కోరారు.

సదర్ సమ్మేళనానికి రావాలని ఈటలకు ఆహ్వానం



నవతెలంగాణ-ఉప్పల్

రామంతాపూర్‌లో ప్రతి ఏడాది నిర్వహించే సదర్ సమ్మేళనానికి రావాలని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్‌కు యాదవ సంఘం నాయకులు వల్లభ జగన్ యాదవ్, వల్లపు శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా వల్లభ జగన్ యాదవ్ మాట్లాడుతూ.. యాదవుల సంస్కృతికి ప్రతీకగా సదర్ సమ్మేళనం నిర్వహిస్తామని తెలిపారు.

ఏఎస్‌రావు దేశానికే వన్నె తెచ్చిన శాస్త్రవేత్త




- విజ్ఞాన దర్శిని వ్యవస్థాపకులు టి.రమేష్
- డాక్టర్ ఏఎస్‌రావు బయోపిక్ సినిమా ప్రదర్శన

నవతెలంగాణ-నేరేడ్‌మెట్

డాక్టర్ ఏఎస్‌రావు దేశానికి వన్నెతెచ్చిన గొప్ప శాస్త్రవేత్త అని, అతని జీవితం మనందరికీ ఆదర్శప్రాయమని విజ్ఞాన దర్శిని వ్యవస్థాపకులు టి.రమేష్ అన్నారు. డాక్టర్ ఏఎస్‌రావు విజ్ఞాన వేదిక, విజ్ఞాన దర్శిని, తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో ఏఎస్‌రావు విజ్ఞానోత్సవాలను సెప్టెంబర్ 20 నుండి అక్టోబర్ 31 వరకు నిర్వహించే కార్యక్రమంలో భాగంగా బుధవారం మల్కాజిగిరి సర్కిల్ మౌలాలి డివిజన్ ఆర్టీసీ కాలనీలోని నిస్సి స్కూల్‌లో డాక్టర్ ఏఎస్ రావు విజ్ఞాన వేదిక అధ్యక్షులు గొడుగు యాదగిరిరావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఏఎస్‌రావు మహామనిషి బయోపిక్ చిత్ర ప్రదర్శన కార్యక్రమాన్ని నిస్సి స్కూల్ కరస్పాండెంట్ పుష్ప రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా టి.రమేష్ మాట్లాడుతూ.. ఆయన బాల్యంలో కడు పేదరికం అనుభవించి తినటానికి సరైన తిండి లేకుండా బతికారని చెప్పారు. చదువుని ప్రేమించి అమెరికాలో స్టాంపర్డ్ యూనివర్సిటలో విద్యాభ్యాసం పూర్తి చేశారని తెలిపారు. తిరిగి భారతదేశానికి వచ్చి దేశ స్వావలంబన కొరకు కృషి చేశారని అన్నారు. అటు మానవతావాదం ఇటు సైంటిఫిక్ టెంపర్ కలిగి వుండి విజ్ఞానమే ఊపిరిగా జీవించారని తెలిపారు. విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం అలవర్చుకోవటానికి కొన్ని టిప్స్‌ను చేసి చూపించి, విద్యార్థుల్లో మోటివేషన్ తీసుకురావడానికి ఆచరణాత్మక కార్యక్రమాలతో ఆకట్టుకున్నారని తెలిపారు. బుధవారం హెమీజే బాబాను జయంతి కావడంతో ఆయనను స్మరించుకున్నారు. అనంతరం నిస్సి స్కూల్ కరస్పాండ్ పుష్పరాజు మాట్లాడుతూ ఏఎస్ రావు ఈసీఐఎల్ నిర్మాణం చేయడంతో నేడు ఈ చుట్టుపక్కల ప్రాంతమంతా అభివృద్ధి చెందిందన్నారు. పుష్ప రాజు వందన సమర్పణ చేశారు. కార్యక్రమంలో స్కూల్ టీచర్స్, సిబ్బంది, ఉన్నారు.

చెకుముకి సైన్స్ సంబరాల గోడపత్రిక ఆవిష్కరణ



నవతెలంగాణ-కాప్రా

జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించే చెకుముకి సైన్స్ సంబరాల -2024 గోడపత్రికను సీసీఎంబీ పూర్వ డైరెక్టర్ మోహన్ రావు, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిలు డాక్టర్ ఎస్ రావు నగర్‌లోని హెూమి జే బాబా ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ఓ కార్యక్రమంలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చెకుముకి సైన్స్ సంబరాలు విద్యార్థుల్లో ఆత్మస్థైర్యాన్ని పెంచుతాయన్నారు. ప్రతి విషయాన్ని తెలుసుకోవాలనే జిజ్ఞాసను పెంచుతాయని తెలిపారు. ఇప్పటివరకు ఇలాంటి సైన్స్ సంబరాలలో పాల్గొన్న అనేక మంది విద్యార్థులు అనేక ఉన్నత స్థాయి పదవుల్లో ఉన్నారని చెప్పారు. జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం. శ్రీనివాస్ మాట్లాడుతూ.. జనవిజ్ఞాన వేదిక ఒక సైన్స్ ప్రచార సంస్థ అని తెలిపారు. ప్రపంచం అభివృద్ధికి మూలం శాస్త్ర సాంకేతిక రంగాల్లో వచ్చిన నూతన ఆవిష్కరణలే అన్నారు. నేడు ప్రపంచాన్ని ఆర్థికంగా శాసిస్తున్న అనేక దేశాలన్నీ శాస్త్ర సాంకేతిక ఆవిష్కరణలతో ముందుకెళ్తున్నాయన్నారు. విద్యార్థుల్లో ఇప్పటి నుంచే శాస్త్రీయ భావజాలాన్ని, సైన్స్ పట్ల ఆసక్తిని పెంచి సైన్స్‌నే తమ వృత్తిగా ఎంచుకొని దేశంలో కొత్త ఆవిష్కరణలకు నాంది పలకాలన్నారు. ఈ సందర్భంగా జనవిజ్ఞాన వేదిక జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు సిహెచ్ ప్రభాకర్, జిల్లా కోశాధికారి జెన్ని మాట్లాడుతూ.. బాల-బాలికల విద్యా విజ్ఞానం, వికాసం కోసం నవంబర్ 7న పాఠశాల స్థాయి, నవంబర్ 21న మండల స్థాయి, నవంబర్ 28న జిల్లా స్థాయిల్లో సైన్స్ టెస్ట్ (సంబురాలు) నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు రాష్ట్ర స్థాయి పోటీలు డిసెంబర్ 14,15,16 తేదీల్లో ఆదిలాబాద్ జిల్లాలో నిర్వహించనున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక నాయకులు అండాలి, దుర్గాచారి, మున్నయ్య, మురళీమోహన్, సోమయాచారి పాల్గొన్నారు.

మల్లాపూర్‌లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన



నవతెలంగాణ-కాప్రా

మల్లాపూర్ డివిజన్ పరిధిలోని మర్రిగూడలో రూ.20లక్షల శ్మశాన వాటికలో బర్నింగ్ ఫ్లాట్ ఫార్మ్, స్నానపు గదులు, బాత్ రూమ్‌ల నిర్మాణానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి బుధవారం శంకుస్థాపన చేశారు. ఓల్డ్ మల్లాపూర్‌లోని పిట్టల బస్తీలో రూ.5.4 లక్షలతో సీసీ రోడ్డు పనులకు కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ డీఈ రూప, ఏఈ శ్రవంతి, వర్క్ ఇన్‌స్పెక్టర్, స్థానిక నాయకులు, కాలనీ వాసులు సంజీవరెడ్డి, కుంటి కృష్ణ, చిగుళ్ల శ్రీనివాస్, రవి, వాసుగౌడ్, అంజిరెడ్డి, దయాకర్ రెడ్డి, రఘు, రాఘవరెడ్డి, నాగరాజు, ఉస్మాన్, ఐలయ్య, నర్సింగ్, శేఖర్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.



వైరల్ ఫీవర్‌తో బాధపడుతూ నాచారంలోని శ్రీసత్య ల్యాబో స్కోపిక్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న సీనియర్ జర్నలిస్ట్ శ్రీనివాస్‌ను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి బుధవారం పరామర్శించారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు సాయి జెన్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు. నవతెలంగాణ,కాప్రా

జనవరి నుంచి 'రేషన్' సన్నబియ్యం

- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి
- 2024-25 'ధాన్యం సేకరణ'పై సమావేశం



నవతెలంగాణ-సిటీబ్యూరో

రాష్ట్రంలో మొదటిసారిగా రేషన్ కార్డుదారులకు 2025 జనవరి నుంచి సన్నబియ్యం పంపిణీ చేయడానికి నిర్ణయం తీసుకున్నట్టు మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ (పౌరసరఫరాలు) విజయేందర్‌రెడ్డి తెలిపారు. బుధవారం అదనపు కలెక్టర్ అధ్యక్షతన పౌరసరఫరాల జిల్లా మేనేజర్ సుగుణాబాయి, వ్యవసాయ విస్తరణ అధికారి చంద్రకళ, జిల్లా కో-పరేటివ్ అధికారి వెంకటరెడ్డి, సొసైటీ చైర్మెన్లు, ధాన్యం సేకరణ కేంద్రాల ఇన్‌చార్జిలు, రైస్ మిల్లుల యజమానులతో జిల్లాలో వానాకాలం, 2024-25 కాలం 'ధాన్యం సేకరణ'పై సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్ణయం మేరకు రైతుల నుంచి క్వింటాలుకు రూ.500 అదనపు బోనస్‌తో సన్న ధాన్యంను, ధాన్యం కొనుగోలు కేంద్రాలు సేకరించుటకు అనుమతి ఇచ్చినట్టు తెలిపారు. ఈ నేపథ్యంలో ఏఈఓలు ముందస్తుగా ధాన్యంను తడి, తాలు, దుమ్ము లేకుండా తూర్పారబట్టి, ఆరబెట్టి కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చేలా రైతులను చైతన్య పర్చాలని ఆదేశించారు. వరికోత సమయంలో వరి నూర్పిడి యంత్రాల వారితో మాట్లాడి క్రమ పద్ధతిలో ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి వచ్చేలా చూసుకోవాలన్నారు. ఆ తదుపరి ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే ధాన్యంను ఎట్టి పరిస్థితుల్లో జిల్లాలో కొనుగోలు కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సన్న వడ్లు కొనుగోలు సమయంలో ఒకే కేంద్రంలో సన్న వడ్లకు, దొడ్డు వడ్లకు ప్రత్యేక విభాగాలు ముందస్తుగా ఏర్పాటు చేసుకోవాలన్నారు. సన్నవడ్లకు గన్ని బాగులపై 'ఎస్' అనే అక్షరంతో పాటు జిల్లా, సెంటరు కోడ్ ఉండేలా చూసుకోవాలని తెలిపారు. సన్నవడ్లు లేదును/దొడ్డువడ్ల చోడులను వేర్వేరుగా రైస్ మిల్లులకు పంపాలనీ, ఈ మేరకు రిజిస్టర్లను ప్రత్యేకంగా ఏర్పాటు చేసుకోవాలని ఆయా కొనుగోలు కేంద్రాల ఇన్‌చార్జిలను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల వద్ద ప్రభుత్వ నియమాల ప్రకారం అన్నీ రకాల ఏర్పాట్లు ఉండేలా చూసుకోవాలన్నారు. రైస్ మిల్లుల యజమానులను సన్నవడ్ల దిగుమతుల సమయంలో తగు జాగ్రతలు పాటించి, వాటిని ప్రత్యేకంగా లాట్లు వేసి సెపరేటు రిజిస్ట్రు పెట్టాలని తెలిపారు. రైస్ మిల్లులవద్ద వడ్డు దింపుకునే సమయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని తెలిపారు. రైతు తమ ధాన్యం అమ్మిన 48 గంటల్లో నేరుగా వారి ఖాతాలో డబ్బులు జమ చేస్తారని తెలిపారు. సంబధిత అధికారులందరూ సమిష్టిగా పనిచేసి జిల్లాకు, ప్రభుత్వానికి, ధాన్యం కొనుగోలు విషయంలో మంచి పేరు తీసుకురావాలని కోరారు.

ఇంటింటి సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి





నాగారం మున్సిపల్ కమిషనర్ ఎస్. భాస్కర్ రెడ్డి

నవతెలంగాణ-కీసర

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని నాగారం మున్సిపల్ కమిషనర్ ఎస్. భాస్కర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం నాగారం పురపాలక సంఘం పరిధిలోని స్టార్ ఫంక్షన్ హాల్‌లో తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ కుల సర్వే (సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే) గురించి 'ఎన్యుమరేటర్లతో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సర్వేలో భాగంగా కుటుంబ సభ్యులను నుండి తీసుకునే వివరాల జాగ్రత్తగా రాసుకుని ఇంటింటికీ సర్వే చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ కే.చంద్రశేఖర్, డిప్యూటీ ఇంజనీర్ సుదర్శన రఘు ఎన్యుమరేటర్లు పాల్గొన్నారు.

అల్వాల్‌లో

సమగ్ర ఇంటింటి సర్వేపై ఆల్వాల్ సర్కిల్ కార్యాలయంలో అల్వాల్ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి ఎన్యుమరేటర్లకు బుధవారం పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ సర్వే రాష్ట్రంలోని షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగలు, బలహీన వర్గాల సంక్షేమానికి ఎంతో దోహదపడుతుందన్నారు. ఈ సర్వే ద్వారా సేకరించిన సమాచారాన్ని బట్టి, వారి సామాజిక, ఆర్థిక, విద్య ఉపాధి అవకాశాలను మెరుగుపరచడానికి తగిన ప్రణాళికలు రూపొందించబడతాయన్నారు. ఈ సర్వే ప్రక్రియ 60 రోజుల్లో పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఆయన తెలిపారు. ఎన్యుమరేటర్లు ప్రతి ఇంటికీ వెళ్లి వారి వివరాలను సేకరించాలన్నారు. ఆధార్ కార్డు, కులం సర్టిఫికెట్లు వంటి పత్రాలను సరిచూడాలని సూచించారు. ఈ బాధ్యతను సూపర్వైజర్లు పూర్తిగా నిర్వహించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ నరసింహారెడ్డి, ఏఎంహెచ్‌వో రజిని, ప్రాజెక్ట్ అధికారి మధుసూదన్, డీఈ ప్రశాంతి, సూపరింటెండెంట్ స్వామి, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

శామీర్‌పేటలో..

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేపై బుధవారం తూంకుంట పురపాలక సంఘం కార్యాలయంలో కమిషనర్ వెంకట గోపాల్ ఆధ్వర్యంలో అధికారులకు, ఎన్యుమరేటర్లకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీఈ సునీత తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ టెక్నికల్ కళాశాలలో దియా ఫెస్ట్



నవతెలంగాణ- మేడ్చల్

గుడ్లపోచంపల్లి మున్సిపల్ పరిధిలోని కండ్లకోయ సీఎంఆర్ టెక్నికల్ కళాశాల విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు బుధవారం లోకల్ వోకల్ అనే నినాదంతో దియా ఫెస్ట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు స్థానిక ఉత్పత్తులు, చేతి వృత్తుల వారికి మద్దతుగా ఈ ఫెస్ట్‌ను చేపట్టినట్లు తెలిపారు.కేంద్ర యువజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో మైభారత్ సంస్థ సహకారంతో వాలంటీర్లు చేతుల ద్వారా మట్టితో తయారు చేసిన దీపంతలను విక్రయిస్తున్నట్లు తెలిపారు. దీపావళి పండుగను పర్యావరణహితంగా జరుపుకునేందుకు మట్టి దీపాలను వినియోగంపై అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. విక్రయాల ద్వారా వచ్చిన డబ్బులతో గత కొన్ని సంవత్సరాలుగా ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పనకు వినియోగిస్తున్నట్టు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మెన్ గోపాల్ రెడ్డి,నేషనల్ సర్వీస్ స్కీం వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణ పనులు పరిశీలన



నవతెలంగాణ-కాప్రా

మీర్‌పేట హౌసింగ్ బోర్డు కాలనీ డివిజన్ పరిధిలోని మంగాపురం కాలనీలో నిర్మిస్తున్న రోడ్డు నిర్మాణ పనులను స్థానిక కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్ బుధవా రం పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ త్వరితగతిన పూర్తి చేసి కాలనీవాసులకు అందుబాటులోకి తీసుకురావాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. కార్యక్రమంలో కాంట్రాక్టర్ రవీంద్రసాగర్, స్థానిక నాయకులు శ్రీనివాస్ గౌడ్, కనకయ్య, జయమోహన్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

భూగర్భ డ్రయినేజీ పనులు ప్రారంభం



నవతెలంగాణ-కాప్రా

ఎరుకల బస్తీ, రవీంద్ర నగర్ కాలనీలో మురుగునీటి సమస్య పరిష్కారానికి సుమారు రూ.7లక్షల వ్యయంతో చేపట్టే భూగర్భ డ్రయినేజీ నిర్మాణ పనులకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్‌తో కలిసి బుధవారం శంకుస్థాపన చేశారు. ఎరుకల బస్తీలో మిగిలిన అన్ని డ్రయినేజీ సమస్యలను త్వరలోనే పరిష్కరించి రోడ్లు వేయిస్తామని ఎమ్మెల్యే ఆయా కాలనీవాసులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జలమండలి డీజీఎం సతీష్ కుమార్, మేనేజర్ సిరాజ్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

రంపపు బ్లేడ్ తగిలి యువకుడికి తీవ్ర గాయాలు

- తీవ్ర రక్త స్రావంతో అపస్మారక స్థితిలోకి వెళ్లిన యువకుడు
- అంబులెన్స్‌లో అత్యవసర వైద్యం అందించి 'గాంధీ'కి తరలించిన 108 సిబ్బంది



నవతెలంగాణ-కీసర

రంపపు బ్లేడ్ తగిలి యుకుడికి తీవ్ర గాయాలు కావడంతో కీసర 108 సిబ్బంది హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని తీవ్ర రక్త స్రావంతో ఉన్న రమేష్‌ను అంబులెన్స్‌లోకి తీసుకెళ్లి రక్త స్రావం ప్రెషర్ తగ్గించి ప్రాణాలను కాపాడిన 108 సిబ్బంది చిత్రం రవి పైలట్ ఆంజనేయులు గాంధీ డాక్టర్లు అభినందించారు. మేడ్చల్ జిల్లా కీసర మండల కేంద్రానికి చెందిన మంజుల, రమేష్ (38) కీసరలో గ్రానైట్ రాళ్లు కొట్టే పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. బుధవారం మధ్యాహ్నం రాళ్లు కట్ చేసే మిషన్‌కు కొత్త బ్లేడ్‌ను అమర్చి దాని పనితీరుని పరిశీలిస్తుండగా ఒక్కసారిగా బ్లేడ్ మిషన్ నుండి ఊడి పోయి రమేష్ ఉదరంపై బలంగా తగిలింది. దీంతో ఉదరకుహరం లోతుగా కట్ అయ్యింది. కుడి చేయి కూడా కట్ కాగా తీవ్ర రక్త స్రావం జరిగింది. దీంతో రమేష్ కింద పడి అపస్మారక స్థితిలోకి వెళ్ళిపోయాడు. దీనిని గమనించిన ఆయన కుటుంబ సభ్యులు 108కు కాల్ చేసి సమచారం అందిచ్చారు. సమచారం అందుకున్న కీసర 108 సిబ్బంది హుటాహుటీన సంఘటన స్థలానికి చేరుకొని తీవ్ర రక్త స్రావంతో ఉన్న రమేష్‌ను అంబులెన్స్‌లోకి తీసుకెళ్లి రక్తం కారకుండా ప్రెషర్ బ్యాండేజ్ వేశారు. అతడికి ఆక్సిజన్ సరఫరా చేస్తూ, బీపీ పడిపోకుండా ఉండటం కోసం గ్లూకోజ్ ద్రవాలు ఎక్కిస్తూ 108 ఎమర్జెన్సీ సెంటర్ డాక్టర్ సూచనలను పాటించి అత్యవసర వైద్యం అందిస్తూ నగరంలోని గాంధీ ఆసుపత్రికి తరలించారు. గాంధీ ఆసుపత్రి వైద్యులు గోల్డెన్ హవర్‌లో సరైన వైద్యం అందించి రమేష్‌ను ప్రాణాలతో ఆసుపత్రికి తరలించిన కీసర 108 సిబ్బంది చిత్రం రవి పైలట్, ఆంజనేయులు ను గాంధీ ఆసుపత్రి వైద్యులు గుడ్ పెర్ఫార్మెన్స్ అని అభినందించారు. అలాగే రమేష్ కుటుంబ సభ్యులు ఈ.ఎం.టీ చిత్రం రవికి కృతజ్ఞతలు తెలిపారు.

నాగారం సెరినిటీ స్కూల్‌లో దీపావళి వేడుకలు

- దీపావళి అక్షర రూపంలో విద్యార్థుల ప్రదర్శన



నవతెలంగాణ-కీసర

చీకటిని పారద్రోలుతూ వెలుగులు తెచ్చే పండుగగా, విజయానికి ప్రతీకగా దీపావళి పండుగను జరుపు కుంటామని నాగారం సెరినిటి పాఠశాల ముఖ్య కార్యదర్శి నోముల వసంత పేర్కొన్నారు. బుధవారం నాగారం సెరినిటి పాఠశాలలో దీపావళి వేడుకలను చిన్నారులు ఆనందంగా జరుపుకున్నారు. దీపావళిని మానవ ఆకారంలో ప్రదర్శించారు. అనంతరం నోముల వసంత మాట్లాడుతూ దీపాల వెలుగు ద్వారా మూడు రంగులు నీలం, పసుపు, తెలుపు ప్రధానంగా గోచరమౌతాయి. ఈ మూడు రంగులను జగతిని పాలించే లక్ష్మి, సరస్వతి, దుర్గలగా భావిస్తారని, పురాణాలు తెలుపు తున్నా యని గుర్తుచేశారు.

కుషాయిగూడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ



నవతెలంగాణ-సిటీబ్యూరో

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ టి.రఘునాథస్వామి బుధవారం కుషాయిగూడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా డీఎంఅండ్‌హెచ్ఓ అన్ని రికార్డులను పరిశీలించి, తెలంగాణ డయాగ్నస్టిక్ మినీ హబ్‌లో ఎక్స్-రే, ఈసీజీ, యూఎస్‌జీ (అల్ట్రాసౌండ్) సేవలను సమీక్షించారు. యూఎస్‌జీ స్కానింగ్ కోసం, ముఖ్యంగా గర్భిణుల కోసం (ఏఎన్‌సీ), అధిక సంఖ్యలో రాకపోకలను దృష్టిలో ఉంచుకుని బ్యాచ్ వారీగా అపాయింట్‌మెంట్లు ఇవ్వాలని మినీ హబ్ మేనేజర్‌కి సూచించారు. ఈ విధానం టీడీ మినీ హబ్‌లో రద్దీ తగ్గించి, రోగులకు మరింత సులభంగా, సమర్థవంతంగా సేవలను అందించడానికి తోడ్పడుతుందని తెలిపారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో ఆరోగ్యశాఖ కట్టుబడి ఉన్నదని డీఎంఅండ్‌హెచ్ఓ తెలిపారు.

జిల్లా ప్రజలకు దీపావళి పండుగ శుభాకాంక్షలు

- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్



నవతెలంగాణ-సిటీబ్యూరో

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ప్రజలకు కలెక్టర్ గౌతమ్ దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ దీపావళి అజ్ఞానపు చీకట్లను తొలగించి విజ్ఞానాన్ని వెలిగించాలనీ, అందరి జీవితాల్లో కొత్త ఉత్తేజాన్ని నింపాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉంటూ టపాసులను కాల్చుకోవాలనీ, ఎలాంటి ప్రమాదాలు జరుగకుండా పండుగను ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని ఆకాంక్షించారు.

మున్సిపల్ కమిషనర్‌కు సన్మానం



నవతెలంగాణ-కీసర

నాగారం మున్సిపాలిటీ నూతన కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన ఎస్.భాస్కర్ రెడ్డిని మున్సిపల్ కౌన్సిలర్ గూడూరు సబిత ఆంజనేయులు గౌడ్ బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువాతో సత్కరించారు.

తూంకుంట ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు

- మున్సిపల్ చైర్మెన్ కారంగుల రాజేశ్వర్ రావు



నవతెలంగాణ-శామీర్‌పేట

దీపావళి పండుగ సందర్భంగా తూంకుంట మున్సిపాలిటీ చైర్మెన్ కారంగుల రాజేశ్వర్ రావు తూంకుంట పట్టణ ప్రజలకు దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజల జీవితాల్లో దీపావళి వెలుగుల్లాగే ఆనందం, సంతోషం వెలుగులు విరజిమ్మి సుఖసంతోషాలతో జీవించాలన్నారు. బాణసంచా కాల్చేటప్పుడు తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. కాలుష్య రహిత టపాకాయలు శ్రేయోస్కరమన్నారు.

మేడ్చల్ మున్సిపల్ ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు

- చైర్ పర్సన్ మర్రి దీపికా నర్సింహా రెడ్డి



నవతెలంగాణ-మేడ్చల్

మేడ్చల్ మున్సిపల్ చైర్ పర్సన్ మర్రి దీపిక నర్సింహ రెడ్డి మున్సిపల్ ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం ఆమె మాట్లాడుతూ చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే దీపావళి పండుగ ప్రజల జీవితాలలో వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. అంతరంగంలో అంధకారం అంతరిస్తే వ్యక్తిత్వం వెలుగు లీనుతుందని, జీవితం ఆనంద దీపావళిని ప్రతిఫలిస్తుందని అన్నారు. కొత్తబట్టలు, లక్ష్మీదేవి పూజలు, పిండివంటలు, కాంతులు విరజిమ్మే టపాసులు, దొంతులు అందమైన దీపాలతో వెలిగిపోయే నివాసాలతో దీపావళి రోజు యావత్ దేశం సంబరాల్లో మునిగిపోతుందన్నారు. ప్రజలంతా టపాసులు పేల్చే సమయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా తల్లితండ్రులు పిల్లలను ఒక కంట కనిపెడుతూ ఉండాలని తెలిపారు. టపాసుల దుకాణదారులు మున్సిపల్ సిబ్బంది కేటాయించిన ప్రాంతంలోనే టపాసుల అమ్మకాలు చేపట్టాలన్నారు. ఎక్కడ పడితే అక్కడ టపాసుల దుకాణాలు ఏర్పాటు చేస్తే జరిమానాలు విధించడంతో పాటు చట్ట పరమైన చర్యలు తీసుకుంటామన్నారు.


రోడ్డు నిర్మాణం చేపట్టాలని ఎమ్మెల్యేకు వినతి



నవతెలంగాణ-కాప్రా

చక్రిపురం శ్రీలక్ష్మీప్రయిడ్ కాలనీకి మంజూరైన రోడ్డున నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలని ఆయా కాలనీవాసులు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని బుధవారం మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి వెంటనే పనులు ప్రారంభించాలని జోనల్ కమిషన్, మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మహేష్ గౌడ్, చక్రిపురం శ్రీలక్ష్మీప్రయిడ్ కాలనీ అధ్యక్షులు ఆర్.సుధాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి జంగారెడ్డి, కోశాధికారి నర్సింహా రెడ్డి, సలహాదారు రామచందర్, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ శ్రీనివాస్ రెడ్డి, ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

హెూమీజే బాబా విగ్రహం ఆవిష్కరణ



నవతెలంగాణ-కాప్రా

ప్రముఖ శాస్త్రవేత్త హెూమీజేబాబా 115వ జయంతి సందర్భంగా ఏఎస్ రావు నగర్ కాలనీలో ఏర్పాటు చేసిన ఆయన విగ్రహాన్ని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన దేశానికి చేసిన సేవలను స్మరించుకున్నారు. కార్యక్రమంలో ఏఎస్ రావు నగర్ డివిజన్ కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీష సోమశేఖర్ రెడ్డి ఉన్నారు.

రాజ్‌కుమార్‌ను హత్య చేసింది తోటి కార్మికులే

- నిందితులిద్దరూ మైనర్లే..

నవతెలంగాణ - బాలానగర్

బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో రాజ్ కుమార్(21) అనే యువకుడు హత్యకు గురైన సంగతి తెలిసిందే. అయితే ఈ హత్య చేసింది మైనర్లైన తోటి కార్మికులేనని పోలీసులు తెలిపారు. ఇద్దరు నిందితులను మంగళవారం పోలీసులు అరెస్టు చేశారు. ఇన్ స్పెక్టర్ నరసింహారాజు తెలిపిన వివరాల ప్రకారం రంగారెడ్డి నగర్ లో వేర్వేరుగా కుటుంబ సభ్యులతో నివాసం ఉంటున్న వీరు ముగ్గురు(మృతుడు, నిందితులు) ప్రశాంత్ నగర్ లోని ఒకే కంపెనీలో కార్మికులుగా పనిచేస్తున్నారు. రాజ్ కుమార్ తరచూ తోటి కార్మికుడిని(17) విసిగిస్తూ, ఏడిపిస్తూ, భయపెట్టేవాడు. మరో కార్మికుడి(17) చెల్లెలిని తరచూ కామెంట్ చేస్తున్నాడు. దీంతో ఇద్దరు మైనర్లు రాజ్ కుమార్ పై కక్ష పెంచుకున్నారు. పథకం ప్రకారం ఈ నెల 27న అతన్ని అటవీ ప్రాంతంలోని నిర్మానుష్య ప్రదేశానికి తీసుకెళ్లి హత్య చేశారు. ఈ విషయం తెలిసిన మరో కార్మి కుడు ఇచ్చిన సమాచారం మేరకు నిందితులను పోలీసులు అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచారు. వారికి కోర్టు రిమాండ్ విధించింది.

టపాసులు కాల్చేటప్పుడు జాగ్రత్తలు పాటించండి

- జగద్గిరిగుట్ట సీఐ కేతూరి నరసింహ



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

టపాసులు కాల్చేటప్పుడు పిల్లలు,పెద్దలు తగిన జాగ్రత్తలు పాటించాలని జగద్గిరిగుట్ట సీఐ కేతూరి నరసింహ సూచించారు.దీపావళి పర్వదినం పురస్కరించుకొని ఆయన బుధవారం నవతెలంగాణతో మాట్లాడారు. టపాసులు పేలే సమయంలో కొంత దూరంలో ఉండాలని, భారీ శబ్దం గల టపాసులు ఖాళీ ప్రదేశాల్లో కాల్చాలని సూచించారు. చిచ్చుబుడ్లు, భూచక్రాలు, కాకర పుల్లలు ఇతరత్రా టపాసులు కాల్చేట ప్పుడు తగిన జాగ్రత్తలు పాటించాలన్నారు. చిన్నపిల్లలకు తల్లిదండ్రులు దగ్గరుండి టపాకాయలు కాల్పిం చాలన్నారు. టపాసులు కాల్చిన తర్వాత డెటాల్‌తో కానీ సబ్బుతో కానీ, చేతులను పరిశుభ్రంగా కడుక్కోవాలన్నారు.చిన్న ఎటువంటి విపత్తులు జరిగినా పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

'ఇందిరమ్మ' ఆశలు..!

- జిల్లాకు తొలివిడతగా 17,500 ఇండ్లు
- సొంత జాగ ఉన్నవారికి ప్రాధాన్యం
- దీపావళి కానుకగా ఉద్యోగులకు డీఏ
- క్యాబినెట్ నిర్ణయాలతో ఆయా వర్గాల్లో హర్షం



నవతెలంగాణ-సిటీబ్యూరో

రాష్ట్ర ప్రభుత్వం దీపావళి పండుగ పురస్కరించుకుని పేదలతోపాటు ప్రభుత్వ ఉద్యోగులకు కానుకలను ప్రకటించింది. సెక్రటేరియట్‌లో సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన శనివారం సమావేశమైన రాష్ట్ర కేబినేట్. ఆయా వర్గాలకు మేలు చేసే నిర్ణయాలను తీసుకుంది. అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని నిర్ణయించింది. అలాగే ఉద్యోగులకు ఒక డీఏ ప్రకటించింది. నవంబర్ 1వ తేదీ నుంచి చేపట్టనున్న సమగ్ర కులగణనను నెలలోపు పూర్తి చేయాలని భావిస్తోంది. దీంతో కులాల వారీగా ఉన్న జనాభా లెక్క తేలనుండగా వారి దామాషా ప్రకారం సంక్షేమ, అభివద్ధి ఫలాలతోపాటు నిధులు సమకూరే అవకాశం ఉంటుంది. ఈ నిర్ణయాలపై ఆయా వర్గాల్లో హర్షం వ్యక్తమవుతుంది.

17,500 ఇందిరమ్మ ఇండ్లు

సొంతింటి స్థలం గల నిరుపేదలకు తొలివిడతగా ఒక్కో నియోజకవర్గానికి 3,500 ఇండ్లను మంజూరు చేయనున్నారు. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలోని మేడ్చల్, మల్కాజిగిరి, ఉప్పల్, కూకట్‌పల్లి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గాలకు 17,500 ఇండ్లు రానున్నాయి. జిల్లాలోని మొత్తం 17,500 మంది నిరుపేదలకు లబ్ధి చేకూరనుంది. పైరవీలు, ప్రలోభాలకు ఆస్కారం లేకుండా సభలు, ప్రత్యేక యాప్ ద్వారా అర్హులను ఎంపిక చేయాలని నిర్ణయించారు. దీనికి సంబంధించి పూర్తిస్థాయి మార్గదర్శకాలు అందాల్సి ఉందని అధికారులు చెబుతున్నారు.

ప్రభుత్వ ఉద్యోగులకు ఊరట

రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగులకు ఐదు డీఏలు (కరువు భత్యం) అందాల్సి ఉంది. 2020 నుంచి డీఏలు పెండింగ్‌లో ఉన్నాయి. వాటిని చెల్లించాలంటూ కొంతకాలంగా ఉద్యోగ, ఉపాధ్యాయులు నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో స్పందించిన ప్రభుత్వం దీపావళి పండుగ లోపే ఓ డీఏ అందించనున్నట్టుగా ప్రకటించింది. ఈ నిర్ణయంతో జిల్లాలోని వేల మందికి ప్రయోజనం చేకూరనుంది.

పలువురు ఉద్యోగులకు లబ్ధి

భర్త ఓ చోట, భార్య మరోచోట పని చేస్తున్న దంపతులు, అనారోగ్యంతో బాధపడుతున్న ఉద్యోగులు, పరస్పర అంగీకారంతో కూడిన స్పౌజ్, మెడికల్, మ్యూచువల్ ఉద్యోగుల బదిలీలకు సైతం కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. జిల్లాలో అలాంటి కేటగిరీలకు చెందిన వారికి ఉపయోగకరంగా ఉండనుంది.

తేలనున్న ప్రజల జీవన స్థితిగతులు

అన్ని వర్గాల ప్రజలకు దామాషా ప్రకారం లబ్ధి చేకూర్చాలనే ఉద్దేశంతో సమగ్ర కులగణన, సామాజిక, రాజకీయ, ఆర్థిక సర్వేకు ప్రభుత్వం సంకల్పించింది. నవంబర్ 4వ తేదీ నుంచి ఇంటింటి సర్వే ప్రారంభించి 30వ తేదీలోపు పూర్తి చేయాలని ఆదేశించింది. ఎన్యూమరేటర్లు తమకు కేటాయించిన బ్లాక్‌లోని ఇంటికి వెళ్లి ప్రజల కులం, చదువు, ఆర్థిక పరిస్థితి, ఉపాధి, రాజకీయ నేపథ్యం వంటి 60 అంశాలతో కూడిన సర్వే నిర్వహించనుంది. తద్వారా ఆయా కులాల వారి జనాభా ఆధారంగా సంక్షేమం కోసం ప్రభుత్వం నిధులు కేటాయించే అవకాశముంటుంది.

యువతి తన ప్రేమను నిరాకరించిందని యువకుడు ఆత్మహత్య

నవతెలంగాణ - కుత్బుల్లాపూర్

అమ్మాయి తన ప్రేమను నిరాకరించిందని ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. జీడిమెట్ల పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. టీఎస్ఐఐసీ కాలనీకి చెందిన ఎం.రాజశేఖర్ (31) జీడిమెట్ల పారిశ్రామిక వాడలోని ఓ ప్రయివేటు కంపెనీలో హెచ్‌ఆర్‌గా పని చేస్తున్నాడు. అతను ఓ అమ్మాయిని ప్రేమించమంటూ వెంటపడుతూ... ఆమెకి తన ప్రేమను వ్యక్తపరిచాడు. అయితే ఆమె అందుకు నిరాకరించింది. దీంతో ఎం.రాజశేఖర్ మనస్తాపానికి గురై ఇంట్లో ఎవరు లేని సమయంలో ఫ్యానుకు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ దవఖానాకు తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.



పదవీ విరమణ పొందిన అధికారులను సత్కరించిన కార్పొరేటర్

నవతెలంగాణ - కూకట్ పల్లి

కూకట్పల్లి జోనల్ కార్యాలయంలో పదవీ విరమణ పొందుతున్న మూసాపేట సర్కిల్ డిప్యూటీ కమిషనర్ అడప రమేష్‌ను, మూసాపేట సర్కిల్ టౌన్ ప్లానింగ్ ఏసీపీ డి మల్లేశ్వర్‌ను, డిప్యూటీ డైరెక్టర్ వెటర్నరీ ఎస్ సుకు నందన్ రెడ్డి లను మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు బుధవారం సన్మానించారు. ఈ సందర్భంగా రంగారావు మాట్లాడుతూ డిప్యూటీ కమిషనర్ రమేష్‌తో తనకు 15 సంవత్సరాలుగా సంబంధాలు ఉన్నాయని, తెలిపారు. జీహెచ్ఎంసీ హెడ్ ఆఫీస్ లో సెక్రటరీ సెక్షన్‌లో పని చేస్తూ, సెక్రటరీగా, వివిధ సర్కిల్లలో డిప్యూటీ కమిషనర్‌గా పనిచేసి, చివరగా మూసాపేట సర్కిల్‌లో డిప్యూటీ కమిషనర్‌గా పనిచేసి రిటైర్ అవుతున్నారని తెలిపారు. జీహెచ్ఎంసీ ఏర్పడినప్పటి నుంచి ఉమ్మడి సర్కిల్ కానీ మూసాపేట సర్కిల్‌గా ఏర్పడినప్పటి నుంచి గాని రమేష్ ఎక్కువగా పనిచేసి, ఇటు ప్రజలతో, అటు చిన్న స్థాయి అధికారుల నుంచి పై స్థాయి అధికారులతో, ఇటు ప్రజా ప్రతినిధులతో సమన్వయం చేసుకుంటూ మంచి పేరు తెచ్చుకున్నారని కొనియాడారు.

జవహర్ బల్ మంచ్ తెలంగాణ స్టేట్ కోఆర్డినేటర్‌గా జిట్టా సునీల్ కుమార్



నవతెలంగాణ - కూకట్ పల్లి

రాష్ట్ర జవహర్ బల్ మంచ్ స్టేట్ కోఆర్డినేటర్‌గా సునీల్ కుమార్ యాదవ్‌ను నియమిస్తూ మంచ్ జాతీయ చైర్మెన్ డాక్టర్ జీవీ హరి నియామక ఆర్డర్ పత్రాలను, రాష్ట్ర పీసీసీ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్‌కు, రాష్ట్ర జవహర్ బల్ మంచ్ చైర్మెన్ రిషికేష్ రెడ్డికి పంపారు. ఈ సందర్భంగా సునీల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ తన మీద నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించేందుకు కృతజ్ఞతలు తెలిపారు.



ప్రగతి చక్ర పురస్కారం ప్రదానం

నవతెలంగాణ - కూకట్ పల్లి

కూకట్‌పల్లి ఆర్టీసీ డిపో అభివద్ధికి ఉద్యోగులంతా కలిసి కట్టుగా కృషి చేయాలని డిపో మేనేజర్ బి. హరి అన్నారు. బుధవారం కూకట్‌పల్లి ఆర్టీసీ డిపోలో నిర్వహించిన ప్రగతి చక్ర అవార్డుల ప్రదానోత్సవంలో ఆయన మాట్లాడారు. సెప్టెంబర్ నెలలో ప్రత్యేక ప్రతిభ కనబరిచిన, డ్రైవర్ ,కండక్టర్ లకు ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ శ్రీలత,ఎమ్ ఎఫ్ రాజేశ్వరి ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



సదర్ సమ్మేళనానికి కోలన్‌కు ఆహ్వానం

నవతెలంగాణ-దుండిగల్

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ యదవ్ సంఘం వారు నవంబర్ 3న హనుమాన్ ఆలయం వద్ద నిర్వహించనున్న సదర్ సమ్మేళనానికి ముఖ్య అతిథిగా రావాలని కోరుతూ కాంగ్రెస్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్ రెడ్డికి సంఘం వారు ఆహ్వాన పత్రికను బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, కుమార్ యదవ్, సురేష్ యాదవ్, శ్రీశైలం యదవ్, జగదీశ్ యదవ్, కుమర్ యదవ్, మహేష్ యాదవ్, అశోక్ యదవ్, ఎ . గోపాల్, పద్మ రావు , గడ్డం విజయ్ చంద్ర, రాంచందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల మన్ననలు పొందడం అభినందనీయం

- సీపీఐ మండల కార్యదర్శి జి కృష్ణ



నవతెలంగాణ - బాలానగర్

కూకట్ పల్లి జీహెచ్ఎంసి మూసాపేట సర్కిల్ 23 డిప్యూటీ కమిషనర్ రమేష్ పదవి విరమణ పొందుతున్న సందర్భంగా కూకట్ పల్లి సీపీఐ మండల కార్యదర్శి జి కృష్ణ, డివిజన్ పరిధిలోని శ్రీశ్రీ నగర్ శాఖ కార్యదర్శి కె. మనోచారితో కలసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా జి. కృష్ణ మాట్లాడుతూ మూసాపేట సర్కిల్‌లో డిప్యూటీ కమిషనర్‌లుగా పనిచేసిన వారి కంటే రమేష్ ఎక్కువగా పనిచేసి ఇటు ప్రజలకు అటు చిన్న స్థాయి అధికారుల నుండి పై స్థాయి అధికారులతో ఇటు ప్రజా ప్రతినిధులతో సమన్వయం చేసుకుంటూ మంచి పేరు తెచ్చుకున్నారని కొనియాడారు. ఈ మేరకు ఉద్యోగ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో శేషజీవితాన్ని ఆనందంగా గడపాలన్నారు.

పెండింగ్‌లో ఉన్న పనులను త్వరగా పూర్తి చేయాలి

- కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

పెండింగ్‌లో ఉన్న పనులను త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. బుధవారం ఐడీఎల్ చెరువు పనులను అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా చెరువు అభివద్ధి పనుల్లో భూములు కోల్పోతున్న రైతులను పిలిచి వారికి తగిన నష్ట పరిహారం ప్రభుత్వం ద్వారా ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఐడీఎల్ (రంగధాముని చెరువు) అభివద్ధి పనులను సత్వరం పూర్తి చేసే విధంగా పనులు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. గత కొంత కాలంగా తమ భూముల్లో నుంచి పైప్ లైన్ పనులకు, చెరువు చుట్టూ వాకింగ్ ట్రాక్ పనులకు అడ్డు తగులుతున్న రైతులు భయపడాల్సిన అవసరం లేదని ప్రభుత్వం నష్ట పరిహారం కింద భూములు కోల్పోతున్న వారికి టీడీఆర్ ఇస్తుందని అది ఇప్పించే బాధ్యత తీసుకుంటానని హామీ ఇచ్చారు. సుమారు రూ. 19 కోట్ల అంచనా వ్యయంతో గత ప్రభుత్వ హయాంలో అప్పటి మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ చేతులమీదుగా పనులు ప్రారంభించడం జరిగిందన్నారు. అయితే కొంతమేర పనులు పెండింగ్ లో ఉండటంతో త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. ఐడీఎల్ చెరువు పనులు పూర్తయితే చెరువు ప్రాంతం చుట్టూ ప్రక్కల వారికి ఆహ్లాదాన్ని అందించడంతో పాటుగా ఉదయం సాయంత్రం వేళల్లో వాకింగ్ వ్యాయమం చేసుకునేందుకు ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. పనులు త్వరగా పూర్తి అయ్యేందుకు స్థానికులు కూడా అధికారులకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బాబురావు, బాలాజీనగర్ డివిజన్ అధ్యక్షుడు ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి వెంకటేష్‌తో పాటు మున్సిపల్, ఇరిగేషన్, హుడా విభాగాలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

అధికారుల సేవలు అభినందనీయం : ఎమ్మెల్యే

విధి నిర్వహణలో సమర్థవంతంగా పనిచేసి పదవీ విరమణ పొందుతున్న అధికారుల సేవలు అభినందనీయమని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. మూసాపేట సర్కిల్ ఉప కమిషనర్ రమేష్, టౌన్ ప్లానింగ్ ఏసీపీ మల్లేశ్వర్ రావు లు ఈనెల 31న పదవీ విరమణ పొందుతున్న సందర్భంగా సర్కిల్ కార్యాలయంలో వారిని శాలువాతో సత్కరించి వారి సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగ జీవితం నుంచి విరమణ పొందినప్పటికీ సామాజిక సేవలను కొనసాగించాలన్నారు. ఆరోగ్యంపై ప్రత్యేక దష్టి పెట్టాలని, కుటుంబానికి అధిక సమయం కేటాయించాలన్నారు. కార్యక్రమంలో కూకట్ పల్లి ఉప కమిషనర్ కృష్ణయ్య, మాజీ కార్పొరేటర్ బాబురావు, బీ ఆర్ ఎస్ నాయకులు ప్రభాకర్ తదితరులు అధికారులను సన్మానిచ్చారు.



బీఆర్ఎస్ నాయకుల స్వార్థంతో అధికారుల బలి

- సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్



నవతెలంగాణ - కుత్బుల్లాపూర్

గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రాజకీయ నాయ కుల, ప్రజా ప్రతినిధుల ఒత్తిడి వల్ల అధికారులు పనిచేసి నేడు వారు జైలు పాలవడం ఘోరమని సీపీఐ నియోజ కవర్గ కార్యదర్శి ఉమా మహేష్ బుధవారం ఒక పత్రిక ప్రకటనలో అన్నారు. గత ప్రభుత్వ హయాంలో వందలాది ఎకరాల ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం అయిందని దీనికి సహకరించకపోతే అధికారులను బెదిరించిన సందర్భాలు కూడా ఉన్నాయన్నారు. నాటి ప్రభుత్వ హయాంలో ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ నాయకుల మాటలు వినడం వల్ల మొన్న బాచుపల్లి ఎమ్మార్వో, నిజాంపేట్ మున్సిపల్ కమిషనర్ నేడు తాజాగా సబ్ రిజిస్ట్రార్ జైలు పాలు అయ్యారని అన్నారు. అసలు సూత్రదారులు ఎవ్వరో అరెస్టు అయ్యిన అధికారులు ఇప్పటికైనా చెప్పకపోతే ఎప్పటికీ వారి అది మాయని మచ్చగా ఉంటుందన్నారు. కావున సమాజంలో అధికారులు స్వేచ్ఛగా తమ బాధ్యతలు నిర్వహించాలంటే అసలు సూత్రధారుల పేర్లు చెప్పాలని సూచించారు. ఈ ప్రభుత్వంలో కూడా అనేక చోట్ల కాంగ్రెస్ నాయకులు చెబితే ఏదైనా జరుగుతోంది.. అధికారి వింటారు అనే భావన ప్రజల్లో ఏర్పడిందన్నారు. కావున అధికారులు నిష్పక్షపాతంగా వ్యవహరించకపోతే వాళ్లు కూడా ఏదో ఒక రోజు జైలు పాలయే ప్రమాదం ఉంద న్నారు. కాబట్టి వారి విధులను స్వేచ్ఛగా నిర్వహించాలని కోరారు. గత ప్రభుత్వ హయాంలో పోలీస్ అధికారులకు, ఇంటలిజెన్స్ వ్యవస్థకు ఇక్కడ కబ్జా బాగోతలు అన్ని తెలుసు కాబట్టి వాటిపై అధికారులకు మరోసారి రిపోర్ట్ ఇచ్చి ప్రభుత్వ భూమిని రక్షించి పేదలకు ఉపయోగపడేలా చెయ్యాలని కోరారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో జరిగిన భూకబ్జాల పై సీబీఐ తో విచారణ జరపాలని సీపీఐ ఆధ్వర్యంలో కోరుతున్నామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరించకుండా అసలు సమస్య అయిన భూసమస్యను పరిష్కరించాలని దీని పై సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు సాంబశివరావు తో కలిసి సీఎంకు చెప్పడానికి ప్రయత్నం చేస్తామని చెప్పారు.

బాలానగర్ సీఐకు సన్మానం



నవతెలంగాణ-బాలానగర్

బాలానగర్ సీఐగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన నర్సింహా రాజును పలువురు కాంగ్రెస్ నాయకులు బుధవారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. శాలువాతో సత్కరించి పూలబొకే అందజేశారు. కార్యక్రమంలో ఏ బ్లాక్ వైస్ ప్రెసిడెంట్ మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి, సీనియర్ నాయకుడు పులి శ్రీకాంత్ పటేల్ గౌడ్, మేడ్చల్ డిస్ట్రిక్ట్ ఫిషేర్మన్ కమిటీ వైస్ చైర్మెన్ ఆకుల నరేందర్, డివిజన్ ఉపాధ్యక్షుడు మాదరి శ్రీనివాస్, మాజీ ఓబీసీ చైర్మెన్ నరేష్, నియోజకవర్గ యూత్ వైస్ ప్రెసిడెంట్ సీటకోరు కష్ణ, డిస్ట్రిక్ట్ ఎస్సీ సెల్ కోఆర్డినేటర్ జిల్లా శివ, నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గజానంద్ శేఖర్, ముక్తార్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో విజయోత్సవ సంబరాలు



నవతెలంగాణ-దుండిగల్

విద్యుత్ చార్జీల పెంపు ప్రతిపాదనను విద్యుత్ నియంత్రణ మండలి (ఈఆర్సీ) తిరస్కరించినందుకుగాను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు ఎమ్మెల్యే కెపి.వివేకానంద్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ఆదేశాల మేరకు గండి మైసమ్మలోని పార్టీ జిల్లా కార్యాలయంలో బుధవారం నిర్వహించిన విజయోత్సవ సంబరాలలో ప్రజాప్రతినిధులు, నాయ కులు పాల్గొని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి మిఠాయిలను తినిపించుకుంటూ సంబు రాలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ నిర్ణయాలు పేదలను మరింత పేదరికంలోకి నెట్టకుండా ఉండాలే కానీ ప్రజలు ఎటు పోతే తమకేంటనేలా ఉండకూడదన్నారు. విద్యుత్ చార్జీల పెంపు ప్రతిపాదనల్లో భాగంగా దాదాపు రూ18,500 కోట్ల భారాన్ని ప్రజలపై మోపమంటూ విద్యుత్ నియంత్రణ మండలికి సిఫారసు చేయడం హేయమైన చర్య అన్నారు. కానీ బీఆర్ఎస్ పార్టీ ఈ సిఫారసులను ప్రజాభిప్రాయ సేకరణలో తీవ్రంగా వ్యతిరేకించిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ సిఫారసులను బీజేపీ ఏ రోజు కూడా వ్యతిరేకించలేదని, పేద ప్రజల పక్షాన పోరాడే ఏకైక పార్టీ బీఆర్ఎస్ మాత్రమేన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, కౌన్సిలర్లు, పాక్స్ చైర్మన్లు, డైరెక్టర్లు, వార్డు సభ్యులు, మాజీ ప్రజా ప్రతినిధులు, మహిళా నాయకురాలు, బీఆర్ఎస్ అనుబంధ సంఘాల సభ్యులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

టీవీఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్‌లో దీపావళి సంబరాలు



నవతెలంగాణ - కుత్బుల్లాపూర్

చెడుపై మంచి విజయానికి ప్రతీకగా దీపావళి పండుగ నిలుస్తుందని టీవీఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ మేనేజింగ్ డైరెక్టర్ టి. వంశీకష్ణారెడ్డి అన్నారు. టీవీఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్‌లలో బుధవారం ముందస్తు " దీపావళి " సంబరాలను ఘనంగా నిర్వహించారు. టీవీఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ మేనేజింగ్ డైరెక్టర్ టి వంశీకష్ణ రెడ్డి ఆధ్వర్యంలో "సత్యవాణి విద్యానికేతన్" ఎస్ ఆర్ నాయక్ నగర్, "టీవీఆర్ మోడల్ హై స్కూల్ "అపురూప కాలనీ నందు విద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరించి ఒకరికొకరు దీపావళి శుభాకాంక్షలు చెప్పుకున్నారు. బాణసంచా పేల్చి సంబరాలు నిర్వహించారు. విద్యార్థులు శ్రీకష్ణుడు, సత్యభామ, నరకాసురుడి వేషధారణలో "నరకాసుర వధ" పౌరాణిక భాషా శైలిలో నత్య నాటిక ప్రదర్శించి అందరినీ ఆకట్టుకున్నారు. భారతీయ సంస్కృతి సంప్రదాయాలను తెలిపే విధంగా చిన్నారులను తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయ బందాన్ని పాఠశాల యాజమాన్యం అభినందించింది. అనంతరం ఉపాదాయులు దీపావళి పండుగ ప్రాముఖ్యత గురించి వివరించారు.టీవీఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మెన్ టి కోటి రెడ్డి , అకాడమిక్ డైరెక్టర్ సుర రవిచంద్ర రెడ్డిలు విద్యార్థిని విద్యార్థులకు, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయ బందానికి దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు.

దీపావళి అందరి జీవితాల్లో వెలుగులు నింపాలి

- బాపూజీ పాఠశాల చైర్మెన్, కరస్పాండెంట్ నవ్వ ప్రభాకర్ రావు



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట.

దివ్యమైన దీపావళి అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని బాపూజీ హై స్కూల్ చైర్మెన్, కరస్పాండెంట్ నవ్వ ప్రభాకర్ రావు అన్నారు. దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారం జగద్గిరిగుట్ట పరిధి వెంకటేశ్వర నగర్‌లోని బాపూజీ పాఠశాల క్యాంపస్ గ్రౌండ్స్‌లో విద్యార్థులు,ఉపాధ్యాయులతో కలిసి దీపావళి సంబరాలు ఉల్లాసంగా ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ పాఠశాలలో చదివే విద్యార్థులకు మన సంస్కృతి,సాంప్రదాయాలతో పాటు,ప్రతి పండగ విశిష్టత తెలుపుతున్నామన్నారు. విద్యార్థులు టపాసులు కాల్చేటప్పుడు తగిన జాగ్రత్తలు పాటించాలన్నారు.

జీడిమెట్లలో బస్సు బీభత్సం.. ఒకరు మృతి



నవతెలంగాణ - కుత్బుల్లాపూర్

ప్రయివేటు ట్రావెల్ బస్సు ఢీకొని ఓ వ్యక్తి మృతి చెందిన విషాద ఘటన జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం... జీహెచ్ఎంసీ -23 సర్కిల్ ఇన్‌చార్జి హరికష్ణ బుధవారం షాపూర్ నగర్‌లో రోడ్డు దాటుతున్నాడు. ఆ సమయంలో అటుగా వచ్చిన ఓ ప్రయివేటు ట్రావెల్ బస్సు అదుపుతప్పి అతన్ని ఢీకొట్టింది. బస్సు అతడిని చౌరస్తా నుండి సాగర్ హెూటల్ వరకు ఈడ్చుకెళ్లింది. ఈ ప్రమాదంలో అతను అక్కడికక్కడే మతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. బస్సు సష్టించిన బీభత్సంలో మరికొందరు వాహనదారులు గాయపడగా, పలు వాహనాలు దెబ్బతిన్నాయి. జీడిమెట్ల పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.కాగా ప్రమాదంలో మరణించిన ఉద్యోగి కుటుంబానికి న్యాయం చేయలంటూ జీహెచ్ఎంసీ సిబ్బంది రహదారిపై ఆందోళన చేపట్టారు. ఆందోళనతో ఆ మార్గంలో ట్రాఫిక్ జామ్ కాకుండా పోలీసులు ప్రయత్నించారు.

ప్రభుత్వ చీఫ్ విప్, శాసన మండలి సభ్యుడు పట్నం మహేందర్ రెడ్డిని సీనియర్ నాయకులు కోలన్ గోపాల్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. కలిసిన వారిలో సీనియర్ నాయకులు అవుల జగన్ యాదవ్,నాగరాజ్ యాదవ్,తలారి సాయి ముదిరాజ్,ఇతర ముఖ్యులు తదితరులు ఉన్నారు. నవతెలంగాణ-దుండిగల్





మెగా సీటీ హై స్కూల్లో దీపావళి సందర్భంగా నిర్వహించిన వేడుకల్లో స్కూల్ డైరెక్టర్ సుబ్బారెడ్డి, అసిస్టెంట్ డైరెక్టర్ స్వాతి, వైస్ ప్రిన్సిపాల్ స్వాతి తదితరులు పాల్గొన్నారు.

మలక్‌పేట్‌లో పర్యటించిన ఎమ్మెల్యే బలాలా

నవతెలంగాణ-మలక్‌పేట్



మలక్‌పేట్ నియోజక వర్గ పరిధిలోని అల్లరిక కార్ఖాన, జీహెచ్ఎంసీ కమ్యూనిటీ హాల్ లేన్, ఏక్ ఖాన మస్జిద్ లేన్, సుల్తాన్ డైర లేన్ ఏరియాలలో బుధవారం ఎమ్మెల్యే అహ్మద్ బలాల విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. తర్వాత తాగునీటి సరఫరాపై ఆరా తీశారు. మురుగు నిల్వ ఉండకుండా ఎప్పటి కప్పుడు తొలగించాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ, హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్‌బీ అధికారులు, ప్రాంతవాసులు పాల్గొన్నారు.

నాణ్యత పాటిస్తూ నిర్మాణాలు చేపట్టాలి

- ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి



నవతెలంగాణ -నాగోల్

పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ నిర్మాణాలు చేపట్టాలని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి సూచించారు. నాగోల్ డివిజన్ పరిధిలోని బండ్లగూడలో నూతనంగా చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను అధికారులతో కలిసి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ..ఈ రోడ్డు పనుల్లో భాగంగా రోడ్డుకు ఇరువైపులా అడ్డుగా ఉన్న స్తంభాలు, ట్రాన్స్ఫార్మర్స్, డబ్బాలు, ప్రైవేట్ స్తంభాలను తొలగిస్తే రోడ్డు ఇంకా విశాలంగా అవుతుందని తెలిపారు. గత ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానం మేరకు ఈ రోడ్డు పనులు పూర్తి అయితే ఫ్లైఓవర్ నిర్మించడానికి ఎంతో వీలు అవుతుందన్నారు. ఔటర్ రింగ్ రోడ్డుకు అనుసంధానంగా ఉండడం పట్ల భారీ మధ్యతరహా చిన్నపాటి వాహనాలు రాకపోకలు పెరిగిపోవడం పట్ల ప్రస్తుతం ఈ రోడ్డు నందు ఉదయం మరియు సాయంత్రం వేళలలో తీవ్ర ట్రాఫిక్ ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఇక్కడ ఒక ఫ్లై ఓవర్ నిర్మిస్తే బాగుంటుందని ఆలోచన చేయడం జరిగిందని తెలిపారు.

అనంతరం నాగోల్ బండ్ల గూడలోని ప్రభుత్వ పాఠశాల కూలీన ప్రహరీ గోడను పరిశీలించారు. వెంటనే దీనిపైన సమగ్ర దర్యాప్తు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే వెంట సీనియర్ నాయకులు ఆనంతుల రాజిరెడ్డి, డివిజన్ అధ్యక్షులు తూర్పాటి చిరంజీవి, చెరుకు ప్రశాంత్ గౌడ్, సతీష్ యాదవ్, చెరుకు జంగయ్య, ఎల్బీనగర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ నాగరాజు, జీహెచ్ఎంసీ అధికారులు దీపక్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



డిప్యూటీ మేయర్‌కు ఘన సన్మానం

నవతెలంగాణ- బడంగ్‌పేట్

మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ఇబ్రం శేఖర్‌ను నూతనంగా కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన సరస్వతి బుధవారం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. తర్వాత పూల మాలలు వేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం డిప్యూటీ మేయర్ కమిషనర్ సరస్వతికి బుక్కును బహుమానంగా అందజేశారు.





డివిజన్ ప్రజలకు కార్పొరేటర్ శుభాకాంక్షలు

నవతెలంగాణ - హస్తినాపురం

దీపావళి పర్వదినం సందర్భంగా హస్తినాపురం డివిజన్ ప్రజలకు స్థానిక కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ మేరకు బుధవారం ప్రతి ఒక్కరూ జీవితంలో ఉన్నత స్థానానికి చేరుకోవాలంటే చీకట్ల నుండి వెలుగుల వైపు ఒక లక్ష్యంతో పయనించాలని అన్నారు. దీపావళి పండుగ జరుపుకోవడంలో అంతర్లీనంగా ఈ నీతి ఉందన్నారు. పర్యావరణానికి మేలు చేసే విధంగా దీపాలు వెలిగించాలని, టపాసులు కాల్చేటప్పుడు పలు జాగ్రత్తలు తీసుకోవాలని సుజాత నాయక్ సూచించారు.

ఘనంగా పలు చోట్ల దీపావళి వేడుకలు



లార్డ్స్ ఒలంపియాడ్‌లో..



నవతెలంగాణ - బడంగ్‌పేట్

మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్‌లోని లార్డ్స్ ఒలంపియార్డ్ ఉన్నత పాఠశాలలో దీపావళి పండుగను బుధవారం విద్యార్థులు ఘనంగా జరుపుకున్నారని లార్డ్స్ విద్యా సంస్థల చైర్మెన్ సిద్ధాల బీరప్ప తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెడుపై మంచి గెలిచిన రోజు దీపావళి అని, దాని విశిష్టతను వివరించారు. లార్డ్స్ వైస్ చైర్మెన్ బెర్ల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కాలుష్య రహితమైన దీపావళిని జరుపుకోవాలని, అన్ని జాగ్రత్తలు పాటిస్తూ, ఏ విధమైన నిర్లక్ష్యాన్ని దరిచేరకుండా జాగ్రత్త వహించి సుఖ సంతోషాలతో ఉండాలని అభిలషించారు. అనంతరం సత్యభామ నరకాసురుని వధించిన రోజున దీపావళి జరుపుకుంటామని తెలియజేసే విద్యార్థుల నాటక రూప ప్రదర్శన ప్రేక్షకులను ఆకర్షించింది. ఈ కార్యక్రమంలో లార్డ్స్ డైరెక్టర్ సిద్దాల శ్రీలత, డీన్ సతీష్, లార్డ్స్ ఒలంపియాడ్ ప్రిన్సిపల్ బానూరు శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వేద పాఠశాలలో..

నవతెలంగాణ - హస్తినాపురం

హస్తినాపురం డివిజన్ పరిధిలోని వేద పాఠశాలలో బుధవారం దీపావళి పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించినట్టు పాఠశాల కరస్పాండెంట్ సంకల్ప్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన మనసుల్లో చీకటిని పాలద్రోలి, వెలుగులను నింపే పండగే దీపావళి అని అన్నారు. ప్రతి విద్యార్థి ఉన్నతంగా చదువుకుంటే సమాజంలో వారి తల్లీదండ్రుల గౌరవం పెరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ దీప, అధ్యాపకులు సురేష్, కృష్ణ, ప్రియాంక, స్వప్న, జై సూర్యతో పాటు సిబ్బంది బృందం పాల్గొన్నారు.

గార్బేజ్ వాల్నారేబుల్ పాయింట్ ల వద్ద దీపావళి వేడుకలు



నవతెలంగాణ-సిటీబ్యూరో

స్వచ్ఛ సర్వేక్షణ్ 2024 పురస్కరించుకుని, నగరంలో గార్బేజ్ వాల్నరేబుల్ పాయింట్‌ను తొలగించి, ఆ ప్రాంతాలను శుభ్రం చేసి, అక్కడ దీపావళి శుభాకాంక్షలతో బ్యానర్లు, వాల్ రైటింగ్ చేశారు. కొన్ని ప్రాంతాల్లో మహిళలు ముగ్గులు వేశారు. ప్రజలకు అవగాహన కల్పిస్తూ చెత్తను అక్కడ వేయకుండా ఉండేందుకు జీహెచ్ఎంసీ శానిటేషన్ సిబ్బంది ప్రత్యేక చర్యలు చేపట్టారు.



ఆడవారితో అసభ్యంగా ప్రవర్తిస్తే ఆటకట్టిస్తాం

- రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు



నవతెలంగాణ-హయత్‌నగర్

ఆడవారితో అసభ్యంగా ప్రవర్తిస్తే ఆటకట్టిస్తామని రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు హెచ్చరించారు. రాచకొండ ఉమెన్ సేఫ్టీ వింగ్, షీ టీమ్స్ ఆధ్వర్యంలో ఈవ్ టీజర్లకు రాచకొండ క్యాంప్ కార్యాలయంలో బుధవారం కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాచకొండ కమిషనరేట్ పరిధిలో మహిళలను, యువతులను వేధింపులకు గురి చేస్తున్న 71 (మేజర్స్-35, మైనర్స్-36) మందిని షీ టీమ్స్ పట్టుకున్నారని తెలిపారు..ఈ నెల 1వ తేదీ నుండి 15 వరకు 95 ఫిర్యాదులు అందినట్టు తెలిపారు.

అందిన ఫిర్యాదులలో..

ఫోన్ల ద్వారా వేధించినవి-24, సోషల్ మీడియా యాప్స్ ద్వారా - 32, నేరుగా వేధించినవి -39..వాటిలో క్రిమినల్ కేసులు-08, పెట్టి కేసులు-06, 61 మందికి కౌన్సిలింగ్ ఇచ్చామని విమెన్ సేఫ్టీ వింగ్ డీసీపీ ఉషా విశ్వనాథ్ తెలిపారు.

అవగాహన కార్యక్రమాలు..

ఈ నెల 1వ తేదీ నుండి 15వ తేదీ వరకు షీ టీమ్స్ రాచకొండ మొత్తం 42 అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, దాదాపు 10050 మందికి మహిళా చట్టాలు, వారి యొక్క హక్కులు, నేరాలు, జాగ్రత్తల గురించి వివరించి, అవగాహన కల్పించినట్టు తెలిపారు.

మెట్రో-రైల్ డెకాయ్ ఆపరేషన్స్

రాచకొండ షీ టీమ్స్ మెట్రో రైళ్లలో డెకాయ్ ఆపరేషన్సు నిర్వహించి, మహిళా కంపార్మెంట్ లోకి వెళ్ళి ప్రయాణిస్తున్న ఆరుగురు పురుషులను పట్టుకుని మెట్రో స్టేషన్ అధికారుల ద్వారా జరిమానా విధించినట్టు పేర్కొన్నారు.

మహిళలు వేధింపులకు గురి అయినప్పుడు వెంటనే షీ టీమ్స్‌ని, రాచకొండ వాట్సాప్ నెంబర్ 8712662111 ద్వారా లేదా ఆ ప్రాంత షీ టీమ్ అధికారుల నంబర్లు భువనగిరి ఏరియా- 8712662598, చౌటుప్పల్ ఏరియా - 8712662599, ఇబ్రాహీం పట్నం ఏరియా -8712662600, కుషాయిగూడ ఏరియా -8712662601, ఎల్బీనగర్ ఏరియా -8712662602, మల్కాజిగిరి ఏరియా-8712662603, వనస్థలిపురం ఏరియా -8712662604లకు నిర్భయంగా ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌స్పెక్టర్ ముని, అడ్మిన్ ఎస్ఐ రాజు, షీ టీమ్స్ సిబ్బంది, కౌన్సిలర్స్ తదితరులు పాల్గొన్నారు.

చాంద్రయాన్‌గుట్టలో ప్రత్యేక డ్రైవ్



నవతెలంగాణ- చంపాపేట్

చంద్రయాన్ గుట్ట డివిజన్ పరిధిలో బండ్లగూడ ట్రాఫిక్ పోలీసులు బుధవారం ప్రత్యేక డ్రైవ్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఆర్ఎస్ఐ యన్. రాఘవేందర్ మాట్లాడుతూ చంద్రయాన్‌గుట్ట నియోజకవర్గం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో ట్రాఫిక్ రద్దీ సృష్టిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డీసీపీ వెంకటేశ్వర్లు, ఏసీపీ లక్ష్మణ్, సీఐ శ్రీను నాయక్, ఎస్సై రాంబాబు, అక్బర్ షరీఫ్ ఆదేశం అనుసారంగా ఈ డ్రైవ్ నిర్వహించినట్టు తెలిపారు. 65 ఫోర్ వీలర్, 45 ద్విచక్ర వాహనాలు, 40 ఆటోలపై చలాన్లు విధించినట్టు పేర్కొన్నారు. పండ్ల బండ్ల వద్ద ట్రాఫిక్ ఇబ్బందుల ఫిర్యాదులు వస్తున్నాయని, దీనిపై కూడా ప్రత్యేక డ్రైవ్‌ను నిర్వహిస్తామని పేర్కొన్నారు. రాత్రి డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పది కేసులు నమోదు అయ్యాయని తెలిపారు. లైసెన్సు, హెల్మెంట్ లేకుండా వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే వాహనాలకు సంబంధించి ఇన్సూరెన్స్ ప్రతి సంవత్సరం విధిగా రెన్యువల్ చేయించుకోవాలన్నారు. ఉద్దేశపూర్వకంగా నెంబర్ ప్లేట్ కనిపించకుండా చేసినట్లయితే వాహన యజమానిపై మోటర్ వెహికల్ యాక్ట్ 129(2) రూ.2 వేలు వరకు జరిమానా లేదా నెల రోజులు జైలు శిక్ష పడే అవకాశం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీస్ మల్లయ్య, శివకుమార్, సురేందర్, లింగారెడ్డి, రమేష్, వెంకటయ్య, రాజా వర్ధన్ రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మధుయాష్కీ జోలికొస్తే..

సుధీర్ రెడ్డి భూ దందాలు తీస్తాం




బొంగు వెంకటేష్ గౌడ్

నవతెలంగాణ-హయత్‌నగర్

హయత్‌నగర్ కాంగ్రెస్ పార్టీ టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మెన్ మధు యాష్కీ జోలికి వస్తే..ఎల్బీనగర్ శాసన సభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి భూ దందాల చిట్టా విప్పుతామని డీసీసీ అధికార ప్రతినిధి బొంగు వెంకటేష్ గౌడ్ హెచ్చరించారు. ఈ మేరకు బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నీ భూ దందాలు, నీ అవినీతి కబ్జాలు ఎల్బీనగర్ నియోజకవర్గం ప్రజలకు తెలియదా అని ఎమ్మెల్యే సుధీర్ రెడ్డిని ప్రశ్నించారు. చెరువులు, కబ్జాలు ప్రభుత్వ భూములను కబ్జాలు చేయడం నీ తర్వాతనే ఎవరైన అని ఎద్దేవా చేశారు. ఐదు ఏండ్లు అధికారంలో ఉన్నది మీరే కదా..118జీవో ద్వారా బీఎన్‌రెడ్డి ప్రజలకు, సాగర్ కాంప్లెక్స్ కాలనీవాసులకు ఎందుకు న్యాయం చేయలేదని మండిపడ్డారు. అక్కడి ప్రజలు ఎన్నో ఏండ్లుగా ఇల్లు నిర్మించుకొని, రిజిస్ట్రేషన్లు కాక నానా అవస్థలు పడుతున్న విషయం మీకు తెలియదా? మీ ఆస్తులు కాపాడుకోవడం కోసం పూటకో పార్టీ మారే మీరు దొంగే దొంగ అన్నట్టుగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఉద్యమానికి సహకరించకుండా ఉద్యమకారులను అణిచివేసిన నీచమైన సంస్కృతి సుధీర్ రెడ్డిది కాదా అని ప్రశ్నించారు. అగ్గర్ బాగ్ కార్పొరేటర్‌గా రాజకీయ ప్రస్థానం ప్రారంభించినప్పుడు మీరు ఆస్తులు ఎంత? మూడు సార్లు ఎమ్మెల్యేగా, హుడా చైర్మెన్‌గా, మూసీ రివర్స్ అభివృద్ధి పేరిట వేల కోట్లు సంపాదించిన మీ ఆస్తులు ఎన్ని ఒకసారి ఆలోచన చేసుకోవాలని ఎమ్మెల్యేకు సవాలు విసిరారు. గుర్తించుకోండి.. ఇంకోసారి మధుయాష్కీ మీద వ్యక్తిగత ఆరోపణలు చేస్తే ఎల్బీనగర్ ప్రజలు మీకు కర్రుకాల్చి వాత పెడతారని హెచ్చరించారు. పూటకో పార్టీ మారే మీరు మధుయాష్కీ గౌడ్ మీద ఆరోపణలు చేస్తారా అని మండిపడ్డారు.

ఐఎస్‌సదన్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దుతా

కార్పొరేటర్ శ్వేతా మధుకర్ రెడ్డి



నవతెలంగాణ- చంపాపేట్

యాకుత్ పురా నియోజకవర్గం ఐఎస్‌సదన్ డివిజన్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దుతానని కార్పొరేటర్ జంగం శ్వేతా మధుకర్ రెడ్డి అన్నారు. ఐఎస్‌సదన్ డివిజన్ పరిధిలోని సింగరేణి ఆఫీసర్ కాలనీ పరిధిలోని భూలక్ష్మి ఆలయం గోశాల వద్ద రూ.4 లక్షలా 20వేలతో చేపట్టనున్న ఫుట్ పాత్ నిర్మాణ పనులను బుధవారం కార్పొరేటర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా ఉన్న ఫుట్ పాత్ సమస్య దీంతో పరిష్కారం అవుతుందని హర్షం వ్యక్తం చేశారు. నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. స్థానిక సమస్యలు ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కార్పొరేటర్ ప్రజలకు కోరారు. ఈ కార్యక్రమంలో భాగ్యనగర్ జిల్లా ఉపాధ్యక్షులు జంగం మధుకర్ రెడ్డి, ఆలయ కమిటీ అధ్యక్షుడు మోహన్ రెడ్డి, అరవింద్, సందీప్, సాగర్, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గ్లేని గాల్స్ హాస్పిటల్‌లో ఆపరేషన్ థియేటర్ ప్రారంభం

- సీఓఓ కరుణాకర్ రెడ్డి



నవతెలంగాణ- సీటీబ్యూరో

గ్లేని గల్స్ హాస్పిటల్‌లో ఆపరేషన్ థియేటర్ ప్రారంభిస్తున్నామని సీఓఓ కరుణాకర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా హాస్పిటల్ నందు కొత్త టెక్నాలజీతో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని రకాల ఎమర్జెన్సీ సర్వీసెస్24×7 వారి సేవలకు అందించడం కోసం నిరంతరం మా డాక్టర్ల బృందం పనిచేస్తున్నామని తెలిపారు. వస్తున్న మార్పులకు అనుగుణంగా కొత్త కొత్త టెక్నాలజీని అందిపుచ్చుకుంటూ సామాన్యులకు వైద్యం అందుబాటులో ఉండాలనే ఆలోచనతో మా డాక్టర్ బృందం నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నగేష్, హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పదవీ విరమణ



నవతెలంగాణ-హయత్‌నగర్

ప్రభుత్వ డిగ్రీ కళాశాల, హయత్‌నగర్ ప్రిన్సిపాల్ డా.కె. జ్యోత్స్నప్రభ పదవీ విరమణ చేస్తున్న సందర్భంగా.. కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు ప్రిన్సిపాల్ దంపతులను బుధవారం కళాశాల ఆవరణలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఇంజనీరింగ్ పూర్తి చేసి కూడా తెలుగు సాహిత్యం మీద అభిమానంతో ఎంఏ తెలుగు చేసి డిగ్రీ కళాశాలలో అధ్యాపకురాలిగా ఎంపికై అంచెలంచెలుగా ఎదుగుతూ ప్రిన్సిపాల్‌గా పదవీ విరమణ చేస్తున్నారని తెలియజేశారు. జ్యోత్స్నప్రభ పీహెచ్డీ పర్యవేక్షకులు ఆచార్య అనుమాండ్ల భూమయ్య మాట్లాడుతూ.. జ్యోత్స్నప్రభ గురువుల పట్ల ఎంతో గౌరవాన్ని చూపిస్తారని, తనమీద గౌరవంతో ఒక మంచి పుస్తకాన్ని రచించి తనకు అంకితం ఇచ్చారని గుర్తుచేశారు. ప్రస్తుత తెలుగు విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ఆచార్య వెలుదండ నిత్యానందరావు మాట్లాడుతూ..పీజీలో రెండు సంవత్సరాలు జూనియర్ అయిన జ్యోత్స్నప్రభ మంచి కవయిత్రి అని, కవితాహృదయం కల రచయిత్రి అని ప్రశంసించారు. కళాశాల విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్స్ ప్రొ. జి. యాదగిరి, ప్రొ. డీఎస్. రాజేందర్‌సింగ్ కళాశాలకు జ్యోత్స్నప్రభ చేసిన సేవలను కొనియాడారు. అనంతరం జ్యోత్స్నప్రభ మాట్లాడుతూ నాలుగు సంవత్సరాలు హయత్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌గా పనిచేసి పదవీ విరమణ చేయడం తనకెంతో సంతోషాన్ని, సంతృప్తిని ఇచ్చాయని తెలియజేశారు. ఇక్కడి సిబ్బంది తనకు ఎంతో సహాయ సహకారాలు అందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్స్, తెలుగు విశ్వవిద్యాలయం పూర్వ, ప్రస్తుత వైస్ ఛాన్సలర్స్, వివిధ కళాశాలల ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు, బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కుటుంబ సర్వే పారదర్శకంగా ఉండాలి

- మేయర్ పారిజాత నర్సింహారెడ్డి



నవతెలంగాణ-బడంగ్‌పేట్

మహిళలు నిర్వహించే ఇంటింటి సర్వే పారదర్శకంగా ఉండాలని మేయర్ పారిజాత నర్సింహారెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలోని ప్రజాభవన్‌లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటింటి కుటుంబ, సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే పట్ల చేపట్టే అంశాలను, వాటిని సేకరించే మహిళ గ్రూపు సభ్యుల కోసం ఏర్పాటు చేసిన శిక్షణా కార్యక్రమాన్ని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి, కమిషనర్ పి.సరస్వతి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో మహిళలు చేపట్టనున్న సర్వే పారదర్శకంగా ఉండాలన్నారు. ఇంటింటి సర్వే సంగ్రమంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఈఈ నర్సింహారాజు, టీపీఎస్ లాలప్ప, ఆర్వో వేణుగోపాల్ రెడ్డి, ఇంచార్జి మేనేజర్ నాగేశ్వరరావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పదవీ విరమణ పొందిన

27 మంది జీహెచ్ఎంసీ ఉద్యోగులకు ఆత్మీయ వీడ్కోలు



నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రతి ఉద్యోగికి తాము అందించిన సేవలతోనే గుర్తింపు లభిస్తుందని అడిషనల్ కమిషనర్ నళిని పద్మావతి అన్నారు. జీహెచ్ఎంసీ పరిధిలో వివిధ కేటగిరీలలో పనిచేసిన 27 మంది ఉద్యోగులకు ఉద్యోగ వయోపరిమితి పూర్తయిన నేపథ్యంలో జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో బుధవారం రిటైర్మెంట్ వీడ్కోలు సభను నిర్వహించి, వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జీహెచ్ఎంసీ అడిషనల్ కమిషనర్ (అడ్మిన్) నళిని పద్మావతి మాట్లాడుతూ ప్రతి ఉద్యోగికి రిటైర్మెంట్ అన్నది సహజమని, ఇది ఉద్యోగ రిటైర్మెంట్ మాత్రమేనని, తమ జీవన గమ్యంలో ఎలాంటి విరమణ ఉండదని ప్రతి ఉద్యోగి గమనించాలన్నారు. పదవీ విరమణ తర్వాత తమ ముందు జీవన ప్రణాళికను రూపొందించుకొని కుటుంబ సభ్యులతో ఆయురారోగ్యాలతో ఆనందంగా తమ జీవితాన్ని గడపాలని ఆమె కోరారు.

పేకాటరాయుళ్ల అరెస్ట్

రూ.60,900నగదు...

6 సెల్ ఫోన్లు స్వాధీనం

నవతెలంగాణ-హయత్‌నగర్

పేకాట ఆడుతూ ఏడుగురు పట్టుబడిన ఘటన ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం చోటు చేసుకుంది. ఇన్‌స్పెక్టర్ వినోద్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం..ఈ నెల 29న ప్రశాంత్ నగర్ రోడ్ నెంబర్ 3లో ఉన్న ఖాళీ భవనంలో పేకాట ఆడుతున్నట్లు విశ్వసనీయ సమాచారం అందింది. వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్న ఎస్ఓటీ పోలీసులు వారిని అరెస్ట్ చేసి ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్‌లో అప్పగించారు. ఉప్పల్‌కు చెందిన రావి నూతల రామ్, అదే ప్రాంతానికి చెందిన చిత్తారి కొండయ్య, ఎల్బీనగర్‌కు చెందిన గుంజి వెంకటేశ్వర్లు, ఎల్బీనగర్‌కు చెందిన కుంచాల శివ, సరూర్ నగర్‌కు చెందిన బత్తుల ప్రసాద్, శాలివాహన నగర్‌కు చెందిన తన్నీరు ఈశ్వర్ రావు, రామంతపూర్‌కు చెందిన చింత కుంట్ల యేసులు పట్టుబడినట్టు తెలిపారు. వారి వద్ద నుండి ఆరు సెల్ ఫోన్ లు, రూ. 60,900నగదును స్వాధీనం చేసుకుని వారిని రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

నవతెలంగాణ

6

హైదరాబాద్
HMDA

గురువారం | అక్టోబర్ 31, 2024 | www.navatelangana.com

లైంగికదాడికి పాల్పడిన నిందితులకు యావజ్జీవ కారాగార శిక్ష



నవతెలంగాణ-కంటోన్మెంట్

బాలికపై లైంగికదాడికి పాల్పడిన నిందితునికి యావజ్జీవ కారాగారా శిక్ష విధిస్తూ 12 మెట్రోపాలిటీ అడిషనల్ స్పెషల్ కోర్టు జడ్జి తీర్పును వెల్లడించారు బోయిన్‌పల్లి సీఐ లక్ష్మీనారాయణ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం బేగంపేట సింధు కాలనీ చెందిన బొగ్గుల సాయి (54)కి బాధిత బాలిక తండ్రికి సాన్నిహిత్యం ఉంది. ఈ క్రమంలో బాలికపై సాయి 2019లో పలు మార్లు లైంగికదాడికి పాల్పడ్డాడు. అయితే బాలిక భయంతో ఈ విషయం ఎవరికీ చెప్పలేదు. 2020 ఏప్రిల్‌లో బాలిక గర్భం దాల్చడంతో విషయం వెలుగులోకి వచ్చింది. దాంతో బాధిత కుటుంబం పోలీసులకు ఫిర్యాదు చేయగా వారు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. ఈ మేరకు కోర్టు విచారణ చేపట్టింది. బుధవారం 12 మెట్రోపాలిటింగ్ న్యాయమూర్తి అనిత తీర్పు నిస్తూ నిందితుడికి కఠిన కారాగార శిక్షతో పాటు రూ. 7 లక్షల బాధిత బాలికకు ఇవ్వాలని ఆదేశించారు.



కాంగ్రెస్ నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మైనారిటీ-సెల్ అధ్యక్షులు ఎండీ అంజాద్ పుట్టినరోజు సందర్భంగా కాంగ్రెస్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్ రెడ్డిని కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం హన్మంత్‌రెడ్డి ఆయనను సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. సీనియర్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు. నవతెలంగాణ-దుండిగల్

పాఠశాలల్లో ప్రహరీ క్లబ్‌లు

- మాదకద్రవ్యాల నివారణకు కమిటీలు
- హైదరాబాద్ జిల్లాలో 2262 ప్రభుత్వ, ప్రయివేట్ స్కూళ్లలో కమిటీలు
- విద్యార్థులు, ఉపాధ్యాయులు, పోలీస్ భాగస్వామ్యం



నవతెలంగాణ-సిటీబ్యూరో

గంజాయి, డ్రగ్స్‌లాంటి మాదకద్రవ్యాల వినియోగం వల్ల యువశక్తి పెడదారి పడుతోంది. యువతను మత్తులో ముంచి చిత్తు చేసే గంజాయి, డ్రగ్స్ అక్రమ వినియోగానికి అడ్డుకట్ట వేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది.. మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా ప్రచారం జరుగుతున్నా.. డ్రగ్స్ వినియోగం మాత్రం తగ్గడం లేదు. మరోవైపు ప్రభుత్వం రాష్ట్రాన్ని డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా మాదకద్రవ్యాల నియంత్రణకు వినూత్న చర్యలు చేపట్టింది. డ్రగ్స్ నియంత్రణలో విద్యార్థులను భాగస్వామ్యం చేసింది. ప్రభుత్వ, ప్రయివేట్ ఉన్నత పాఠశాలల్లో ఆరు నుంచి పదో తరగతి చదువుతున్న విద్యార్థులతో ప్రహరీ క్లబ్‌లు ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. విద్యాశాఖ ఆదేశాల మేరకు హైదరాబాద్ జిల్లాలోని పాఠశాలల్లో వీటిని ఏర్పాటు చేయాలని ఇప్పటికే పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు జిల్లా విద్యాశాఖ అధికారులు ఆదేశాలు జారీ చేయగా.. కమిటీల ఏర్పాటు ప్రక్రియ చాలా నెమ్మదిగా నడుస్తోందని సమాచారం.



రాష్ట్ర వ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టాలని ప్రభుత్వం అనుకున్నా.. ముందుగా పైలెట్ ప్రాజెక్టుగా హైదరాబాద్, సైబరాబాద్ ఏరియాల్లో చేయాలని నిర్ణయం తీసుకుంది. జిల్లాలో 2262 ప్రభుత్వ పాఠశాలలు, ఎయిడెడ్, ప్రయివేట్, కార్పొరేట్ పాఠశాలలున్నాయి. వీటిలో ఆరు నుంచి 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు సుమారు నాలుగు లక్షల నుంచి నాలుగున్నర లక్షల మంది వరకు ఉంటారు. వీరికి మత్తుపదార్థాల వల్ల జరిగే నష్టాలపై అవగాహన కల్పిస్తారు. తద్వారా పాఠశాలల్లో విద్యార్థులు డ్రగ్స్ వినియోగించకుండా చూడటం, వాటిని వినియోగించేవారిని గుర్తించి అవగాహన కల్పిస్తారు. పాఠశాలల చుట్టుపక్కల విక్రయాలు జరగకుండా.. పాఠశాలల్లోకి చేరకుండా, విద్యార్థులు మత్తులో చిక్కుకోకుండా క్లబ్‌లు చర్యలు చేపట్టనున్నాయి. మాదకద్రవ్యాలపై విద్యార్థులకు అవగాహన పెంపొందించడంతోపాటు నిరంతరం నిఘా పెంచనున్నారు. అంతేగాక ఈ ప్రహరీ క్లబ్‌ల ఏర్పాటు, వాటి పనితీరును పర్యవేక్షించేందుకు జిల్లా స్థాయిలో కో-ఆర్డినేటర్ కూడా పని చేస్తున్నారు. ఎప్పటికప్పుడూ ప్రహరీక్లబ్ పనితీరును పరిశీలిస్తారు. ప్రహరీక్లబ్ ప్రాముఖ్యత, మత్తు పదార్థాల నిషేదం ఆవశ్యకతపై పోలీసు, టీజీఏఎన్‌బీ ఆధ్వర్యంలో ఈనెల 23, 24, 25 తేదీల్లో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనికి జిల్లాలోని పలువురు విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సభ్యులుగా వీరే..

ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రయివేట్, కార్పొరేట్ పాఠశాలల్లో ఆరు నుంచి పదో తరగతి చదువుతున్న విద్యార్థులతో ప్రహరీ క్లబ్‌లను ఏర్పాటు చేయనున్నారు. ప్రహరీ క్లబ్స్ అధ్యక్షులుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యక్షులుగా సీనియర్ ఉపాధ్యాయులు, చైల్డ్ ఫ్రెండ్లీ టీచర్, ఎస్‌హెచ్‌జీ సభ్యులుగా ఆరు నుంచి పదో తరగతి వరకు ప్రతి తరగతి నుంచి ఇద్దరు పిల్లలను, వారి తల్లిదండ్రుల్లో ఒకరు, స్థానిక పోలీస్ స్టేషన్ నుంచి ఒక పోలీస్ సభ్యులుగా ఉంటారు. పాఠశాలలకు దగ్గరలో మత్తుపదార్థాలు వినియోగం, విక్రయం వంటివి జరిగితే వెంటనే పోలీసులకు సమాచారాన్ని అందిస్తారు. ఎవరైనా విద్యార్థులు మత్తుపదార్థాల బారిన పడినట్టు వారి దృష్టికి వస్తే కౌన్సెలింగ్ కూడా ఇస్తారు. ఈ కమిటీల్లోని సభ్యులు, పాఠశాలల్లోని విద్యార్థులకు 1908 టోల్ ఫ్రీ నంబర్‌కు కాల్ చేయడంపై అవగాహన కల్పిస్తారు.

అవగాహన ఇలా..

పాఠశాలల్లో కమిటీల ఏర్పాటు ప్రక్రియ జరుగుతోంది. జిల్లాలో కొన్ని ప్రభుత్వ స్కూళ్లలో తప్ప.. ప్రయివేట్‌లో వాటి ఊసెత్తడం లేదని తెలుస్తోంది. ఇటీవల జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఈ కమిటీల ఏర్పాటును స్పీడప్ చేయాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించడంతో... ప్రక్రియను వేగవంతం చేశారు. దీపావళి తర్వాత కమిటీల ఏర్పాటు వేగం కానుందని సంబంధిత అధికారి ఒకరు చెప్పారు. కమిటీల ఏర్పాటు పూర్తయిన తర్వాత పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈ కమిటీలు పాఠశాలల్లో డ్రగ్స్‌కు అలవాటు పడిన విద్యార్థులను గుర్తించడంతోపాటు వాటికి దూరంగా ఉండటానికి అవగాహన కల్పిస్తారు. మాదకద్రవ్యాలను సరఫరా చేయకుండా, వాటిని అమ్మకుండా, వినియోగించకుండా ఉండటానికి వారికి అమ్మకుండా, వినియోగించకుండా ఉండటానికి వారికి సున్నితంగా వివరించి అవగాహన కల్పించనున్నారు. డ్రగ్స్ విక్రయం, ఎవరైనా పాఠశాల పరిసరాల్లో విక్రయిస్తున్నట్టు అనుమానిస్తే వెంటనే అప్రమత్తమై పోలీసులకు సమాచారం అందించనున్నారు.



సమగ్ర కుటుంబ సర్వే పై శిక్షణ కార్యక్రమం

నవతెలంగాణ- జూబ్లీహిల్స్

యూసుఫ్ గూడా జీహెచ్‌ఎంసీ సర్కిల్ 19 శేర్లింగంపల్లి జోన్ పరిధిలో, బుధవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై ఎన్యుమరేటర్లకు పూర్తిస్థాయిలో శిక్షణ శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని యూసుఫ్ కూడా పోలీస్ లైన్‌లో గల మంజీరా ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. సర్కిల్ 19 డిప్యూటీ కమిషనర్ జెకియా సుల్తానా మాట్లాడుతూ ఎలాంటి లోపాలు లేకుండా, పొరపాట్లు జరగకుండా కుటుంబ యజమానులను స్వయంగా కలిసి అడిగి తెలుసుకుని, కావలసిన వివరాలు సేకరించాలని సూచించారు. సర్వేలో ఎలాంటి లోపాలు జరిగినా కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా సర్వే నిర్వహించాలని, నవంబర్ 4వ తారీఖు సోమవారం నుంచి ప్రతి ఒక్కరూ బాధ్యతగా సర్వే విజయవంతంగా పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీపీఓ వెంకటకష్టారావు ,ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ రాజకుమార్ ,డివిజన్ ఇంజనీర్ రాజు, బాబు చందర్, భారీగా ఎన్యుమ రేటర్లు పాల్గొన్నారు.



పార్ట్ టైమ్ లెక్చరర్‌ల సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-ఓయూ

తెలంగాణ ప్రభుత్వ విద్యాశాఖ కమిషన్ చైర్మెన్ ఎ.అకునూరి మురళీ, విద్యాశాఖ కమీషన్ మెంబర్ ప్రొ. కె.విశ్వేశ్వరరావు లను బుధవారం టీజీఏయూపీటీఏ రాష్ట్ర కార్యవర్గం కలిసింది. రాష్ట్రవ్యాప్తంగా పదమూడు యూనివర్సిటీలలో పని చేస్తున్న పార్ట్ టైం లెక్చరర్స్ సమస్యలను పరిష్కరించాలని కోరింది. అందుకు స్పందించిన చైర్మెన్, మెంబర్.. మీ సమస్యలను ప్రభుత్వం దష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీజేఏయూపీటీఏ గౌరవ అధ్యక్షులు డా. బి రవీందర్ గౌడ్. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. ఎర్రం నాగేంద్రం, ఉపాధ్యక్షుడు డా.ఎం. కుమారస్వామి. వర్కింగ్ ప్రెసిసింట్ డా. శ్రీలక్ష్మి రెడ్డి. డా.కిరణ్ గౌడ్,డా. మంచాల లింగ స్వామి, డా.పల్లవి, డా.మాధవి తదితరులు పాల్గొన్నారు.

అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ముకుంద రెడ్డి బాధ్యతల స్వీకరణ

నవతెలంగాణ-సిటీబ్యూరో



జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ముకుంద రెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిని మర్యాద పూర్వకంగా కలిసి పూలబోకే అందించారు. అదేవిధంగా తాజా బదిలీల్లో భాగంగా హైదరాబాద్ ఆర్డీవోగా రామకృష్ణ, సికింద్రాబాద్ ఆర్డీవోగా పి. సాయిరాం విధుల్లో చేరగా.. దానికిముందు జిల్లా కలెక్టర్‌ని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు పూలబోకే అందించారు.



నూతన కమిటీ సభ్యులను అభినందించిన కొలన్

నవతెలంగాణ - కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 131 డివిజన్, పద్మనగర్ ఫేస్ - 1 కాలనీ సంక్షేమ సంఘం నూతనంగా ఎన్నికవ్వగా కమిటీ సభ్యులు బుధవారం కాంగ్రెస్ పార్టీ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి కాలనీ అభివద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులకు ఆయన శాలువా కప్పి సత్కరించారు. సంక్షేమ సంఘాలతోనే కాలనీల అభివద్ధి సాధ్యమవుతుందని, కాలనీలో ఎటువంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని, కాలనీ అభివద్ధికి తాను కషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు సత్తిరెడ్డి, దయాకర్, ముత్యాలు, వెంకటేశ్వరరావు, శివ నాగిరెడ్డి, ఖాసీం పీరా, జై సింహా రెడ్డి ,శ్రీకాంత్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, ప్రసాద్, అరవింద్, సత్యం, క్రిష్టా రావ్, వేణుమోహన్, సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జాబ్ మేళాకు అనూహ్య స్పందన

నవతెలంగాణ - కూకట్ పల్లి



మ్యాజిక్ బస్సు ఫౌండేషన్, మూసాపేట్ వీర్ సావర్కర్ సేవ సమితి ఆధ్వర్యంలో, మూసాపేట్ వార్డ్ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన మెగా జాబ్ మేళ కార్యక్రమాన్ని స్థానిక కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు సరైన అవకాశాన్ని కల్పించే దిశగా ఈ జాబ్ మేళాని నిర్వహించడం సంతోషదాయకమన్నారు, దేశంలో యువతలో నైపుణ్యం లోపించకుండా, ఉండేందుకే ప్రధాని మోడీ స్కిల్ ఇండియా ఏర్పాటు చేశారన్నారు. ప్రతి ఒక్కరిలో ఏదో ఒక స్కిల్ ఉంటేనే మనం సక్సెస్ అవుతామని, ఆ దిశగా యువకులంతా ఆలోచన చేయాలన్నారు. మన చదువుకు సరిపడా ఉద్యోగాలు లేనప్పటికీ ప్రస్తుతానికి ఏ ఉద్యోగం దొరికితే ఆ ఉద్యోగంలో చేరి మీ కుటుంబానికి భారం కాకుండా, మీ వ్యక్తిగత ఖర్చులకు ఇబ్బంది లేకుండా ఈ ఉద్యోగం చేస్తూ మీరు అనుకునే గోల్‌కు చేరువ కావాలన్నారు. జాబ్ మేళా కు వచ్చిన 25 కంపెనీలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ జాబ్ మేళాలో పెద్ద ఎత్తునా పాల్గొన్న 466 మంది నిరుద్యోగులకు గాను 80 మంది ఉద్యోగాలు సాధించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పలు కంపెనీల హెచ్‌ఆర్ లు, మ్యాజిక్ బస్సు ఫౌండేషన్ హైదరాబాద్ ఇన్‌చార్జి ప్రేమ్, మహేందర్ ,వీర్ సావర్కర్ సేవా సమితి అధ్యక్షులు సంతోష్, విశాల్ , తేజ , బీజేపీ కూకట్పల్లి అసెంబ్లీ కన్వీనర్ శ్రీకర రావు , సీనియర్ నాయకులు మల్లేష్ గౌడ్, డాకయ్య , రాష్ట్ర డేటా సెల్ ఇన్‌చార్జి విజయ భవాని , ఎర్ర స్వామి తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితులకు నిత్యావసర సరుకులు పంపిణీ



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

అల్లాపూర్ డివిజన్‌లో వరద ముంపునకు గురైన వారికి లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ ఎమర్జెన్సీ గ్రాంట్‌తో చేయూతనందించింది. బుధవారం ఫౌండేషన్ వరద బాధితులకు దుప్పట్లు , నిత్యవసర సరుకుల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్, లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ డి . కోటేశ్వరరావు , రీజినల్ చైర్ పర్సన్ వి . శ్రీనివాసరావు , సెకండ్ వైస్ డిస్ట్రిక్ గవర్నర్ సురేష్ జగనేని, లయన్స్ క్లబ్ బంజారాహిల్స్ , లయన్స్ క్లబ్ ఆఫ్ మెగాసిటీ ప్రతినిధులు, కూకట్ పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ నాయ కులు కొల్లా శంకర్, బందారి ప్రసన్న ఆంజనేయులు, పులగం సుబ్బు తదితరులు పాల్గొన్నారు.

బాణసంచా పేలుస్తున్నారా జాగ్రత్త..

- భారీ పేలుడు టపాసుల వల్ల 16 నుంచి 40 సంవత్సరాల వారిలో వినికిడికి ప్రభావం
- డాక్టర్ సందీప్ దాచూరి



నవతెలంగాణ-బేగంపేట్

దీపావళి సందర్భంగా పేల్చే టపాసుల వల్ల వచ్చే ధ్వని ప్రభావం వల్ల వద్ధాప్యంలో వచ్చే వినికిడి లోపాల లాగానే ఈ లోపం వస్తుందని కిమ్స్ సన్ షైన్ హాస్పిటల్ కన్సల్టెంట్ ఈఎన్‌టీ, హెడ్ అండ్ నెక్ సర్జన్ డాక్టర్ సందీప్ దాచురి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కొంతమంది ఉద్యోగరీత్యా ఉపయోగించే హెడ్ ఫోన్స్, ఇయర్ ఫోన్స్, ఎంటర్టైన్మెంట్ కోసం వాడే డీజే, పబ్‌లలో సౌండ్ వల్ల కూడా వినికిడి లోపాలు రావచ్చని చెప్పారు. దీపావళి సందర్భంగా పేల్చే టపాసుల వల్ల ఎక్కువగా యుక్త వయసులో 16-40 సంవత్సరాల మధ్య వయసు గలవారు ప్రభావితం అవుతున్నారని తెలిపారు. మన చెవులు 80 డెసిబుల్స్ వరకు శబ్దాన్ని వినగలవని, అంతకుమించి శబ్దం చెవులకు చేరితే చెవి లోపల కాక్లియా అనే వినికిడికి ఉపయోగపడే ఆర్గాన్ దెబ్బతింటుందన్నారు. ఇంతమందిలో కర్ణభేరికి రంధ్రం పడడం, మరికొంతమందిలో శాశ్వతంగా చెవుడు వచ్చేందుకు దారితీస్తుందన్నారు. టపాసులు పేల్చినప్పుడు 100 డెసిబుల్స్ నుంచి 130 డెసిబుల్స్ వరకు శబ్దాలు వస్తాయని, బాణాసంచా కాల్చే సమయంలో ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. వినికిడి లోపం వస్తే ఆడియోమెట్రీ పరీక్ష ద్వారా గుర్తించి తగిన చికిత్స అందించవచ్చని, అయితే కోల్పోయిన వినికిడి శక్తిని తిరిగి తీసుకురావడం చాలా కష్టమని తెలిపారు.



పదవీ విరమణ పొందిన డీసీకి ఘన సన్మానం

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

మూసాపేట సర్కిల్ డిప్యూటీ కమిషనర్ రమేష్ పదవి విరమణ పొందిన సందర్భంగా బుధవారం కాంగ్రెస్ కూకట్ పల్లి నియోజకవర్గం ఏ బ్లాక్ అధ్యక్షులు డాక్టర్ పి నాగిరెడ్డి, కూకట్ పల్లి మున్సిపల్ మాజి వైస్ చైర్మన్ లక్ష్మయ్యలు వారికి ముందుగా కతజ్ఞతలు తెలియజేసి శాలువాతో సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ చాల రోజులు ఇక్కడ పనిచేసి స్థానిక నాయకులతో కలిసి పలు సమస్యలను పరిష్కరించి అందరి మన్ననలు పొందిన వారుగా రిటైర్మెంట్ అయిన మీరు అయూరారోగ్యాలతో కుటుంబ సభ్యులతో సంతోషంగా ఉండాలన్నారు. అరుణ్, అశ్లాం, కిట్టు, రహ్యూఫ్ తదితరుల పాల్గొన్నారు.

కూన శ్రీశైలం గౌడ్‌ను కలిసిన నాయకులు

నవతెలంగాణ - కుత్బుల్లాపూర్



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని పలువురు నాయకులు ప్రజాప్రతినిధులు పలు సంక్షేమ సంఘాల నాయకులు బుధవారం మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ సీనియర్ నేత కూన శ్రీశైలం గౌడ్‌ను వారి నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిసి పలు సమస్యలు ఆయనకు విన్నవించారు. వినతులు స్వీకరించిన ఆయన వాటి పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని, నియోజకవర్గంలోని సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారం కోసం సత్వర చర్యలు తీసుకుంటామన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధిపై రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఇన్‌చార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ద్వారా ప్రత్యేక నిధులు మంజూరు చేసి కాలనీలు బస్తీలు అభివృద్ధికి చర్యలు తీసుకుంటుందన్నారు. పలువురు పలు ఆహ్వాన పత్రికలు మాజీ ఎమ్మెల్యే కు అందజేశారు. ఈ కార్యక్రమంలో జగద్గిరిగుట్ట కార్పొరేటర్ జగన్, పలువురు నాయకులు, పలు సంక్షేమ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.



బీసీ సంక్షేమ సంఘం అధికార ప్రతినిధిగా ప్రదీప్ గౌడ్

నవతెలంగాణ-బంజారా హిల్స్

బీసీ సంక్షేమ సంఘం అధికార ప్రతినిధిగా ప్రదీప్ గౌడ్ నియమితులయ్యారు. ఈ మేరకు బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ చేతులమీదుగా అధికార ప్రతినిధి ప్రదీప్ గౌడ్, ఖమ్మం జిల్లా ఇన్‌చార్జిగా సోమేశ్వర్ కుమార్ గౌడ్లకు నియామక పత్రాలను అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. అభివద్ధి కోసం తాము కట్టుబడి ఉన్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వానికి, కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే, అగ్రనేత రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్లకు వచ్చేనెల 6 నుంచి బీసీ కులగలను చేపడుతున్న సందర్భంగా ధన్యవాదాలు తెలియజేశారు. రాష్ట్రంలోని అన్ని పార్టీలు మద్దతు తెలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు బీసీ నాయకులు పాల్గొన్నారు.

నిరుపేదలకు అన్నదానం చేయడం అభినందనీయం



- టీఎన్జీవోస్ కేంద్ర సంఘం అధ్యక్షులు మారం జగదీశ్వర్
- ముజీబ్ ఆధ్వర్యంలో 'ఎంఎన్‌జే' ఆస్పత్రిలో అన్నదానం

నవతెలంగాణ-సిటీబ్యూరో

అసద్ అన్వార్ మెమోరియల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, టీఎన్జీవోస్ కేంద్ర సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్.ఎం.హుస్సేని(ముజీబ్) ఆధ్వర్యంలో బుధవారం ఎంఎన్‌జే క్యాన్సర్ ఆస్పత్రిలో 600 నిరుపేద రోగుల సహాయకులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా టీఎన్జీవోస్ కేంద్ర సంఘం అధ్యక్షులు మారం జగదీశ్వర్, అసోసియేట్ అధ్యక్షులు కస్తూరి వెంకట్, సిటీ అధ్యక్షులు కె.శ్రీకాంత్, కేంద్ర సంఘం సభ్యులు బొలిగిద్ద శంకర్, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు కె.ఆర్.రాజ్ కుమార్, ఉపాధ్యక్షులు కుర్రాడి శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శి ఖాలేద్ అహ్మద్, ఏపీఆర్వో మహమ్మద్ వహీద్, ఆస్పత్రి అధ్యక్షులు బి.శివకుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మారం జగదీశ్వర్ మాట్లాడుతూ మనిషికి ఎంత డబ్బు ఉన్నా తిండి లేకుండా ఉండలేడని.. మరి ముఖ్యంగా క్యాన్సర్ ఆస్పత్రిలో దూర ప్రాంతాల నుంచి వస్తున్న నిరుపేద సహాయకులకు ముజీబ్ తన తల్లిదండ్రుల పేరు మీద అన్నదాన కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమన్నారు. ఇంత చక్కటి కార్యక్రమం నిర్వహిస్తున్న అసద్ అన్వార్ మెమోరియల్ ట్రస్ట్ సభ్యులకు ధన్యవాదాలు చెప్పారు.

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE R.R.DISTRICT AT HAYATHNAGAR.
O.S.NO. 502 of 2023.

Between;
S. Thirumalesh ...Plaintiff
AND
Mohd Hamed Ali ......Defendant

To, Mohd. Hamed Ali, S/o. Mohd Khader Ali,Aged about 64 yearn, Occ: Privat Employee, R/o H.No.223/2RT, Saidabad, Hyd, Present Address:H.No.18-13/8/A/350/A, Bandlagsuda, Hyd.

Please take notice that the Plaintiff herein filed the above suit against you for Perpetual Injunction. The above case is posted to **05-11-2024** for your appearance. Therefore your hereby informed to appear before the Hon'ble Junior Civil Judge, R.R. District, At: Hayathnagar, on **05-11-2024** at 10.30 A.M. either in person or through an Advocate, otherwise, the matter will be decided in your absence as exparte.

SCHEDULE OF PROPERTY

All that house pist beating No.96, adm.500 Sq. Yarda, in Sy Nos 226 situated at Amberpet Kalan Village Hayathnagar Hevenue Mandal, (Presently Abdullapur Met Mandal R.R.District, Under Pedda Amberpet Graziapanchayath and bounded by.**NORTH:** Plot No.95 **SOUTH:** Road. **EAST:** Rond **WEST:** Plot No. 97

(BY ORDER OF THE COURT)
Y.Bala Murali, Advocate
H.No. 20-116, Sharada Nagar Colony Dilsuch Nagar, Hyd.
Counsel for Plaintiff

IN THE COURT OF THE I ADDL. CHIEF JUDGE, CITY CIVIL COURT, AT: SECUNDERABAD
I.A.NO.1643 OF 2024
IN
O.S.NO.198 OF 2010

BETWEEN:
P.V.L.Narsimha Rao and another ...Petitioners/Plaintiffs.
AND
Smt.Pulla Jayashree ...Respondent/Defendant.

To:
Smt.Pulla Jayashree, W/o.Pulla Johnson, aged about 70yrs, Occ: Retired.Govt.Teacher, R/o.Door No.6-1-75, Kancharakunta, Hanmakonda, Warangal District AND also at Flat No.205, 3rd Floor Siri Towers, Beside HUDA Complex, Ameerpet, Hyderabad, TS. Cell No.9390121202.
(Sole Defendant)

The above named Petitioners Plaintiffs had filed the above IA.No. 1643 of 2024 IN O.S.No.198 of 2010 under Section 28 of Specific Relief Act R/w Sec 151 of CPC on the file of the Hon'ble 1 st Addl Chief Judge, City Civil Court, at: Secunderabad, The said suit IA. No.1643 of 2024 IN O.S.No.198 of 2010 is posted to 29-11-2024 for your appearance, before the said Hon'ble Court either in person or through an Advocate at 10-30 A.M. failing which the matter will be decided ex-parte.

(By order of the Court)
M/S.NAGA ANIL KUMAR, P.S.TEJAS
ADVOCATES FOR PLAINTIFF
(O): Flat No. 214, Lingapur House, Himayathnagar, Hyd-29, TS.
Cell: 9849240738, 8885264330

IN THE COURT OF THE HON'BLE II ADDL. DISTRICT JUDGE SANGAREDDY DISTRICT AT SANGAREDDY
A.S. No. 33 OF 2023

Between:
Begari Mahender ...Appellant/Plaintiff
AND
1. Begari Manemma and another ...Respondents/Defendants

NOTICE

To,
1. Begari Manemma W/o. late Mallesha, Age: 55 Yrs, Occ: House hold, R/o. H.No. 2-49, Kistareddypet village, Ameenpur Mandal, Sangareddy District.
2. G. Mahender Rao S/o. Raghavender Rao, Age: 37 Yrs, Occ: Business, R/o. Flat No. 313, Vevekanand Nagar, Kukatpally, Hyderabad-500 072.

Sir,

Please take notices that the Appellant filed the above Appeal against the judgment and decree passed by the Hon'ble Prl. Junior Civil Judge Sangareddy District at Sangareddy on 23rd June, 2023 in O.S No. 592 of 2020 against the respondents/defendants,. In which the Hon'ble court was pleased to order issue notices to you both and the above Appeal suit is posted on 05-11-2024 at 10-30 a.m. for your appearance, hence you both please appear before the Hon'ble court in person or through counsel without fail, otherwise above Appeal suit will be decided in your absence.

(By order of the court)
Sd/-
M. Narsimlu
Advocate
H.No. 12-193/A, Sri Nagar Colony Patancheru Town and Mandal, Sangareddy District. 9440477482
Date: 31-10-2024
Place:Sangareddy

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మేడ్చల్-మల్కాజిగిరి-ఉప్పల్
గురువారం | అక్టోబర్ 31, 2024 | www.navatelangana.com

ఫైర్ ఆక్సిడెంట్స్ కాకుండా చర్యలు తీసుకోవాలి

మేడ్చల్ జోన్ ఏసీపి:బి శ్రీనివాస్ రెడ్డి



నవతెలంగాణ- మేడ్చల్

బాణసంచా దుకాణదారులు ఎలాంటి ఫైర్ యాక్సిడెంట్స్ కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని మేడ్చల్ జోన్ ఏసీపీ బి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం మేడ్చల్ పట్టణంలో బాణాసంచి దుకాణదారులు ఏర్పాటు చేసుకున్న షాపులను సీఐ అద్దాని సత్యనారాయణతో కలసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనుమతులు తీసుకున్న బాణాసంచా దుకాణదారులు తగిన జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు.అనుమతులకు విరుద్ధంగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కేసులు నమోదు చేసి సామాగ్రిని సీజ్ చేస్తామని హెచ్చరించారు.

ఏఎస్‌రావు బయోపిక్ ప్రదర్శన



నవతెలంగాణ-కాప్రా

డాక్టర్ ఏఎస్ రావు విజ్ఞాన వేదిక, విజ్ఞాన దర్శిని తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం స్ఫూర్తి గ్రూప్ సంయుక్తంగా డాక్టర్ ఏఎస్‌రావు విజ్ఞానోత్సవాలలో భాగంగా బుధవారం భవానీ నగర్ కమ్యూనిటీ హాల్‌లో డాక్టర్ ఏఎస్‌రావు బయోపిక్ ప్రదర్శించారు. ఈ కార్యక్రమాన్ని స్ఫూర్తి గ్రూపు బాధ్యులు గొడుగు యాదగిరిరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా విజ్ఞానదర్శిని వ్యవస్థాపకులు టి. రమేష్ మాట్లాడుతూ.. డాక్టర్ ఏఎస్‌రావు కడు పేదరికంలో జన్మించి, వారాలు చేసుకుని చదువుకై తాపత్రయపడ్డారని చెప్పారు. ఆయన ఉన్నత చదువులు చదివి, అమెరికా స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీలో కూడా పట్టాను పొందారని తెలిపారు. అయినా అక్కడే స్థిరపడకుండా భారతదేశానికి వచ్చి ఎనలేని సేవ చేశారు అని చెప్పారు. దేశ స్వావలంబన కొరకు పట్టుదలతో కృషి చేశారన్నారు. ఎలక్ట్రానిక్స్ రంగంలో ప్రపంచంలోని భారతదేశానికి ఒక స్థానాన్ని కల్పించారని చెప్పారు. అంతేకాకుండా సాంకేతిక రంగాన్లే కాకుండా, విజ్ఞాన పరంగా సైంటిఫిక్ టెంపర్ ను ముందుకు తీసుకువచ్చారని చెప్పారు. డాక్టర్ ఏఎస్ రావు అడుగుజాడల్లో నడవాలని కోరారు. అంతకుముందు స్ఫూర్తి గ్రూపు నాయకులు కాలనీ అసోసియేషన్‌లో నాయకులు బి. రుక్కయ్య ఆహ్వానం పలికారు. కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు వి. శేఖర్ ప్రారంభ ఉపన్యాసం ఇస్తూ.. డాక్టర్ ఏఎస్ రావు ఈ ఏరియా అభివృద్ధి చెండంతో ప్రధాన భూమిక పోషించారని తెలిపారు. ఈసీఐఎల్ ఏర్పాటుతో చుట్టుపక్కల పరిశ్రమల అభివృద్ధి దోహదపడ్డారని చెప్పారు. అనంతరం డాక్టర్ ఏఎస్ రావు బయోపిక్ ను ప్రదర్శించారు. అందరూ ఆ డాక్యుమెంటరీ ఫిల్మ్ తమను చైతన్యపరిచిందని అన్నారు. ముఖ్యంగా చదువు పట్ల జ్ఞానాన్ని సంపాదించడం పట్ల ఆయన చేసిన కృషిని పొగిడారు. అధ్యక్షులు శేఖర్, రుక్కయ్య , త్రిమూర్తులు , హనుమంతరావు, భూపాల్ రెడ్డి, ఎస్ ఎస్ ఎన్ మూర్తి ,మల్లారెడ్డి , బోస్ , హనుమయ్య ,వెంకట్ రాజు ,సత్తి రెడ్డి , సదాలక్ష్మి, కస్తూరి, డాక్టర్ ఏఎస్ రావు బయోపిక్ గురించి ఎంతో ఉత్తేజితంగా ప్రసంగించారు. రుక్కయ్య వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది.

సమస్యలు పరిష్కరించాలని కమిషనర్‌కు వినతి

నవతెలంగాణ-శామీర్‌పేట

తమ సమస్యలను పరిష్కరించాలని తూంకుంట మున్సిపల్ పరిధిలోని శామీర్ పేట గ్రామస్తులు వార్డు కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. ముఖ్యంగా గ్రామంలో సీసీ కెమెరాలు పని చేయట్లేదని వాటిని రిపేర్ చేయించి అందుబాటులోకి తేవాలని కోరారు. రాజీవ్ రహదారి చౌరస్తా వద్ద ప్రజల సౌకర్యం కోసం సామాజిక టాయిలెట్స్ ఏర్పాటు చెయ్యాలని, మెయిన్ రోడ్డు ఆరెంజ్ బౌల్ నుండి కట్ట మైసమ్మ దేవాలయం వరకు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలన్నారు. వీధులలో శుభ్రత లోపించిందని దోమల నివారణకు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమస్యలను పరిష్కరించాలని గతంలో ప్రతేక అధికారి దృష్టికి తీసుకెళ్లినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీజీ వెంకటేష్



గౌడ్, ఇలియాస్ రాంచందర్, రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

సభ్యత్వ నమోదులో మేడ్చల్ జిల్లా ఫస్ట్



బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్

నాగారంలో మేడ్చల్ రూరల్ జిల్లా బీజేపీ సభ్యత సమీక్ష

నవతెలంగాణ-కీసర

బీజేపీ పటిష్టత కోసం పెద్ద ఎత్తున్న సభ్యత్వ నమోదు చేయాలని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ అన్నారు. బుధవారం నాగారం మున్సిపల్ పరిధిలో బీజేపీ జిల్లా అధ్యక్షులు పట్లోళ్ల విక్రమ్ రెడ్డి ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు పరిశీలన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ పార్టీ తన పాత రికార్డులను తానే తిరిగి రాస్తూ ప్రపంచంలోనే అతి పెద్ద పార్టీగా గుర్తింపు పొందిందన్నారు. స్వచ్ఛందంగా కార్యకర్తలు పార్టీ సభ్యత్వ నమోదు చేసుకోవడం అందులో క్రియాశీలక సభ్యత్వం పొందిన నాయకులు కూడా భారతీయ జనతా పార్టీ లోనే ప్రపంచ వ్యాప్తంగా ఎక్కువమంది సభ్యులు కలిగి ఉన్నారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ సభ్యత్వ నమోదు లో మొదటి స్థానంలో మేడ్చల్ జిల్లా ఉందని అందులో నాగారం మున్సిపాలిటీ ముందంజలో ఉందని తెలియజేశారు. నాగారం మున్సిపల్ చైర్మెన్ కౌకుంట్ల చంద్రారెడ్డి మాట్లాడుతూ ఇతర మున్సిపాలిటీల కంటే మొదటి స్థానంలో సభ్యత్వ నమోదు చేసేందుకు కార్యకర్తలతో కలిసి ముందంజలో ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పర్యవేక్షకులు అశోక్ , బీజేపీ రాష్ట్ర నాయకులు ఏనుగు సుదర్శన్ రెడ్డి , నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్ర రెడ్డి , మేడ్చల్ కన్వీనర్ అమర్ మోహన్ రెడ్డి , బుద్ధి శ్రీనివాస్ ,మునుగంటి సురేష్ ,జి.తిరుమల్ రెడ్డి ,అచ్చిని నర్సింహ్మా ,గొంగల మహేష్ , రవీందర్ రెడ్డి , తదితరులు పాల్గొన్నారు.

బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర కౌన్సిల్ ఎన్నిక



నవతెలంగాణ- సిటీబ్యూరో





బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర కౌన్సిల్ బుధవారం హైదరాబాద్ నగరం బషీర్‌బాగ్ ప్రెస్ క్లబ్‌లో జరిగిన బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర సదస్సులో నూతన రాష్ట్ర కౌన్సిల్ ఎన్నుకున్నారు. ఎన్నికకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు కూనం నేని సాంబశివరావు సహాయ కార్యదర్శి బాల మల్లేష్ రిటైర్డ్ ఐఏఎస్ టీచర్ల ప్రొఫెసర్ ప్రభంజన్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర కౌన్సిల్ ఎన్నుకున్నారు. రాష్ట్ర అధ్యక్షులుగా తాటిపాముల వెంకట్రాములు , ప్రధాన కార్యదర్శిగా ధూళిపాల ధనంజయ నాయుడు, కార్యనిర్వాహక అధ్యక్షుడిగా తాటి వెంకటేశ్వరరావు, ఉప ప్రధాన కార్యదర్శిగా నేదునూరి రాజమౌళి, ఉపాధ్యక్షులుగా రొయ్యల కృష్ణమూర్తి ,పల్నాటి యాదయ్య, కళ్లెం కృష్ణ, బాలయ్య యాదవ్, సిహెచ్. దశరథ్ ,బుచ్చన్న యాదవ్ సహాయ కార్యదర్శులుగా ఎల్ శ్రవణ్ కుమార్, పెరుగు కుమార్, ఏశాల అశోక్, బొడ్డుపల్లి కృష్ణ ,కే .ప్రమీల ,విజయుడు కోశాధికారిగా వనం సత్యనారాయణ మరో 55 మందితో రాష్ట్ర కౌన్సిల్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు వెంకట్రాములు ప్రకటించారు. కేంద్ర ప్రభుత్వం జనగణనలో కులగణన జరపాలని, చట్టసభల్లో 50 శాతం రిజర్వేషన్లు బీసీలకు కల్పించాలని ,కేంద్ర మంత్రివర్గంలో బీసీ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర కులగణన యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి స్థానిక సంస్థలలో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు పెంచి ఎన్నికలు జరపాలని, ఎన్నికల సందర్భంగా బీసీలకు ఇచ్చిన వాగ్దానాలు అమలు పరచాలని సదస్సు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ తీర్మానించిందన్నారు. డిమాండ్ల సాధనకై బీసీలంతా చైతన్యంతో సంఘటితమై సమైక్య పోరాటాలకు సంసిద్ధం కావాలని పిలుపునిచ్చినట్లు వెంకట్రాములు తెలిపారు.

క్యాట్ ఫలితాల్లో శ్రీచైతన్య విద్యార్థుల ప్రతిభ

ప్రిన్సిపాల్ విజయలక్ష్మి



నవతెలంగాణ-బడంగ్‌పేట్

ఇటీవల దేశవ్యాప్తంగా జరిగిన క్యాట్ (నాలెడ్జ్ అప్ట టెస్టు) ఒలంపియాడ్ పరిక్షల ఫలితాల్లో బడంగ్ పేట్‌లోని శ్రీచైతన్య పాఠశాల విద్యార్థులు తమ ప్రతిభ చాట్టారు. మొదటి లెవల్ పరీక్షల్లో 56మంది విద్యార్థులు విజేతలుగా నిలిచి రెండవ లెవల్ కు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ విజయలక్ష్మి తెలిపారు. బుధవారం పాఠశాలలో క్యాట్ ఫలితాల్లో ప్రతిభ చాటిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందచేసి వారిని అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ నేటి సమాజంలో మారుతున్న సాంకేతిక విద్యా విధానాలకు అనుగుణంగా క్రమ శిక్షణతో కూడిన విద్యను అందించటంలో శ్రీచైతన్య పాఠశాల ముందుంటుందన్నారు. ఇలాంటి పోటీలు విద్యార్థుల మేధోవికాసానికి ఎంతగానో సహకరిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మెన్ మల్లేపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, ఏ.జీ.ఎం.ఖాసీం అలీ, కో ఆర్డినేటర్ రమేష్, డీన్ మల్లికార్జున్, సి బ్యాచ్ ఇంచార్జి శ్రీనివాస్ ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
గురువారం | అక్టోబర్ 31, 2024 | www.navatelangana.com

నవంబర్ 18 నుంచి 20 వరకు బొడ్రాయి పునః ప్రతిష్ట



నవతెలంగాణ-అంబర్‌పేట:

అంబర్‌పేట దేవస్థాన సేవా సమితి ఆధ్వర్యంలో నవంబర్ 18 వ తేదీ నుంచి 20వ తేదీ వరకు అంబర్పేట బొడ్రాయి పునఃప్రతిష్ట కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు సేవా సమితి ప్రతినిధులు తెలిపారు. బుధవారం అంబర్‌పేట మహంకాళి దేవాలయంలో బొడ్రాయి ప్రతిష్ట కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సమితి ప్రధాన సలహాదారుడు కె. దుర్గా ప్రసాద్ రెడ్డి , అధ్యక్షుడు వై.శంకర్ గౌడ్, చైర్మన్ పంజాల జ్ఞానేశ్వరౌడ్, వైస్ చైర్మన్ గడ్డం లక్ష్మణ్ గౌడ్, అంబర్పేట బొడ్రాయి పునఃప్రతిష్ట నిర్మాణ కమిటి కన్వీనర్ సి.శ్రీనివాస్ ముదిరాజ్ తదితరులు మాట్లాడుతూ అంబర్‌పేట మెయిన్ రోడ్డులో ఉన్న బొడ్రాయి ఫ్లై ఓవర్ నిర్మాణం కిందకు రావడం జరిగిందని చెప్పారు. ఎప్పుడు బొడ్రాయికి వెలుతురు, సూర్య కిరణాలు పడాలని అందుకే బొడ్రాయిని వేరే పక్కనే ఉన్న స్థలంలో పునః ప్రతిష్టించడం జరుగుందని తెలిపారు. నవంబర్ 6వ తేదీన భూమి పూజ నిర్వహిస్తున్నామన్నారు. బొడ్రాయి పునఃప్రతిష్టను అత్యంత వైభవంగా నిర్వహించడానికి భక్తులు విరాళాలను అందజేశాయని కోరారు. ఈ కార్యక్రమంలో ఫైనాన్స్ కమిటీ కన్వీనర్ పి.గిరిధర్ గౌడ్, కార్యదర్శి చెంగలి సుధాకర్, కార్యనిర్వాహక కార్యదర్శి డి. కిషోర్, కోశాధికారి గడ్డం శ్రీధర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఈబీ-5 వీసా పెట్టుబడులపై టీ-హబ్‌లో సెమినార్



నవతెలంగాణ-సిటీబ్యూరో

అమెరికా పెట్టుబడుల కోసం జారీ చేసే ఈబీ-5 (ఎంప్లాయిమెంట్ బేస్డ్-5) గురించి వీఎస్పీ క్యాపిటల్‌లి టీ-హబ్‌లో సెమినార్ నిర్వహించింది. వీసా హెూల్డర్లు 20 మిలియన్ డాలర్ల విలువైన రియల్ ఎస్టేట్ ప్రాజెక్టులు, లగ్జరీ రెసిడెన్షియల్ ప్రాపర్టీస్, కమర్షియల్ రియల్ ఎస్టేట్ మార్కెట్‌లో ఇన్వెస్ట్ చేసి గ్రీన్ కార్డును పొందవచ్చు అని తెలిపింది. ఈ వీసాతో పెట్టుబడిదారులు వారి కుటుంబాలు వీఎస్పీ ప్రాజెక్టులో భాగం కావచ్చు అనీ, సుమారు రూ.7 కోట్లు ఇన్వెస్ట్ చేస్తే ఈబీ-5 వీసా పొందవచ్చు అని వీఎస్పీ క్యాపిటల్ చైర్మెన్ విక్రం సాగర్ పసాలా చెప్పారు. ప్యారడైజ్ గ్రూప్ మాజీ ప్రమోటర్ డాక్టర్ కజిమ్ వంటి వారు సహా పలువురు ఈబీ-5 ద్వారా అమెరికాలో ఇన్వెస్ట్ చేసి స్థిరపడ్డారని వివరించారు. అటార్నీ అబ్దుల్ ఈ సందర్భంగా వీసాపై ఇన్వెస్టర్లు అడిగిన ప్రశ్నలకు జవాబులు ఇచ్చి అమెరికాలోని సబర్బన్, డౌంటౌన్ ప్రాంతాల్లో రియాల్టీ, గ్రీన్ ఎనర్జీ, మైనింగ్, రిన్యేబుల్ సోర్సెస్, ఆయిల్ అండ్ మైనింగ్ వంటి సెక్టర్స్‌లో కూడా ఇన్వెస్ట్ చేయొచ్చని తెలిపారు. ఈ సెమినార్‌లో అబ్దుల్ ఆరిఫ్ (అటార్నీ), విక్రం సాగర్ (ఫౌండర్ కోర్ ట్రాకర్ అండ్ వీఎస్పీ క్యాపిటల్ ఇన్‌వెస్ట్‌మెంట్), శ్రీనివాస్ మర్రి (కళారాజ్ మీడియా అధినేత) కరుణాకర్ రెడ్డి, డా.ఖజిమ్ హిమాతి, తారిక్ అజ్మి, అబ్దుల్ రెహ్మాన్, విజయ్ రామరాజు పాల్గొన్నారు.

మార్కెట్లలో దీపావళి సందడి



నవతెలంగాణ-మలక్ పేట్

దీపావళి పండుగ పురస్కరించుకొని పట్టణాలలో సందడి వాతావరణం నెలకొంది.ప్రధాన విధుల వెంట దీపావళి టపాసుల విక్రయాలు జరుగుతున్నాయి. ప్రతి ఇంట లక్ష్మి దేవిని పూజించి దీపాలు వెలిగించడం ఆనవాయితీ.బొమ్మల కొలువులు ఏర్పాటు చేసి పూజలు చెయ్యటం ప్రత్యేకత. మందుగుండు రేట్లు పెరగటంతో పేద మధ్యతరగతి వారికి భారమైంది. చిన్నారులు ఆనందోత్సాహాలతో సామాగ్రిని కాలుస్తారు. మందుగోండి సామాగ్రి విక్రయించే చోట అధికారులు నిభందనలు పాటించేలా చర్యలు తీసుకొని ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

'ఏఐఎన్‌యూ' హైపర్‌టెన్షన్ క్లినిక్ ప్రారంభం



నాలుగో వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటు

నవతెలంగాణ-సిటీబ్యూరో

ఏషియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ నెఫ్రాలజీ అండ్ యూరాలజీ (ఏఐఎన్‌యూ) హైటెక్ సిటీ నాలుగో వార్షికోత్సవం సందర్భంగా కొత్తగా హైపర్‌టెన్షన్ క్లినిక్ ప్రారంభించారు. అధిక రక్తపోటుకు, దీర్ఘకాల మూత్రపిండాల వ్యాధికి, గుండె సమస్యలపై అవగాహన కల్పించేందుకు ఈ హైపర్‌టెన్షన్ క్లినిక్ ఒక కీలక ముందడుగు. ఈ సందర్భంగా ఏఐఎన్‌యూ హైటెక్ సిటీ శాఖ డైరెక్టర్, సీనియర్ కన్సల్టెంట్ యూరాలజిస్టు డాక్టర్ దీపక్ రాగూరి మాట్లాడుతూ "రక్తపోటు సమస్య బాగా పెరిగిపోతున్నది. ప్రారంభ దశలోనే నిర్ధారణ జరిగి, తగిన చికిత్స అందిస్తే.. రక్తపోటు ఎక్కువ కాకుండా చూసుకోవచ్చు. అది ఎక్కువకాలం కొనసాగితే మూత్రపిండాలు దెబ్బతింటాయి. "హైపర్ టెన్షన్ క్లినిక్" వెనుక ఉన్న ఆలోచన ముప్పు పొంచి ఉన్న ప్రజలకు రక్తపోటు విషయంలో పరీక్షలు చేయడం, ముందుగానే నిర్ధారించి, వారికి తగిన చికిత్స అందించడం. అనియంత్రిత రక్తపోటు వల్ల ప్రమాదాల్లో ఒకటి మూత్రపిండాల నష్టం అని ప్రజలకు అవగాహన కల్పించాలని మేం భావిస్తున్నాం. ఇది చాలా మందికి తెలియదు" అని చెప్పారు. సీనియర్ కన్సల్టెంట్ నెఫ్రాలజిస్టు డాక్టర్ కె.క్రాంతికుమార్ మాట్లాడుతూ "హైపర్ టెన్షన్ క్లినిక్స్ అనేది సమాజంలో హైబీపీ ముప్పును ఎదుర్కోవడానికి ఉద్దేశించిన ఒక కార్యక్రమం. ఇది ప్రారంభ దశలోనే రోగ నిర్ధారణ, రక్తపోటుతో సంబంధం ఉన్న సమస్యలను నివారించడంపై దష్టి పెడుతుంది" అన్నారు.

గోసాయిగూడలో 'గ్లోబల్ మెట్రస్' ప్రారంభం



నవతెలంగాణ-సిటీబ్యూరో

గ్లోబల్ మెట్రస్ హైదరాబాద్‌కు సమీపంలోని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా గోసాయిగూడ గ్రామంలో తమ మొదటి తయారీ సదుపాయాన్ని అధికారికంగా ప్రారంభించింది. ఈ ఆధునిక 40,000 చదరపు అడుగుల ఫ్యాక్టరీ సీలీ సంస్థ భారతీయ మార్కెట్ పట్ల ఉన్న దీర్ఘకాలిక నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. గచ్చిబౌలి హ్యత్ హెూటల్‌లో బుధవారం జరిగిన మీడియా సమావేశంలో సీలీ ఇండియా జనరల్ మేనేజర్ జీఎస్ఎస్ జగన్నాథ్ అతిథులును ఆహ్వానించారు. ఈ సందర్భంగా సీలీ బ్రాండ్ చరిత్రపై జార్జ్ డైయర్ మాట్లాడుతూ "ఈ గ్లోబల్ బ్రాండ్ 1881లో టెక్సాస్ రాష్ట్రంలోని సీలీ అనే పట్టణంలో ప్రారంభమైంది. 143 ఏండ్లుగా ప్రపంచవ్యాప్తంగా విస్తరించి ఉంది. ప్రస్తుతం సీలీ బ్రాండ్ అమెరికా, కెనడా, ఆస్ట్రేలియా, హాంకాంగ్, సింగపూర్, తైవాన్ సహా అనేక దేశాల్లో కార్యనిర్వహిస్తోంది. సీలీ మెట్రస్‌లు వేరు చేసిన వాటి సపోర్ట్, వెన్నెముకకు సరైన ఆర్థోపెడిక్ సపోర్ట్ కల్పించడం వంటి సౌకర్యాలతో రూపకల్పన చేయబడ్డాయి. భారత మార్కెట్లోకి ప్రవేశించడానికి ఉత్సాహంగా ఉన్నట్టు వెల్లడించారు. జగన్నాథ్ సీలీ ఆసియా బంద సభ్యులు, ప్రధాన రిటైల్, సరఫరా భాగస్వాముల జాతీయతలను గుర్తిస్తూ "సీలీ బ్రాండ్‌ను భారతదేశం వంటి డైనమిక్ మార్కెట్‌లో పెంచడం కోసం హైదరాబాద్‌లోని ఈ సదుపాయం కీలక పాత్ర పోషిస్తుంది. భారతదేశంలోని ప్రధాన నగరాల్లో తమ పంపిణీ జాలం విస్తరించేందుకు దీర్ఘకాలిక లక్ష్యంగా ఉంచుకున్నాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీలీ ఇంటర్నేషనల్ ఎగ్జిక్యూటివ్ చైర్మెన్, సీఈఓ సైమన్ డైయర్, సీలీ ఇంటర్నేషనల్ మేనేజింగ్ డైరెక్టర్ జార్జ్ డైయర్, టెంపుర్ సీలీ ఇంటర్నేషనల్ గ్లోబల్ బిజినెస్ ఈవీపీ డేవిడ్ మాంట్గొమరీ, టెంపుర్ సీలీ ఇంటర్నేషనల్ ఈవీపీ, సీఎఫ్ఓ భాస్కర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

సర్వే నిర్వహణ కోసం వివిధ అంశాలపై అవగాహన శిక్షణ శిబిరం

నవతెలంగాణ-అబ్దుల్లాపూర్ మెట్

అబ్దుల్లాపూర్ మెట్ మండల కేంద్రంలోని రైతు వేదిక ప్రాంగణంలో మండల అభివృద్ధి అధికారిని అధ్యక్షతన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, కుల గణనపై బుధవారం శిక్షణ శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో శ్రీవాణి మాట్లాడుతూ నవంబర్ 1 న నుంచి విడుతల వారీగా 75 అంశాలపై సుమారుగా 20 రోజులపాటు సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి, కులగణన పై ప్రతి కుటుంబం కు సంబందించిన వివరాలతో కూడిన సర్వే నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇట్టి సర్వే లో వివిధ శాఖల అధికారులు పాల్గొంటారు. సర్వే కు ప్రజలందరు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమం తహసీల్దార్ సుదర్శన్ రెడ్డి, ఎంపీ ఓ మధుసుదన్ చారి, ఏ ఎస్ ఓ, ఏపీ ఓ, పంచాయతీ కార్యదర్శులు, బిల్ కలెక్టర్ లు, వివిధ శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి దర్గా ఉత్సవాలు



నవతెలంగాణ-బడంగ్‌పేట్

నేటి నుంచి హజ్రత్ సయ్యద్ షర్ఫుద్దీన్ అలీ షా ఖలందర్ 24వ ఉర్సు ఉత్సవాలు జరగనున్నాయి. ఈ నెల 31 నుండి నవంబర్ 2వ తేదీవరకు నిర్వహించనున్నట్లు ముతవల్లి సయ్యద్ షా నూరుల్ హాక్ ఖలందర్ ఖిబ్లా అలియాస్ సయ్యద్ జాఫర్ అలీ తెలిపారు. బుధవారం ఉర్సు పోస్టర్‌ను ఆవిష్కరించారు. ప్రతి సంవత్సరం జల్ పల్లి మున్సిపాలిటీ పరిధిలోని న్యూ బాబానగర్ లోని దర్గాలో ఉర్సు ఉత్సవాలు కుల,మతాలకు అతీతంగా నిర్వహిస్తున్నామన్నారు. ఈ ఉత్సవానికి నగర నలుమూలల నుండేగాక వివిధ జిల్లాల నుండి భక్తులు తరలి వస్తారని, భక్తులు నిబంధనలు పాటించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానికులు సయ్యద్ ఆరీఫ్,చోటు భాయ్ తదితరులు పాల్గొన్నారు.

'బీజేపీని బూత్ స్థాయి నుంచి బలోపేతం చెయ్యాలి'



నవతెలంగాణ-అంబర్‌పేట

నగరంలో భారీగా సభ్యత్వాన్ని నమోదు చెయ్యించాలని బీజేపీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు డా. ఎన్. గౌతమ్ రావు పేర్కోన్నారు. బీజేపీ నగర కార్యాలయంలో నిర్వహించిన సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ సమావేశానికి గౌతమ్ రావు హాజరై మాట్లాడారు. బీజేపీని బూత్ స్థాయి నుండి బలోపేతం చెయ్యాలని పార్టీ శ్రేణులను కోరారు.రాష్ట్ర ఉపాధ్యక్షులు చింతల రామచంద్రారెడ్డి మాట్లాడుతూ జిల్లాలో అత్యధిక మంది క్రియాశీల సభ్యులుగా మారాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు, మాజీ మంత్రి కృష్ణ యాదవ్, మహంకాళి సికింద్రాబాద్ జిల్లా అధ్యక్షులు శ్యామ్ సుందర్ గౌడ్, వీరెల్లి చంద్రశేఖర్ తదితరులు పాల్గోన్నారు.

c m y k

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
గురువారం | అక్టోబర్ 31, 2024 | www.navatelangana.com

పోలీస్ అమర వీరుల దినోత్సవం సందర్భంగా బైక్ ర్యాలీ



నవతెలంగాణ-బడంగ్ పేట్

పోలీస్ అమర వీరుల దినోత్సవం సందర్భంగా ఈ నెల 21 నుండి 31వరకు వివిధ సామాజిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు మహేశ్వరం ఏసీపీ లక్ష్మీకాంత్ రెడ్డి అన్నారు.బుధవారం బాలాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసులు,యువకులతో కలసి మొదట బైకు ర్యాలీ నిర్వహించి అనంతరం వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో డీజీపీ రాచకొండ కమిషనర్ ఆదేశంతో వివిధ సామాజిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.అందులో రక్తదానం, వాహనాల తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు. శాంతి భద్రతలకు పరిరక్షణకు ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ ఎం.సుధాకర్,ఎస్సైలు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

'డబ్బుతో పరాచికాలు ఆడితే మహా మహులను సైతం కోలుకోలేని దెబ్బ కొడుతుంది'



లక్ష్మీ కటాక్షం పుస్తకం పై చర్చ

నవతెలంగాణ-సిటీబ్యూరో

డబ్బును గౌరవించాలి , డబ్బుతో పరాచికాలు ఆడితే మహా మహులను సైతం కోలుకోని విధంగా డబ్బు దెబ్బ కొడుతుంది అని లక్ష్మీ కటాక్షం - పుస్తక రచయిత , ఆర్ టి ఐ మాజీ కమిషనర్ బుద్దా మురళి అభిప్రాయం వ్యక్తం చేశారు. కూకట్ పల్లి లోని కె యస్ పి ట్రేడింగ్ కోచింగ్ ఇన్స్టిట్యూట్ లో లక్ష్మీ కటాక్షం పుస్తకం పై బుధవారం చర్చ నిర్వహించారు ... ఇన్స్టిట్యూట్ నిర్వాహకులు కె సుబ్రమణ్య ప్రసాద్ చర్చ నిర్వహించారు .. ఈ సందర్భంగా ఈ పుస్తక రచన ఉద్దేశాన్ని రచయిత మురళి వివరించారు . కాంతా రావు , సావిత్రి , చిత్తూరు నాగయ్య , కస్తూరి శివరావు, రాజబాబు , రాజనాల , గిరిజ వంటి హేమా హేమీలైన నటులు ఒకప్పుడు రాజభోగం అనుభవించి ముందు జాగ్రత్త లేక పోవడం వల్ల చివరి దశలో దుర్భర జీవితం గడిపారు అని ఒక్క సినిమా నటులే కాదు ప్రకాశం పంతులు వంటి రాజకీయ నాయకులు , చివరకు మొఘల్ చక్రవర్తి వారసులు సైతం డబ్బు విషయం లో చూపిన నిర్లక్ష్యం వల్ల దుర్భర జీవితం గడిపారని అలాంటి పరిస్థితి రాకుండా డబ్బు విషయంలో ఎలా జాగ్రత్తగా ఉండాలో , పొదుపు , ఇన్వెస్ట్ మెంట్ గురించి వివరించినట్టు తెలిపారు .. లక్ష్మీ కటాక్షం డబ్బు విషయంలో ఆలోచన రేకెత్తించే విధంగా ఉందని , మనీ మేనేజ్ మెంట్ గురించి ఎన్నో విషయాలు మంచి ప్రభావం చూపే విధంగా పుస్తకం ఉందని కెయస్ పి ఇన్స్టిట్యూట్ నిర్వాహకులు సుబ్రమణ్య ప్రసాద్ తెలిపారు ... పలువురు పుస్తకం పై తమ అభిప్రాయాలు వెల్లడించారు

నేటి యువతి సత్యభామలా ఉండాలి



- **వనితా భారత్ లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు జి.కృష్ణ వేణి**

నవతెలంగాణ-సిటీబ్యూరో

నేటి యువతి సత్యభామా వంటి లక్షణాలు ఉండాలని వనితా భారత్ లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు జి.కృష్ణ వేణి అన్నారు. నవభారత లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ముషీరాబాద్ ఎస్సీ బాలికల హాస్టల్‌లో బుధవారం దీపావళి పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సత్యభామా, పురాణాల లోని శక్తిమంతమైన ఒక సాహసికురాలని తెలిపారు. ఈ సందర్భంగా జి.కృష్ణవేణి, జ్యోతి రాజా, డా.హిప్నో పద్మా కమలాకర్ బాలికలకు దీపావళి మందులు అందజేసి శు భాకాంక్షలు తెలిపారు.ఆమె మాట్లాడుతూ సత్యభామలా నేటి యువతి ఎటువంటి అడ్డంకులైన అధిగమించగల శక్తిని పెంచుకోవాలి న్నారు.

క్లబ్ కోశాధికారి జ్యోతి రాజా మాట్లాడుతూ తన విలువలను అర్థం చేసుకొని, వాటిని కాపాడుకునే విధంగా బాలికలు ఉండాలన్నారు. సత్యభామ ఎలా ఉండేదో కథ ద్వారా తెలియజేశారు.విజ్ఞానం, విద్యకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. నవభారత లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు డా.హిప్నో పద్మా కమలాకర్ మాట్లాడుతూ సమాజంలోని అసమానతలపై అవగాహన కలిగి, వాటికి నిరసన తెలిపే ధైర్యం యువతకి ఉండాలన్నారు.కొత్త విషయాలను అన్వేషించే ఉత్సాహం, అవగాహన పెంచుకోవాలని సూచించారు.

సత్యభామా గుణాలను అనుసరించి, యువతికి శక్తి, ధైర్యం, సామాజిక బాధ్యతలు ఉంటే సమాజంలోమంచి మార్పు వస్తుందని తెలిపారు. అందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలిపి ఆరోజున శబ్దం లేని మందులు కాల్చి, జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అనంతరం స్వీట్స్ అందజేసి, బాలికలతో మందులు కాల్పించారు. ఈ కార్యక్రమంలో జ్యోతి రాజా, డా.హిప్నో పద్మా కమలాకర్, బాలికలు హాస్టల్ హెడ్ భానుప్రియ పాల్గొన్నారు.

ఖైరతాబాద్ సదర్‌కు

మంత్రి పొన్నం ప్రభాకర్ ఆహ్వానించిన నవయుగ యాదవ సంఘం



నవతెలంగాణ - బంజారా హిల్స్

ఖైరతాబాద్‌లో శుక్రవారం జరిగే సదర్ ఉత్సవాలు నవయుగ యాదవ సంఘం ఆధ్వర్యంలో బడా గణేష్ ప్రాంగణంలో సాయంత్రం ఏడు గంటల నుంచి నిర్వహించనున్నట్లు సంగంతో పాటు చౌదరి యాదయ్య యాదవ్ అండ్ బ్రదర్స్ తో కలిసి స్థానిక కార్పొరేటర్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పి విజయ రెడ్డి తెలిపారు.

బుధవారం సంఘ సభ్యులతో కలసి మంత్రుల నివాసంలో నగర ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ నూ మర్యాద పూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రిక అందజేసి మాట్లాడారు...గత ఆరు దశాబ్దాలుగా ఖైరతాబాద్లో నవయుగ యాదవ సంఘం,ఆధ్వర్యంలో ఖైరతాబాద్ మహాగణపతి ప్రాంగణంలో సదరు ఉత్సవాలను ఘనంగా జరిగాయి.ఈ ఈ సంవత్సరం సైతం మరింత ఘనంగా నిర్వహిస్తామని అందుకు అనుగుణమైన ప్రభుత్వ సహాయ సహకారాలు అందిస్తామనీ మంత్రి పొన్నం హామీ ఇచ్చినట్లు తెలిపారు.

ఖైరతాబాద్ మహాగణపతి ప్రాంగణం నుంచి రైల్వే గేట్ వరకు పెద్ద ఎత్తున సదరు ఉత్సవాలను నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు ఎం రాజు యాదవ్,ఎం మహేష్ యాదవ్,మల్లికార్జున యాదవ్, మధుకర్ యాదవ్, ప్రసాద్ యాదవ్, మనోజ్ యాదవులు బుధవారం ఖైరతాబాద్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వివరించారు.

ముఖ్య అతిథులుగా మంత్రి పొన్నం ప్రభాకర్, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్,ఎంపీ అనిల్ కుమార్ యాదవ్,మాజీ మంత్రి, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్,అంజన్ కుమార్ యాదవ్, మేయర్ గద్వాల విజయలక్ష్మి,మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, కార్పొరేటర్ విజయ రెడ్డిలు హాజరు కానున్నట్టు తెలిపారు.సాంప్రదాయపద్ధంగా నిర్వహించే ఈ సదరు ఉత్సవాలకు గోమాత ప్రత్యేక పూజ అనంతరం లైబ్రరీ చౌరస్తా నుంచి రైల్వే గేట్ వరకు పంజాగుట్ట, సోమాజిగూడ, ఆనంద్ నగర్ కాలనీ, చింతల బస్తి, ఖైరతాబాద్, దోమలగూడ, పురాణ పోల్ ప్రాంతాల నుంచి దున్నపోతులను అందంగా ముస్తాబు చేసి ఆటపాటలతో సదరు ఉత్సవాలకు హాజరవుతారని తెలిపారు. తెలంగాణ పోలీస్ శాఖ డీజే లను వాడవద్దని సూచించిన నేపథ్యంలో నవయుగ యాదవ సంఘం ఆధ్వర్యంలో సదరు ఉత్సవాల్లో పాల్గొనే నిర్వాహకులు ఈ గమనిక పాటించాల్సిందిగా కోరుతు పెద్ద ఎత్తున యాదవ సోదరులు, సోదరీమణులు, వివిధ ప్రాంతాల నుంచి సందర్శకులు భారీగా తరలిరానున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరికి యాదవ సంఘం ఆధ్వర్యంలో ఆహ్వానం పలుకుతున్నట్టు తెలిపారు.

బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌కు ఘన సన్మానం...



నవతెలంగాణ-బడంగ్ పేట్

మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో బుధవారం నూతన కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన పి.సరస్వతిని బీఆర్ ఎస్ పార్టీ కార్పోరేటర్లు, కోఆప్షన్ సభ్యులు బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రామిడి రాంరెడ్డి,ఫ్లోర్ లీడర్ సూర్ణగంటి అర్జున్ ఆధ్వర్యంలో కలిసి పూల మాలలు వేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో అన్ని డివిజన్ల అభివృద్ధికి సహకరించాలని కోరినట్లు తెలిపారు. అందుకు కమిషనర్ సానుకూలంగా స్పందించి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అన్ని డివిజన్లు అభివృద్ధికి సహకరించటం జరుగుతుందని హామీ ఇచ్చినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు.డిప్యూటీ ఫ్లోర్ లీడర్ యాతం పవన్ కుమార్ యాదవ్,కార్పొరేటర్లు పెద్ద బావి శ్రీనివాస్ రెడ్డి,ఏనుగు రామిరెడ్డి, పార్టీ నాయకులు పెద్ద బావి ఆనంద్ రెడ్డి, భీముడి జంగారెడ్డి, బోయపల్లి శేఖర్ రెడ్డి, అశోక్, ఖలీల్ పాషా కో ఆప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

c m y k

బిజినెస్

ఎగిసిన బంగారం దిగుమతులు

- ఆరు నెలల్లో 27 బిలియన్లకు చేరిక
- ఆర్‌బీఐ వద్ద పెరిగిన నిల్వలు



ముంబయి : భారతదేశ బంగారం దిగుమతులు అమాంతం పెరిగాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుంచి సెప్టెంబర్‌తో ముగిసిన ప్రథమార్థంలో ఏకంగా 21.78 శాతం పెరిగి 27 బిలియన్ డాలర్లు (దాదాపు రూ.23 లక్షల కోట్లు) విలువ చేసే పసిడి దిగుమతులు చోటు చేసుకున్నాయి. 2023-24లో ఇదే ఆరు నెలల కాలంలో 22.25 బిలియన్ల దిగుమతులు నమోదయ్యాయి. అమాంతం పెరిగిన దిగుమతులు భారత కరెంట్ ఖాతా లోటును మరింత పెంచనున్నాయి. గడిచిన ఆరు నెలల్లో వెండి దిగుమతులు కూడా భారీగానే 376.41 శాతం పెరిగి 2.3 బిలియన్లకు చేరాయి. 2023-24 ఇదే కాలంలో 480.65 మిలియన్ డాలర్ల దిగుమతుల చోటు చేసుకున్నాయి. పండుగల డిమాండ్ పసిడి, వెండి దిగుమతుల పెరుగుదలకు దోహదపడుతుందని పరిశ్రమల నిపుణుడు తెలిపారు.

దేశంలోని మొత్తం పసిడి దిగుమతుల్లో 40 శాతం వాటా స్విట్జర్లాండ్ నుంచి రావడం గమనార్హం. యుఎఇ నుంచి 16 శాతం, దక్షిణాఫ్రికా నుంచి 10 శాతం చొప్పున దిగుమతుల జరిగాయి. ప్రపంచంలో అత్యధిక బంగారం దిగుమతుల్లో చైనా అగ్రస్థానంలో ఉండగా.. భారత్ రెండో స్థానంలో ఉంది. బంగారం దిగుమతులు భారీగా పెరగడంతో 2024-25 ప్రథమార్థంలో భారత వాణిజ్య లోటు (ఎగమతులు, దిగుమతుల మధ్య వ్యత్యాసం) 137.44 బిలియన్ డాలర్లకు ఎగిసింది. గతేడాది ఇదే సమయంలో 119.24 బిలియన్ల లోటు చోటు చేసుకుంది. 2024 ఏప్రిల్-సెప్టెంబర్ కాలంలో అభరణాల ఎగుమతులు 10.89 శాతం తగ్గి 13.91 బిలియన్లుగా నమోదవడంతో.. ఈ రంగం వాణిజ్య లోటు 9.7 బిలియన్లకు పెరిగింది. బడ్జెట్‌లో బంగారం దిగుమతులపై కస్టమ్స్ డ్యూటీని 15 శాతం నుంచి 6 శాతానికి తగ్గించడంతో ఈ రంగం దిగుమతులు మరింత పెరిగాయి.

ఆర్‌బీఐ వద్ద 855 మెట్రిక్ టన్నుల పసిడి

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) వద్ద బంగారం నిల్వలు భారీగా పెరిగాయి. 2024 మార్చి నుంచి సెప్టెంబర్ మధ్య బ్యాంక్ ఆఫ్ ఇంగ్లండ్, బ్యాంక్ ఫర్ ఇంటర్నేషల్ సెటిల్‌మెంట్స్ నుంచి 102 టన్నుల బంగారాన్ని బదిలీ చేసుకుంది. దీంతో ఆర్‌బీఐ బంగారం నిల్వలు 855 మెట్రిక్ టన్నులకు చేరాయని ఆర్‌బీఐ తన నివేదికలో తెలిపింది. ఇందులో స్వదేశంలో 510.5 టన్నులు, బ్యాంక్ ఆఫ్ ఇంగ్లండ్, బ్యాంక్ ఫర్ ఇంటర్నేషనల్ సెటిల్‌మెంట్స్ వద్ద 324 మెట్రిక్ టన్నుల చొప్పున నిల్వ ఉంది. మరో 20.26 టన్నుల బంగారం డిపాజిట్ల రూపంలో తమ వద్ద ఉందని వెల్లడించింది. 2024 మార్చి ముగింపు నాటికి మొత్తం విదేశీ మారక నిల్వలలో బంగారం వాటా 8.15 శాతంగా ఉండగా.. సెప్టెంబర్ చివరి నాటికి దాదాపు 9.32 శాతానికి పెరిగింది.

కాస్ట్రోల్ ఇండియా ఎండీగా కేదార్ లేలే



హైదరాబాద్: ప్రముఖ లూబ్రికెంట్ తయారీదారు అయిన క్యాస్ట్రోల్ ఇండియా నూతన మేనేజింగ్ డైరెక్టర్‌గా కేదార్ లేలే నియమితులయ్యారు. నవంబర్ 1 నుంచి ఆయన బాధ్యతలు స్వీకరించనున్నారని ఆ కంపెనీ తెలిపింది. హిందుస్థాన్ యూనిలీవర్ లిమిటెడ్ (హెచ్‌యూఎల్)లో రెండు దశాబ్దాల సుదీర్ఘ కెరీర్ తర్వాత కేదార్ కాస్ట్రోల్‌లో చేరారు. హెచ్‌యూఎల్‌లో ఆయన చివరిగా కంపెనీకి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా పనిచేశారు. దక్షిణాసియాలోని సేల్స్ అండ్ కస్టమర్ డెవ లప్‌మెంట్‌కు బాధ్యత వహించారు. సంస్థను వృద్ధిలో నడిపించడంలో అతని అపార అనుభవం తమ సంస్థకు కలిసి రానుందని కాస్ట్రోల్ ఇండియా లిమిటెడ్ చైర్మెన్ రాకేష్ మఖిజా పేర్కొన్నారు.

బ్యాంకింగ్, ఫార్మా షేర్లలో ఒత్తిడి

సెన్సెక్స్ 427 పాయింట్ల పతనం

ముంబయి : దేశీయ స్టాక్ మార్కెట్లలో ఒత్తిడి కొనసాగుతోంది. బ్యాంకింగ్, ఫార్మా రంగాల్లో అమ్మకాల వెల్లువతో బుధవారం నష్టాలను చవి చూశాయి. సెన్సెక్స్ 80వేల దిగువకు పడిపోయింది. అంతర్జాతీయ మార్కెట్లలోని ప్రతికూలతలకు తోడు దేశీయంగా ఎలాంటి సానుకూలతలు కానరాకపోవడంతో రోజంతా ఒడిదుడుకులను ఎదుర్కొన్నాయి. ఈ నేపథ్యంలో సెన్సెక్స్ 426.85 పాయింట్లు పతనమై 79,942.18కు పడిపోయింది. ఎన్ఎస్ఈ నిఫ్టీ 126 పాయింట్లు పతనమై 24,341 వద్ద ముగిసింది. ఉదయం నష్టాల్లో మొదలైన సూచీలు.. ఏ దశలోనూ కోలుకోలేదు. దాదాపు 2,787 షేర్లు లాభాల్లో కొనసాగగా.. 978 షేర్లు పతనమయ్యాయి. నిఫ్టీలో సిప్లా, శ్రీరామ్ ఫైనాన్స్, హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్, ట్రెంట్, ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్ సూచీలు అధికంగా నష్టపోయిన వాటిలో ఉన్నాయి. అదానీ ఎంటర్‌ప్రైజెస్, టాటా కన్స్యూమర్, హీరో మోటోకార్ప్, బ్రిటానియా ఇండస్ట్రీస్, మారుతీ సుజుకీ లాభపడ్డాయి. ఎఫ్ఎంసీజీ, క్యాపిటల్ గూడ్స్, మీడియా రంగాలు వరుసగా 0.5 నుంచి 2 శాతం పెరిగాయి. బ్యాంక్, ఫార్మా, ఐటీ ఒకశాతం వరకు పతనమయ్యాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్ ఇండెక్స్ యథాతథంగా ముగియగా, స్మాల్‌క్యాప్ ఇండెక్స్ 1.5 శాతం పెరిగింది.

అమృతాంజన్ కార్యకలపాల విస్తరణ

హైదరాబాద్ : హెల్త్‌కేర్ అండ్ వెల్‌నెస్ రంగంలోని అమృతాంజన్ హెల్త్‌కేర్ తమ కార్యకలాపాలను విస్తరిస్తున్నట్టు ప్రకటించింది. విజయవాడలో తమ మొదటి ఫిజికల్ స్టోర్ 'వరల్డ్ ఆఫ్ అమృతాంజన్'ని ప్రారంభిస్తున్నట్టు ప్రకటించింది. ఈ కొత్త స్టోర్ కంపెనీ విస్తరణలో మరో ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుందని ఆ కంపెనీ చైర్మెన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ (సీఎండీ) ఎస్ శంభు ప్రసాద్ తెలిపారు. ఇది తమ వినియోగదారులకు తమ నమ్మకమైన శ్రేణీ ఉత్పత్తులను తీసుకురావాలనే నిబద్ధతను ప్రదర్శిస్తుందన్నారు. ఇతర వ్యూహాత్మక ప్రదేశాలలోనూ కొత్త స్టోర్‌లను ప్రారంభించే యోచనలో ఉన్నామన్నారు.

అమేజాన్ ఫ్రెష్ లో దీపావళి సూపర్ వేల్యూ డేస్

బెంగళూరు: దీపాల పండగ నేపథ్యంలో, అమేజాన్ ఫ్రెష్ 1 నుండి 7 నవంబర్ 2024 వరకు ఫెస్టివ్ సూపర్ వేల్యూ డేస్ని అందిస్తోంది. వివిధ ఆదాలతో గొప్ప డీల్స్ అందిస్తోంది. సంప్రదాయబద్ధమైన మిఠాయిలు, తాజా పండ్లు, కూరగాయలు, స్నాక్స్, పానియాలు, మిఠాయిలు, నిత్యావసరాలు సహా విస్తృత శ్రేణి ఉత్పత్తులపై 45% వరకు తగ్గింపును అందిస్తోంది. సమయానికి సౌకర్యవంతమైన ఇంట ముంగిట డెలివరీలతో ఆశీర్వాద్ బికాజీ, పార్లే, దావత్, టాటా సంపన్, డెట్టాల్ వంటి నమ్మకమైన బ్రాండ్స్ కోసం అమేజాన్ ఫ్రెషై షాపింగ్ చేసి సులభంగా సంబరాలు చేసుకోవచ్చు. ప్రైమ్ సభ్యులు అమేజాన్ ఫ్రెష్ ఫెస్టివ్ సూపర్ వేల్యూ డేస్తో అతుల్యమైన ఆదాల ప్రయోజనాలను అత్యధికంగా పొందవచ్చు. ఇప్పటికే ప్రైమ్ కస్టమర్లుగా ఉన్న వారు 45% వరకు తగ్గింపును, ఫ్లాట్ రూ.300 క్యాష్ బాక్కు, ఉచిత డెలివరీలు, పండ్లు, కూరగాయలపై అదనంగా రూ.50 క్యాష్ బాక్ 1 నుండి 3 నవంబర్ వరకు పొందవచ్చు.

రైతులకు గోద్రెజ్ రాషిన్బాన్ భరోసా



హైదరాబాద్: మిరప మొక్కలో కీలకమైన ఆర్థిక భాగమైనందున, మిరప సాగులో పువ్వులు విజయానికి అత్యంత కీలకం. ఈ కీలకమైన వాస్తవాన్ని గుర్తించి, ఈ కీలకమైన మొక్కల నిర్మాణాలను రక్షించే శాస్త్రీయ పరిష్కారాలను రైతులు స్వీకరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. పూత సమయం అంటే రాషిన్బాన్ సమయం అని జీఏవీఎల్, క్రాప్ ప్రొటెక్షన్ బిజినెస్ - సీఈఓ ఎన్ కె రాజవేలు పేర్కొన్నారు. పురుగుమందుల అశాస్త్రీయ కలయికలు పంటలను, పర్యావరణాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తాయి. ఇది పంట దిగుబడిని ప్రభావితం చేయడమే కాకుండా వారి పొలాల సున్నితమైన పర్యావరణ సమతుల్యతను కూడా దెబ్బతీస్తుంది. ఈ సమస్యలను రాషినా న్ పరిష్కరిస్తుంది. పంట నాటిన 45-75 రోజుల వద్ద రాషిన్బన్ ఉపయోగించినప్పుడు, సమర్థవంతమైన పరిష్కారాన్ని అందిస్తుంది. ఇది ఒక సారి వినియోగిస్తేనే తామర పురుగు (త్రిప్స్), లెపిడోప్టెరాన్స్, పచ్చ దోమ (హాప్పర్స్), నల్లి (మైట్స్)తో సహా అనేక రకాల కీటకాలను నాశనం చేస్తుంది.

మెరిల్ తయారీ కేంద్రాన్ని ప్రారంభించిన ప్రధాని

అహ్మదాబాద్ : గ్లోబల్ మెడ్‌టెక్ కంపెనీ మెరిల్ పీఎల్ఐ పథకం కింద ఏర్పాటు చేసిన అధునాతన తయారీ కేంద్రాన్ని ప్రధాని నరేంద్ర మోడీ వర్చ్యువల్‌గా ప్రారంభించారు. వాపిలోని మెరిల్ ప్రధాన కార్యాలయంలో జరిగిన ఈ ప్రారంభోత్సవానికి ప్రధాని సహా ఆ రాష్ట్ర సీఎం భూపేందర్‌భాయ్ పటేల్ హాజరయ్యారని ఆ కంపెనీ తెలిపింది. భారత్‌లో ఇప్పటి వరకు రూ.1,400 కోట్లకు పైగా పెట్టుబడులు పెట్టామని మెరిల్ తెలిపింది.

హారిస్ వైపే భారతీయ అమెరికన్ల మొగ్గు

- 2020తో పోలిస్తే తగ్గిన మద్దతు
- తాజా సర్వేలో వెల్లడి



వాషింగ్టన్ : డెమొక్రటిక్ పార్టీ అభ్యర్థి కమలా హారిస్‌వైపే భారతీయ అమెరికన్లు మొగ్గు చూపుతున్నారని తాజా సర్వేలో వెల్లడైంది. 61 శాతం మంది హారిస్‌కే ఓటు వేయాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. 31 శాతం మంది ట్రంప్‌కు మద్దతిస్తున్నారు. యుగవ్‌తో కలిసి కార్నేజ్ ఎండోమెంట్ ఫర్ ఇంటర్నేషనల్ పీస్ నిర్వహించిన ఇండియన్ అమెరికన్ యాటిట్యూడ్స్ సర్వే (ఐఎఎఎస్) 2024లో ఈ విషయాలు వెల్లడయ్యాయి. ఈ సర్వే వివరాలను సోమవారం ప్రచురించారు. అయితే డెమొక్రాట్లకు ఆందోళన కలిగించే అంశాలు కూడా కొన్ని వున్నాయి.

2020తో పోలిస్తే డెమొక్రటిక్ అభ్యర్థికి భారతీయ అమెరికన్ల మద్దతు కొంచెం తగ్గిందనే చెప్పాల్సి వస్తుందని సర్వే పేర్కొంటోంది. ఆనాడు 68శాతం మంది జో బైడెన్‌కు మద్దతిచ్చారు. ఇప్పుడు డెమొక్రటిక్ పార్టీకి మద్దతు 61 శాతానికి పడిపోయింది. అలాగే నాలుగేళ్ళ నాడు ట్రంప్‌కు 22 శాతమే మద్దతు రాగా, ఇప్పుడు అది 31 శాతానికి పెరిగింది. తాము డెమొక్రాట్లమని చెప్పుకునే ఇండియన్ అమెరికన్స్ సంఖ్య కూడా 56 శాతం నండి 47 శాతానికి క్షీణించింది. అలాగే డెమొక్రాట్లవైపు మొగ్గుచూపే వారి సంఖ్య కూడా 66 శాతం నుండి 57 శాతానికి పడిపోయింది.

40 ఏళ్లలోపు వయస్సు వున్న ఇండియన్ అమెరికన్ పురుషుల్లో 48 శాతం మంది ట్రంప్‌తో వున్నారు. హారిస్ వైపు 44 శాతం మందే వున్నారు. అమెరికా ఎన్నికల చరిత్రలో రిపబ్లికన్ అభ్యర్థికి యువ భారతీయ పురుషులు మద్దతు పెరగడం ఇదే మొట్టమొదటిసారి. భారత్‌లో జన్మించి, అమెరికాలో స్థిరపడిన వారితో పోల్చుకుంటే అమెరికాలో జన్మించిన భారతీయ సంతతి వర్గాల్లో కూడా ట్రంప్‌కే మద్దతు ఎక్కువగా వుంది.

ఇండియన్ అమెరికన్ ఓటర్లలో దేశ ఆర్థిక పరిస్థితుల పట్ల ఆందోళనల తర్వాత రెండో ప్రధానమైన అంశంగా అబార్షన్ హక్కులు వుంది. డెమొక్రటిక్ పార్టీ కీలక ప్రచారంశం కూడా ఇదే. ట్రంప్‌కు వున్న మద్దతుతో పోల్చుకుంటే అన్ని వయస్సుల మహిళా ఓటర్లు కూడా హారిస్ వైపే మొగ్గు చూపుతున్నారని సర్వే వెల్లడిస్తోంది. అలాగే పురుషుల్లో కూడా ఈ చీలిక కనిపిస్తోంది. వృద్ధులైన ఓటర్లు హారిస్‌కే మద్దతిస్తున్నారు. నాలుగేళ్ళనాటితో పోల్చుకుంటే దేశీ ఓటర్లు కూడా ఎక్కువమంది వామపక్షం వైపు మొగ్గు చూపుతున్నారు.

జాన్స్ హాప్కిన్స్ యూనివర్శిటీకి చెందిన దేవేష్ కపూర్, కార్నేజ్ ఎండోమెంట్‌కి చెందిన మిలాన్ వైష్ణవ్, అమెరికన్ యూనివర్శిటీకి చెందిన సుమిత్రా బదరినాథన్‌లు ఈ సర్వే నిర్వహించారు. సెప్టెంబరు రెండో వారం నుండి అక్టోబరు రెండో వారం వరకు 714 మంది ఇండియన్ అమెరికన్‌లను వీరు సర్వే చేశారు. 2020లో కూడా ఇదే రీతిలో సర్వే జరిగింది. ఇండియన్ అమెరికన్స్‌లో రాజకీయ, సామాజిక వైఖరులను పరిశీలించే రీతిలో జరిగిన మొట్టమొదటి సర్వే అది. హారిస్‌కు మద్దతిస్తున్న వారిలో మొదటి స్థానంలో ఆఫ్రికన్ అమెరికన్స్ వున్నారు. వీరు 77 శాతంగా వున్నారు. ఆ తర్వాత ఇండియన్ అమెరికన్స్ 61 శాతంగా వున్నారు. 58 శాతం మంది హిస్పానిక్స్, 41 శాతంమంది శ్వేత జాతీయుల మద్దతు హారిస్‌కు వుంది. అలాగే వామపక్ష భావజాలం వైపు మొగ్గు చూపుతున్న వారిలో హారిస్‌కు మద్దతిచ్చే వారి సంఖ్య 47 నుండి 55 శాతానికి పెరిగింది.

దేశవ్యాప్తంగా 52లక్షల మంది భారతీయ మూలాలు కలిగిన వారు అమెరికాలో వున్నారు. వారిలో 26లక్షల మంది అమెరికన్ పౌరులు గానే సర్వే అంచనా వేసింది. అమెరికాలో రెండో అతిపెద్ద వలస సమూహంగా ఇండియన్ అమెరికన్స్ వున్నారు. మొదటి స్థానం మెక్సికన్ అమెరికన్స్. ఈ నేపథ్యంలో ఇండియన్ అమెరికన్స్ కీలకమైన ఓటింగ్ సమూహంగా మారారు. వీరిలో 96శాతంమంది ఓటర్లే. వారి ప్రధాన ఆదాయం వార్షికంగా 1,53,000 డాలర్లుగా వుంది. అంటే జాతీయ సగటుకన్నా రెట్టింపు అని సర్వే పేర్కొంది. వారి రాజకీయ ప్రభావం కూడా పరిగణనలోకి తీసకునే రీతిలోనే వుంది. హారిస్ నామినేషన్ సమయంలో ఆ అంశం బాగా కనిపించింది. ఆర్థిక, వ్యాపార, విద్యా, వైద్య రంగాల్లో కూడా వీరు వుండడంతో ప్రజా జీవనంలో వారి ప్రాబల్యం ఎక్కువగానే వుంది. పైగా దోలాయమానం అధికంగా వుండే రాష్ట్రాల్లో వీరు ప్రధానంగా వుండడం మరో కీలకాంశం.

భారత్‌లో ప్రమాదకరమైన, కష్టతరమైన ఆర్థిక పరిస్థితి : జైరాం రమేష్

న్యూఢిల్లీ : భారత్ చాలా సంవత్సరాలుగా అత్యంత ప్రమాదకరమైన, కష్టతరమైన ఆర్థిక పరిస్థితిలో ఉందని కాంగ్రెస్ పేర్కొంది. వేతనాల్లో అనిశ్చితి, ద్రవ్యోల్బణం మరియు అసమానతలు దేశంలో వినియోగ వృద్ధిని దెబ్బతీస్తున్నాయని తెలిపింది. ఈ చెక్‌పాయింట్లను సీరియస్‌గా తీసుకోకుంటే రాబోయే సంవత్సరాలలో వృద్ధిని అడ్డుకుంటాయని కాంగ్రెస్ కమ్యూనికేషన్ ప్రతినిధి జైరాం రమేష్ పేర్కొన్నారు.

గత మూడు దశాబ్దాలుగా భారతదేశ వృద్ధి వినియోగ వృద్ధిలో పెరుగుదల ఉందని, కోట్లాది కుటుంబాలు పేదరికాన్ని అధిగమించి మధ్యతరగతిలోకి ప్రవేశించారని అన్నారు. కొత్తగా ఉత్పత్తులను కొనుగోలు చేయగలరు, ఆస్తులను పొందగలరు అని అన్నారు. ఇది ఆర్థిక వృద్ధికి నిదర్శనమని, వేగంగా అభివృద్ధి చెందుతున్న, దాని లాభాలను విస్తృతంగా పంపిణీ చేస్తుందని చెప్పారు.

అయితే గత పదేళ్లలో, భారతదేశ వినియోగ కథ ఇప్పుడు తిరోగమనంలో ఉందని, భారత ఆర్థికవ్యవస్థకు అతిపెద్ద అడ్డంకులుగా మారాయని అన్నారు. భారతదేశంలో మధ్యతరగతి కుచించుకు పోతుందని అన్నారు. ఆర్థిక వృద్ధి క్షీణించడానికి వేతనాల్లో స్తబ్దత, అధిక ద్రవ్యోల్బణం, ఆర్థిక అసమానతలని పేర్కొన్నారు. ఇటీవల విడుదల చేసిన పరిశ్రమల వార్షిక అధ్యయనం (ఎఎస్ఐ) 2022-2023 ప్రభుత్వ అధికారిక గణాంకాలతో పాటు పలు సర్వేలు పేర్కొంటున్నాయని అన్నారు. కార్మికులు పది సంవత్సరాల క్రితం కంటే ఈ రోజు తక్కువ కొనుగోలు చేయగలుగుతున్నారని స్పష్టమైన ఆధారాలు చూపుతున్నాయని అన్నారు.

ఈ వేతనాల్లో స్తబ్దత భారత్‌లోని కార్మికుల ఉత్పాదకత క్షీణతకు కారణం కావచ్చు. కార్మిక ఉత్పాదకత పడిపోవడం, నిజమైన వేతనాలు స్తబ్దుగా ఉండటంతో కుటుంబాల వినియోగానికి అతి తక్కువ ఆదాయన్ని వెచ్చిస్తారని అన్నారు.

2015లో ఓ సాధారణ వ్యక్తి రూ.100ను కొనుగోళ్లకు వెచ్చిస్తే.. దానిలో 18 శాతం పరిశ్రమల యజమానికి చెల్లించేవాడు. కానీ నేడు. అదే యజమానికి లాభాలలో రూ.36 చెల్లిస్తున్నాడని అన్నారు. వస్తువుల మరియు సేవల ధరల్లో తీవ్రమైన పెరుగుదల కొనుగోళ్లను పెంచే సామాన్యుని సామర్థ్యాన్ని, ప్రత్యేకించి స్తబ్దుగా ఉన్న వేతనాలను తగ్గించిందని అన్నారు.

ఆర్థిక వృద్ధికి ప్రధాన సూచిక అయిన గ్రామీణ ప్రాంతాల్లో ద్విచక్రవాహనాల అమ్మకాలు 2018తో పోలిస్తే తక్కువగానే ఉన్నాయని అన్నారు.



దీపావళికి పటాకులు పేల్చొద్దు : అరవింద్ కేజ్రీవాల్

న్యూఢిల్లీ : ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ దీపావళి పండుగకి పటాకులు పేల్చవద్దని ఢిల్లీవాసులకు విజ్ఞప్తి చేశారు. బుధవారం కేజ్రీవాల్ మీడియాతో మాట్లాడుతూ.. 'దీపావళి అంటేనే వెలుగుల పండుగ. అయితే ఈ పండుగరోజున బాణాసంచా కాల్చితే ఏర్పడే కాలుష్యం వల్ల ఢిల్లీవాసులు, ముఖ్యంగా పిల్లల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం పడుతుంది. ఈ ఆంక్షలు కేవలం ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే ప్రయత్నంలో భాగమే. కాలుష్యాన్ని దృష్టిలో ఉంచుకుని పటాకులు పేల్చకూడదని సుప్రీంకోర్టు, హైకోర్టు కూడా చెబుతున్నాయి. ఇది వెలుగుల పండగే కానీ. పటాకుల్ని కాల్చి కాలుష్యాన్ని పెంచే పండగ కాదు. పటాకులు కాల్చడం వల్ల మనకెవరికీ మేలు జరగదు. మన కోసం, మన కుటుంబం కోసం... మనం ఏం చేస్తున్నాం అన్నది ఆలోచించాలి. ఏ కాలుష్యం వచ్చినా.. మన పిల్లలు బాధపడతారు. ఇక్కడ హిందూ ముస్లిం అనే తేడా లేదు. ప్రతి ఒక్కరి జీవితం ముఖ్యమే' అని ఆయన అన్నారు.

ఫ్రెంచ్ రాయబారి ఫోన్ దొంగతనం

- నలుగురు అరెస్టు

న్యూఢిల్లీ : ఫ్రెంచ్ రాయబారి డాక్టర్ థియరీ మౌథౌ మొబైల్ ఫోన్ దొంగిలించిన కేసులో నలుగురు వ్యక్తులను ఢిల్లీ పోలీసులు అరెస్టు చేశారు. భారత్ పర్యటనకు వచ్చిన డాక్టర్ మౌథౌ, అతని భార్య ఈ నెల 20న ఢిల్లీలోని చాందినీ చౌక్ ప్రాంతంలో జైన్ మందిర్ సమీపంలో దీపావళి మార్కెట్‌ను పరిశీలిస్తున్న సమయంలో మొబైల్ ఫోన్‌ను దొంగిలించారు. కాగా, తన ఫోన్ పోగొట్టుకున్నట్లు డాక్టర్ మౌథౌ ఇ- ఫిర్యాదు దాఖలు చేశారు. ఆయన ఫిర్యాదు మేరకు రంగంలోకి దిగిన పోలీసులు... ఆ ప్రాంతంలోని సిసిటీవీ ఫుటేజీ సహాయంతో నలుగురుగురు నిందితులను గుర్తించి అరెస్టు చేశారు. నిందితులనుంచి దొంగిలించబడిన మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నట్లు ఢిల్లీ పోలీసులు ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

పాలస్తీనియన్ల నిర్మూలన కోసం ఇజ్రాయిల్ యత్నం

- ఐరాస ప్రత్యేక ప్రతినిధి ఫ్రాన్సెస్కా

ఐరాస : తమ భూభాగం నుండి పాలస్తీనియన్ల నిర్మూలన కోసం ఇజ్రాయిల్ యత్నిస్తోందని ఐరాస ప్రత్యేక ప్రతినిధి ఫ్రాన్సెస్కా అల్బనీస్ పేర్కొన్నారు. గాజాలో ఇజ్రాయిల్ మారణహోమం చేస్తోందని పునరుద్ఘాటించా రు.ఆమె మంగళవారం మీడియాతో మాట్లాడా రు. "ఈ రోజు, పాలస్తీనియన్ల మారణహోమం ముగింపుకు మార్గంగా కనిపిస్తోంది. పాలస్తీనియన్లను, వారి గుర్తింపును భూమి నుండి పూర్తిగా తుడిచిపెట్టడం లేదా నిర్మూలించడం ఇజ్రాయిల్ చట్టవిరుద్ధంగా, బహిరంగంగా కోరుకుంటోంది" అని అన్నారు. గాజాలో ప్రజలకు సాయమందించే ఐక్యరాజ్య సమితి ప్రధాన సంస్థ కార్యకలాపా లకు ముప్పు వాటిల్లేలా ఇజ్రాయిల్ సోమ వారం రెండు చట్టాలను ఆమోదించిన సంగతి తెలిసిందే. మొదటి చట్టం ప్రకారం పాలస్తీనా శరణార్థుల కోసం పనిచేసే ఐరాస సంస్థ యుఎన్ఆర్‌డబ్ల్యుఎపై నిషేధం విధించారు.ఇజ్రాయిల్ భూభాగంలో ఎలాంటి చర్యలు లేదా సేవలు నిర్వహించరాదు. రెండో చట్టం కింద దానితో దౌత్య సంబంధాలను తెగతెంపులు చేసుకోవాల్సి వుంటుంది. గాజాపై ఇజ్రాయిల్ మారణహోమంలో ఇప్పటివరకు 43,050 మంది మరణించారు. లక్షలాది మంది నిరాశ్రయులయ్యారు.

2013 భూ సేకరణ చట్ట ప్రకారం కూలీలకూ పరిహారమివ్వాలి

నిమ్జ్ స్పెషల్ డిప్యూటీ కలెక్టరేట్ ఎదుట సీపీఐ(ఎం) ధర్నా



నవతెలంగాణ-జహీరాబాద్

నిమ్జ్ భూ బాధితులందరికీ 2013 భూ సేకరణ చట్టం ప్రకారం పరిహారం ఇవ్వాలని, దీన్ని కూలీలకు వర్తింపచేయాలని డిమాండ్ చేస్తూ సంగారెడ్డి జిల్లా జహీరాబాద్‌లోని ఆర్డీవో, నిమ్జ్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కార్యాలయం ఎదుట సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో బుధవారం ధర్నా నిర్వహించారు. అనంతరం ఆర్డీవో, పరిపాలనా అధికారి వంశీకృష్ణ, నిమ్జ్ అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బి.రాంచందర్ మాట్లాడుతూ.. వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్న కూలీలందరికీ 2013 భూ సేకరణ చట్టం ప్రకారం నిమ్జ్ పరిధిలో పునరావాసం కల్పించాలన్నారు. కూలీలకు న్యాయం చేయాలని గత బీఆర్ఎస్ ప్రభుత్వానికి పలు దఫాలుగా విన్నవించినా పట్టించుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. హైకోర్టులో కేసులు వేయగా.. కూలీలకు పునరావాసం కల్పించాలని కోర్టు ఆదేశాలివ్వగా, దాన్ని బీఆర్ఎస్ ప్రభుత్వం కూడా అంగీకరించిందన్నారు. కాగా ప్రస్తుతం పరిశ్రమలు పెట్టడానికి చురుకుగా ప్రయత్నాలు జరుగుతు న్నాయని.. కోర్టు ఆదేశాల ప్రకారం ముందు కూలీలకు పునరావాసం కల్పించిన తర్వాతనే పరిశ్రమలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం మాదిరిగా ఈ కాంగ్రెస్ ప్రభుత్వం కూడా కూలీలకు వ్యతిరేకంగా ఎలాంటి చర్యలు తీసుకోవద్దన్నారు. వెంటనే దరఖాస్తులను పరిశీలించి న్యాయం చేయాలని, లేకుంటే ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎం. శంకర్, మనోహర్, జయమ్మ, బలప్ప,

వజ్రాల వ్యాపారి సావ్జీ ఇంట్లో

పెండ్లికి ప్రధాని మోడీ



అహ్మదాబాద్ : గుజరాత్ వజ్రాల వ్యాపారి ఇంట్లో జరిగిన వివాహ వేడుకకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ హాజరయ్యారు. ఇందుకు సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయ్యింది. దీపావళి సమయంలో తమ వద్ద పని చేసే ఉద్యోగులకు భారీగా కానుకలు ఇచ్చే వజ్రాల వ్యాపారి సావ్జీ ధోలాకియా కుమారుడు ద్రవ్య ధోలాకియా వివాహం ఇటీవల జరిగింది. ప్రత్యేక హెలికాప్టర్‌లో ప్రధాని మోడీ వెళ్లి వధూవరులను ఆశీర్వదించారు. ద్రవ్య, జాన్వి వివాహ బంధంతో ఒక్కటైన సందర్భంగా ప్రధాని హాజరుకావడం గొప్ప ఆశీర్వాదంగా భావిస్తున్నాం' అని సావ్జీ ఒక వీడియోను పోస్టు చేశారు. గుజరాత్‌లోని అమ్రేలి జిల్లా దుధాలా గ్రామంలో 1962 ఏప్రిల్ 12న ఓ రైతు కుటుంబంలో జన్మించిన సావ్జీ ధోలాకియా

చిన్నప్పటి నుంచి చదువు అంతంత మాత్రమే. అందుకే 13 ఏళ్ల వయసులో 4వ తరగతితోనే చదువు ఆపేశారు. తన మేనమామ దగ్గర వజ్రాల పాలిషింగ్ వర్క్ నేర్చుకున్న ఆయన.. వజ్రాల వ్యాపారం మొదలుపెట్టారు. 1992లో ముంబయిలో శ్రీ హరికష్ణ ఎక్స్‌పోర్ట్స్ పేరుతో వజ్రాల ఎగుమతులను కూడా ప్రారంభించారు. ఆ తర్వాత వెనక్కి చూసుకునే అవసరం రాలేదు. ఏటా సిబ్బంది కోసం కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి కానుకలు అందిస్తూ ఆయన విశేష ప్రాచుర్యం చూరగొన్న సంగతి తెలిసిందే. ఆయన సేవలకు కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ పురస్కారం అందజేసింది.

సల్మాన్‌కు మళ్లీ బెదిరింపులు

- రూ.2 కోట్లు ఇవ్వకపోతే చంపేస్తామంటూ హెచ్చరిక



ముంబయి: బాలీవుడ్ నటుడు సల్మాన్‌ఖాన్‌కు వరుస బెదిరింపులు వస్తున్నాయి. తాజాగా గుర్తుతెలియని ఓ వ్యక్తి నుంచి ముంబయి ట్రాఫిక్ కంట్రోల్ రూమ్‌కు సందేశం వచ్చింది. రూ.రెండు కోట్లు చెల్లించకపోతే.. సల్మాన్‌ను చంపేస్తామని బెదిరించినట్లు పోలీసులు బుధవారం తెలిపారు. దీనికి సంబంధించి గుర్తుతెలియని వ్యక్తిపై కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇదే తరహాలో ముంబయి ట్రాఫిక్ పోలీసులకు ఇటీవల ఓ ఆగంతకుడి నుంచి సందేశం వచ్చిన విషయం తెలిసిందే. 'ఈ బెదిరింపులను తేలిగ్గా తీసుకోవద్దు. సల్మాన్‌ఖాన్ ప్రాణాలతో ఉండాలన్నా.. లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్‌తో శత్రుత్వాన్ని ముగించుకోవాలన్నా ఆయన రూ.5 కోట్లు చెల్లించాలి. ఈ డబ్బులు ఇవ్వకపోతే మాజీ ఎమ్మెల్యే సిద్ధిఖీ (ఇటీవల హత్యకు గురైన) కంటే దారుణమైన పరిస్థితులు ఎదుర్కోవాల్సి ఉంటుంది' అని అగంతకులు పంపిన సందేశంలో బెదిరించారు. అనంతరం అతడు మరో సందేశం పంపించాడు. 'నేను కావాలని బెదిరింపులకు పాల్పడలేదు. అనుకోకుండా జరిగిపోయింది. క్షమించండి" అని పేర్కొన్నాడు. దీనిని సీరియస్‌గా తీసుకున్న పోలీసులు పలు బందాలుగా ఏర్పడి దర్యాప్తు చేపట్టారు. ఝార్ఖండ్ పోలీసుల సాయంతో జంషెడ్‌పూర్ చెందిన ఓ కూరగాయల వ్యాపారి ఇదంతా చేసినట్లు గుర్తించి అతన్ని అదుపులోకి తీసుకున్నారు.

కాగా కృష్ణజింకలను వేటాడిన కేసు నేపథ్యంలో ఇప్పటికే పలుమార్లు లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ నుంచి సల్మాన్‌ఖాన్‌కు బెదిరింపులు ఎదురయ్యాయి. ఆయన స్నేహితుడు, ఎన్సీపీ నేత బాబా సిద్ధిఖీ ఇటీవల దారుణ హత్యకు గురైన సంగతి తెలిసిందే.

ట్రుడోకు మిత్రపక్షం నుంచి ఎదురుదెబ్బ

- ప్రతిపక్షంతో జట్టుకట్టిన క్యూబెక్ పార్టీ



ఒట్టావా : కెనడా పార్లమెంటు ఎన్నికలకు సమయం సమీపిస్తున్న నేపథ్యంలో ప్రధానమంత్రి జస్టిన్ ట్రూడోకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. సంకీర్ణ ప్రభుత్వంలోని భాగస్వామ్యపక్షం నుంచి ట్రూడోకు వ్యతిరేకత ఎదురైంది. తాజాగా క్యూబెక్ పార్టీ ప్రతిపక్షంతో జట్టుకట్టింది. ఈ మేరకు స్థానిక మీడియా కథనాలు వెలువరించింది. వృద్ధుల భద్రత కోసం తాము చేసిన సూచనలను ప్రభుత్వం పెడచెవిన పెట్టిందని క్యూబెక్ పార్టీ ఆరోపిస్తోంది. దీంతో ప్రభుత్వానికి తమ మద్దతును ఉపసంహరించుకుంటున్నామని ప్రకటించింది. ప్రజల సంక్షేమం కోసమే ప్రతిపక్షంతో కలిసి పనిచేస్తామని తెలిపింది. 'వద్ధుల భద్రత కోసం వారికి చెల్లింపులను పెంచాలనే డిమాండ్‌ను ట్రూడో ప్రభుత్వానికి ప్రతిపాదించాం. దానికి గడువు కూడా విధించాం. కానీ, దాన్ని నెరవేర్చడంలో విఫలమైంది' అని క్యూబెక్ పార్టీ నేత ఒకరు పేర్కొన్నారు. కెనడా పార్లమెంట్‌లో 338 స్థానాలు ఉండగా.. ట్రూడో లిబరల్ పార్టీకి 153 మంది సభ్యులు ఉన్నారు. ప్రధాని మిత్రపక్షాల మద్దతుతో ఇన్నాళ్లు ప్రభుత్వాన్ని నెట్టుకొచ్చారు. అయితే.. ఆయన తీరుపై స్వపక్షంలోనే అసంతప్తి వ్యక్తమవుతోంది. ట్రూడో రాజీనామా చేయాలంటూ 24 మంది లిబరల్ సభ్యులు డిమాండ్ చేసిన సంగతి తెలిసిందే. ఇప్పటికే మైనార్టీలో ఉన్న ప్రభుత్వానికి భాగస్వామ్య పక్షమైన క్యూబెక్ పార్టీ తీసుకున్న నిర్ణయం మరింత సవాలుగా మారింది.

ఏపీ భవన్ రీ డెవలప్‌మెంట్ డిజైన్లకు టెండర్లు ఆహ్వానం

- నవంబరు 28లోపు ప్రతిపాదనలు సమర్పించాలని నోటిఫికేషన్

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

ఢిల్లీలో నూతన ఏపీ భవన్ నిర్మాణానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సిద్ధమైంది. 'రీ డెవలప్‌మెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ భవన్' పేరుతో డిజైన్లకు రాష్ట్ర ప్రభుత్వం టెండర్లు పిలిచింది. ఈ మేరకు రాష్ట్ర రోడ్లు, భవనాలశాఖ నోటిఫికేషన్ విడుదల చేసింది. రాష్ట్ర విభజన తరువాత ఢిల్లీ ఏపి భవన్ విభజన చేశారు. సార్వత్రిక ఎన్నికలకు ముందు రెండు రాష్ట్రాల అధికారులు చర్చించి భవన్ విభజన ఖరారు చేశారు. రెండు రాష్ట్రాల అధికారుల ప్రతిపాదనకు కేంద్ర హోంమంత్రిత్వ శాఖ ఆమోదం తెలిపింది. ప్రస్తుతం ఉన్న భవనాలను రెండు రాష్ట్రాలు వినియోగించుకుంటున్నాయి. కొత్త భవన్ నిర్మాణం చేపట్టాల్సి రావడంతో డిజైన్ల ప్రక్రియను రాష్ట్ర ప్రభుత్వం మొదలుపెట్టింది. ప్రస్తుతం గోదావరి, స్వర్ణముఖి బ్లాక్, నర్సింగ్ హాస్టల్, పటౌడి హౌస్ మూడు చోట్ల నిర్మాణానికి డిజైన్లు ఆహ్వానించింది. మూడు ప్రదేశాల్లో కలిపి మొత్తం 11.53 ఎకరాల్లో ఏపి భవన్ నిర్మాణానికి డిజైన్లు కోరింది. ఆసక్తి ఉన్న గుత్తేదారులు తమ 'ఎక్స్‌ప్రెషన్ ఆఫ్ ఇంట్రెస్ట్'ను సంబంధిత వెబ్‌సైట్‌లో అప్లోడ్ చేయాలని నోటిఫికేషన్ ఇచ్చింది. నవంబరు 28లోపు ప్రతిపాదనలు సమర్పించాలని నోటిఫికేషన్‌లో రహదారులు, భవనాలశాఖ విజయవాడ సర్కిల్ ఎస్ఈ స్పష్టం చేసింది.

ఢిల్లీలో దిగజారిన వాయుకాలుష్యం

న్యూఢిల్లీ : ఢిల్లీలో గాలి నాణ్యత పడిపోయింది. బుధవారం ఉదయం 7 గంటల ప్రాంతంలో ఎక్యూఐ 300 పైనే నమోదైనట్లు కాలుష్య నియంత్రణ మండలి తెలిపింది. ఇక ఢిల్లీలోని కొన్ని ప్రాంతాల్లో ఆనంద్ విహార్‌లో 351, బవానాలో 319, అశోక్ విహార్ ప్రాంతంలో 351, వాజీపూర్‌లో 327గా ఎక్యూఐ నమోదైంది. అయా నగర్‌లో 290 వద్ద ఎక్యూఐ నమోదైంది. గాలి నాణ్యతలు పడిపోవడంతో ఢిల్లీవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

1400 మంది ఉద్యోగులపై వీసా వేటు

వాషింగ్టన్ : డిజిటల్ చెల్లింపుల సంస్థ 'వీసా' ఈఏడాది చివరినాటికి 1400 మంది ఉద్యోగులను, కాంట్రాక్టర్లను తొలగించాలని యోచిస్తోంది. అంతర్జాతీయ వ్యాపార క్రమబద్ధీకరణలో భాగంగా తొలగింపులు చేపడుతున్నట్లు మంగళవారం వాల్‌స్ట్రీట్ జర్నల్‌లో పేర్కొంది. సాంకేతిక స్థానంలో దాదాపు వెయ్యికిపైగా కోతలు ఉండే అవకాశం ఉందని సంబంధిత వ్యక్తి పేర్కొన్నట్లు వాల్‌స్ట్రీట్ జర్నల్ పేర్కొంది. ఇతర తొలగింపులు వీసా వ్యాపార అమ్మకాలు మరియు భాగస్వామ్య ఉద్యోగులపై ఉండనున్నట్లు నివేదిక తెలిపింది. గతేడాది ఆర్థిక సవంత్సరం చివరలో వీసా 28,800 మంది ఉద్యోగులను నియమించుకుంది.